
బుధవారం 12, మార్చి 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## మహిళలపై నేరాల్లో త్వరితగతిన శిక్షలు

- హోంమంత్రి వంగలపూడి అనిత

10

# కట్టుతప్పితే తాట తీస్తా



- లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే ఎవ్వరినీ ఉపేక్షించం
- మహిళల రక్షణకు శక్తి యాప్ తెచ్చాం..
- పోలీసులు అప్రమత్తంగా లేకపోతే వారిపైనా చర్యలు
- ఈగల్ వ్యవస్థతో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం
- రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే సహించేది లేదు
- నా రాజకీయ జీవితంలో హత్యా రాజకీయాలకు తావులేదు
- గత ఐదేళ్లూ.. అసెంబ్లీలో బూతులే విన్నాం..
- ఇప్పుడు ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో చర్చిస్తున్నాం
- శాంతి భద్రతల అంశంపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు

3

# 70 పనులు.. రూ.40వేల కోట్లు!



- అమరావతి నిర్మాణ పనులకు సీఆర్డీఏ ఆమోదం
- 17న క్యాబినెట్ ఆమోదానికి రంగం సిద్ధం
- ఆ వెంటనే పనులు ప్రారంభించనున్న ప్రభుత్వం
- క్యాపిటల్ సిటీ నిర్మాణ ఖర్చు రూ.64వేల కోట్లు
- ప్రజా పన్నుల నుంచి తీసేది లేదన్న ముఖ్యమంత్రి
- సమీకరించిన భూములనుంచే నిధుల సమీకరణ
- పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ వెల్లడి

- వివరాలు 2లో...




# సాంకేతిక పురోగతికి ఏపీ హబ్

- ఆ సంకల్పంతోనే పని చేస్తున్నాం...
- రాష్ట్రానికి అత్యున్నత విద్యాసంస్థలను తెస్తాం
- యువతకు ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యం..
- హార్డ్‌వర్క్ కంటే స్మార్ట్‌వర్క్‌పై దృష్టిపెట్టండి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు
- పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న సీఎం

- వివరాలు 4లో...

# తలెత్తుకునేలా కృషిచేద్దాం

- ఐదేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌వైపు ప్రపంచం చూడాలి
- ఆగస్టులో విశాఖపట్నంలో విద్యామంత్రుల కాంక్లేవ్ నిర్వహణ
- యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్‌కు ఏకీకృత చట్టం తెస్తాం
- కాలేజీనుంచి బయటకు వచ్చేసరికి ప్రతి విద్యార్థికీ ఉద్యోగం సిద్ధం
- గత ప్రభుత్వ నిర్వాకంతో దారుణంగా పడిపోయిన ప్రమాణాలు
- ప్రజాప్రతినిధుల చొరవతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన

6



### ఏఐ విప్లవంతో
# విశాఖ అభివృద్ధి

- కలిసికట్టుగా 20లక్షల ఉద్యోగాల లక్ష్యం సాధిద్దాం
- చిన్నచిన్న విషయాలకు కంపెనీలను ఇబ్బంది పెట్టవద్దు
- ఐదేళ్లలో ఐటీ ఎగుమతులను 10రెట్లకు పెంచుతాం
- శాసనసభలో మంత్రి లోకేష్

9

## 125 కొత్త స్పెషల్ నీడ్స్ స్కూళ్లు

కేంద్ర నిధుల మేరకు ప్రతిపాదించాం

అసెంబ్లీలో మంత్రి లోకేష్ వెల్లడి

5

## ప్రాచీన పత్రాలను రప్పించేందుకు చర్యలు చేపడతాం

వచ్చే ఏడాది గ్రంథాలయాల ఆధునీకరణ పనులు నిర్వహిస్తాం

శాసనసభలో మంత్రి లోకేష్

5

## దశలవారీగా మనబడి - మన భవిష్యత్తు

ఏడాదిలో పెండింగ్ పనులు పూర్తిచేస్తాం

అసెంబ్లీలో మంత్రి లోకేష్

5



## 2028 నాటికి రాజధాని నిర్మాణం పూర్తి

- క్యాపిటల్ సిటీ ఖర్చు 64.7వేల కోట్లు
- అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నారాయణ

8

## అత్తింటి వారు చంపేందుకు యత్నిస్తున్నారు

- వారికి పోలీసులు సహకరిస్తున్నారు
- ప్రజావినతుల్లో వివాహిత ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన కుమార్, పూల నాగరాజు

12



- అమరావతి నిర్మాణ పనులకు సీఆర్డీఏ ఆమోదం
- 17న క్యాబినెట్ ఆమోదానికి రంగం సిద్ధం
- ఆ వెంటనే పనులు ప్రారంభించనున్న ప్రభుత్వం
- క్యాపిటల్ సిటీ నిర్మాణ ఖర్చు రూ.64వేల కోట్లు
- ప్రజా పన్నుల నుంచి తీసేది లేదన్న ముఖ్యమంత్రి
- సమీకరించిన భూములనుంచే నిధుల సమీకరణ
- పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ వెల్లడి

# 70 పనులకు.. రూ.40వేల కోట్లు!



అమరావతి (చైతన్య రథం): దాదాపు 70 పనులకు సంబంధించి రూ.40వేల కోట్ల విలువైన నిర్మాణ పనులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన అసెంబ్లీలోని ఆయన ఛాంబర్లో సీఆర్డీఏ 45వ అథారిటీ సమావేశం జరిగింది. కాంట్రాక్టు ఏజెన్సీలకు అంగీకార పత్రాలు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పూర్తయ్యాక రాజధానిలో నిర్మాణ పనులు ప్రారంభంకానున్నాయి. మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, సీఎస్ విజయానంద్, ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.

సమావేశం అనంతరం వివరాలను మున్సిపల్ మంత్రి నారాయణ మీడియాకు వెల్లడించారు. దాదాపు రూ.37,702.15 కోట్ల విలువైన అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన 59 టెండర్లకు సీఆర్డీఏ ఆమోదం తెలిపిందని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఈనెల 17న జరిగే క్యాబినెట్ సమావేశంలో వీటన్నింటికీ ఆమోదం పొంది వెంటనే పనులను ప్రారంభిస్తామన్నారు. వచ్చే మాసంలో దాదాపు 20 వేలమంది అమరావతి అభివృద్ధి పనుల్లో పాల్గొంటారని తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 45వ సీఆర్డీఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని, సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నట్టు చెప్పారు. గతంలో దాదాపు రూ.48,012 కోట్ల విలువైన మొత్తం 73 పనులకు సీఆర్డీఏ మరియు క్యాబినెట్ ఆమోదంతో టెండర్లు పిలిచినట్టు చెప్పారు. వీటిలో దాదాపు రూ.37,702.15 కోట్ల విలువైన పనులకు సంబంధించిన 59 టెండర్లను సోమవారం ఓపెన్ చేసి నేడు సీఆర్డీఏలో పెట్టి ఆమోదం పొందామన్నారు. ఆ పనుల నిర్వహణకై లెటర్ ఆఫ్ ఇండెంట్ వెంటనే ఇవ్వడం జరుగుతుందన్నారు. మొత్తం 59 పనుల్లో సీఆర్డీఏకు చెందిన 22 పనుల విలువ దాదాపు రూ.22,607.11 కోట్లని, ఏడిసికి చెందిన 37 పనుల విలువ దాదాపు రూ.15,095.04 కోట్లని వెల్లడించారు. సీఆర్డీఏకు చెందినవి 24 పనులుకాగా ప్రస్తుతానికి 22 పనులకు సంబంధించిన టెండర్లను మాత్రమే ఓపెన్ చేశామని, మిగిలిన 2 పనులకు సంబంధించిన టెండర్లను 17న తెరుస్తామన్నారు. ఇవికాక ఎన్టీఆర్ విగ్రహం, ఐకానిక్ బ్రిడ్జి, జాతీయ రహదారికి అనుసంధానించే రహదారులు, కరకట్ట రహదారి నిర్మాణం తదితర పనులకు సంబంధించి దాదాపు రూ.16,871.52 కోట్ల విలువైన మరో 19 పనులకు నెలాఖరులోపు టెండర్లు పిలిచి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి 2014-19 మధ్యకాలంలో దాదాపు రూ.43 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచి, రూ.9 వేల కోట్ల వరకూ వెచ్చించడం జరిగిందన్నారు.

2014-19 మధ్యకాలంలో పలు సంస్థలకు భూములు కేటాయించడం జరిగిందని, ఈ అంశంపై సోమవారం జరిగిన మంత్రుల బృందం సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు 31 సంస్థలకు కేటాయించిన భూములకు నేడు జరిగిన సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం పొందామన్నారు. రెండు సంస్థలకు స్థలం మార్పునకు, మరో 11 సంస్థలకు స్థలం మార్పుతోపాటు కాలపరిధిని కూడా పొడిగించడం జరిగిందన్నారు.

అమరావతి క్యాపిటల్ సిటీ అభివృద్ధికి దాదాపు రూ.64 వేల కోట్లు ఖర్చువుతుందని, అందుకు రాష్ట్ర ప్రజల నుంచి వసూలు చేసే పన్నులనుండి ఏమాత్రము ఖర్చుపెట్టే ప్రసక్తే లేదంటూ ముఖ్యమంత్రి చెప్పినట్టే జరుగుతుందన్నారు. రైతులనుండి సేకరించిన భూముల్లో దాదాపు 6,203 ఎకరాలు సీఆర్డీఏకు మిగిలిందని, అందులో దాదాపు 1900 ఎకరాలను పలు సంస్థలకు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇవి అన్నీపోగా ఇంకా సీఆర్డీఏ వద్ద అభివృద్ధి చేయబడిన స్థలం దాదాపు 4,000 ఎకరాలు ఉంటుందన్నారు. ఆ భూమి తనకా పెట్టడం ద్వారా మరియు వేలంపాట వేసి అమ్మడం ద్వారా వచ్చే ఆదాయంతో క్యాపిటల్ సిటీని నిర్మించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు నుండి రూ.15 వేల కోట్లు మేర ఋణాన్ని తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం హడ్కో ద్వారా రూ.11 వేల కోట్లు, వివిధ బ్యాంకుల ద్వారా రూ.5 వేల కోట్లమేర రుణాన్ని తీసుకోనున్నట్టు మంత్రి తెలిపారు. ఈవిధంగా దాదాపు రూ.31 వేల కోట్లను సమీకరించడం జరిగిందని, ఆ నిధులతో పనులను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ అభివృద్ధి పనుల వల్ల భూమి రేట్లు కూడా పెరుగుతాయని, అప్పుడు భూములను వేలంద్వారా అమ్మి వచ్చిన సొమ్ముతో అసలు, వడ్డీలను కూడా తీర్చేయడం జరుగుతుందన్నారు. వివిధ బ్యాంకుల నుండి సమీకరిస్తు రుణాలనుండే వెచ్చించేందుకు బడ్జెట్లో రూ.6 వేలకోట్లను అమరావతి అభివృద్ధి పనులకు చూపడం జరిగిందన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో అన్నిరకాల భూములు కలుపుకుని దాదాపు 53,500 ఎకరాలు ఉందని, అందులో 30 శాతం వరకూ గ్రీన్ అండ్ బ్లూని అభివృద్ధి పర్చడం జరుగుతుందని మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఆదోనిలో రోడ్డు ప్రమాదం

## ఐదుగురు దుర్మరణం

- ఐటీ మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

ఆదోని (చైతన్య రథం): కర్నూలు జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటు చేసు కుంది. ఆదోని మండలం జాలిమంచి వద్ద కర్ణాటక ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రెండు బైకులను ఢీకొట్టింది. ప్రమాదం లో ఐదుగురు మృతిచెందారు. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం.. కుప్పగళ్ గ్రామానికి చెందిన వీరన్న (25), ఆదిలక్ష్మి (20) ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. వీరి వెనుక కర్ణాటకకు చెందిన దేవరాజు, నాగరత్న, హేమాద్రి మరోబైక్‌పై వెళ్తున్నా రు. రెండు ద్విచక్రవాహనాలను కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ప్రమాదంలో వీరన్న, ఆదిలక్ష్మి, దేవరాజు, నాగరత్న అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఉన్న హేమాద్రిని ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. సంఘటన స్థలాన్ని ఆదోని డీఎస్పీ పరిశీలించారు. ప్రమా దంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు.

ఇదిలావుంటే ఆదోని మండలం పాండవగల్లు వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు మర ణించడం పట్ల ఐటీ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతికి వ్యక్తం చేశారు. ఘటన లో కుప్పగల్లు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు పూజారి ఈరన్న, ఆదిలక్ష్మి దంపతులతోపాటు ముగ్గురు కర్ణాటక వాసులు మృతిచెందడం బాధాకరమ న్నారు. ప్రమాద ఘటనపై అధికారులను వాకబు చేసిన మంత్రి.. మృతిచెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ.. మరణిం చిన వారి ఆత్మలకు శాంతి చేకురాలని భగవంతుడిని ప్రార్థించారు.

## ఆదోని రోడ్డు ప్రమాదంపై సీఎం దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపట్ల సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# 30వేలమంది పైలట్లు అవసరం

## పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు

ఢిల్లీ: భారత్‌లో పౌర విమానయాన రంగం వేగంగా విస్తరిస్తోంది. ప్రయాణి కుల సంఖ్య ఏటికేడు పెరుగుతుండడంతో అందుకు అనుగుణంగా విమానాలను సైతం ఆయా సంస్థలు సిద్ధం చేసుకుంటు న్నాయి. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో పైలట్లు కూడా పెద్ద సంఖ్యలో అవసర మవుతారని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రాబోయే 15-20 ఏళ్లలో సుమారు 30వేల మంది పైలట్లు అవసరం పడతారని పేర్కొన్నారు. 200 శిక్షణ విమానాల కొనుగోలుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈమేరకు ఆయన మాట్లాడారు. దేశీయంగా 800కు పైగా విమానాలు సేవలందిస్తున్నాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రస్తుతం 6,7 వేల మంది పైలట్లు పనిచేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే వివిధ కంపెనీలు 1700కు పైగా విమానాలకు ఆర్డర్ పెట్టాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అవి సేవలందించ



బోతున్నాయన్నారు. దీంతో రాబోయే 15-20 ఏళ్లలో 30 వేలమంది పైలట్లు అవసరమని చెప్పారు. భారత్‌ను ట్రైనింగ్ హబ్‌గా కూడా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. విమానయాన పరిశ్రమ కోసం మంత్రిత్వ శాఖ ఒక సమష్టి విధానంతో పనిచేస్తోందని చెప్పారు. 38 ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్లను తనిఖీ చేసి అధికారులు రేటింగ్ ఇవ్వబోతున్నట్టు చెప్పారు.

చైతన్యరథం

# కట్టుతప్పితే తాట తీస్తా

- లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే ఎవ్వరినీ ఉపేక్షించం
- మహిళల రక్షణకు శక్తి యాప్ తెచ్చాం..
- పోలీసులు అప్రమత్తంగా లేకపోతే వారిపైనా చర్యలు
- ఈగల్ వ్యవస్థతో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం
- రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే సహించేది లేదు
- నా రాజకీయ జీవితంలో హత్యా రాజకీయాలకు తావులేదు
- గత ఐదేళ్లు.. అసెంబ్లీలో బూతులే విన్నాం..
- ఇప్పుడు ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో చర్చిస్తున్నాం
- శాంతి భద్రతల అంశంపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవ్వరినీ ఉపేక్షించమని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆడబిడ్డల జోలికొస్తే తాటతీస్తామని, మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తెచ్చామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు తలెత్తాయని, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండాపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై శాసనసభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజలు భయం లేకుండా సంతోషంగా ఉండాలంటే లా అండ్ ఆర్డర్ ముఖ్యమన్నారు.

### ఈగల్‌తో డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం

గత పాలకుల నిర్లక్ష్యంవల్ల రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వాడకం విపరీతంగా పెరిగింది. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా దీనిపై తెలుగుదేశం పార్టీ ఆందోళన చేస్తే తిరిగి మా కార్యలయంపైనే దాడులు చేశారు. ఏ రాజకీయ పార్టీకైనా పార్టీ కార్యాలయ మంటే దేవాలయం. గతంలో ఎక్కడా పార్టీ ఆఫీస్‌లపై దాడులు జరిగిన ఘటనలు 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నేను చూడలేదు. రాజకీయ కక్షసాధింపులకు నేను దూరం. గత పాలకులు కనీసం గంజాయి, డ్రగ్స్‌పై సమీక్ష కూడా చేయలేదు. అసెంబ్లీలో చర్చించిన పాపాన పోలేదు. మత్తు పదార్థాలకు అలవాటు పడినవారిలో మార్పు అంత తేలిగ్గా రాదు. వ్యవస్థీకృతంగా మారిన గంజాయిసాగు, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చాం. స్వార్థం కోసం గంజాయి పండించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడకూడదు. ఎట్టి పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో గంజాయి పండించేందుకు వీల్లేదు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం. ఎక్కడికక్కడ ఏజెన్సీలనుపెట్టి రాష్ట్ర సరిహద్దుల్లోకి కూడా డ్రగ్స్ రానివ్వము. గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తాం. తమ పిల్లలు ఎలా ఉంటున్నారో తల్లిదండ్రులు కూడా నిరంతరం పర్యవేక్షణ చేసుకోవాలి' అని చంద్రబాబు అన్నారు.

### సోషల్ మీడియాలో పిచ్చి రాతలు రాస్తే అంతే సంగతులు

గత పాలకులు రాజకీయ లబ్ధికోసం ఎంతకైనా దిగజారారు. సోషల్ మీడియా ముసుగులో రోత పుట్టించే రాతలు రాశారు. మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారు. ఆడబిడ్డలు తలెత్తుకుని తిరగలేని విధంగా పోస్టులు పెట్టారు. అసెంబ్లీ లోపల, బయటా బూతులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. వాటన్నింటికీ చెక్ పెట్టాం. అసెంబ్లీలో బూతులకు తావులేదు. అర్ధవంతమైన చర్చ జరుగుతోంది. మరోవైపు తీవ్ర వాదం అరికట్టాలి. మత సామరస్యం పెంచాలి. ముఠా నాయకులు, రౌడీ అనే మాట వినపడకూడదని నేను గతంలో కూడా మెసేజ్ ఇచ్చి ఆచరణలో చేసి చూపించానని చంద్రబాబు గుర్తు చేశారు.

### పేదల భూములు కాపాడతాం

ల్యాండ్ గ్రాబింగ్ నిషేధం కింద కొత్త చట్టం తీసుకొస్తున్నాము. గత పాలకులు చేసిన భూమాఫియా అంతా ఇంతా కాదు. 22ఏ ఉపయోగించి భూదందాలు సాగించారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రభుత్వ, పేదల, ఫారెస్ట్ భూములు కొట్టేశారు. అందుకే కొత్త చట్టం తెస్తున్నాం.

భూకబ్జాలకు పాల్పడితే కొత్త చట్టం ద్వారా కఠినంగా శిక్షిస్తాం. ఇకపై ఎవరైనా భూకబ్జా అనాలంటే భయపడాలి. నేరాలు చేసి, సాక్ష్యాలు తారుమారు చేసి తప్పించుకునే వారికి కాలం చెల్లింది. రాత్రి సమయంలో డ్రోన్ పెట్రోలింగ్ చేస్తాము. సీసీ టీవీ కెమెరాలు పెడుతున్నాం. 26 సైబర్ సెక్యూరిటీ స్టేషన్లు పెడుతున్నాం. నేరస్థులను వెంటనే పట్టుకుంటాం. నేను సమైక్యాంధ్రలో ప్రతి రెవెన్యూ డివిజన్‌కు పోలీస్ డాగ్స్‌ను పెట్టి నేరాలకు అడ్డుకట్ట వేశానని గుర్తు చేశారు.

### రాజకీయ ముసుగులో నేరాలు -ఘోరాలు

సంచలనం కలిగించిన వివేకానంద హత్యోదంతం తలుచుకుంటే ఆందోళన కలుగుతుంది. ఆ కేసుకు సంబంధించి 6గురు సాక్ష్యులు అనుమానాస్పంగా చనిపోవడంపై ఆలోచన చేయాల్సిన అవసరముంది. 2019లో వివేకా హత్య జరిగింది. మొదట వివేకా గుండెపోటుతో చనిపోయినట్టు వాట్సాప్ మెసేజ్ వచ్చింది. ఎన్నికల హడావుడిలో నేనూ అదే నిజమనుకున్నాను. నేరస్థులు ఏవిధంగా ట్రాప్‌లో వేస్తారో ఇదో ఉదాహరణ. మధ్యాహ్నానికి బాడీ పోస్టుమార్టమ్ చేయాలని ఆయన కూతురు సునీత అడిగారు. ఆవిడ పోస్టుమార్టమ్ అడగకపోతే నిజం సమాదయ్యేది. అప్పటివరకూ గుండెపోటు అని ప్రచారం చేసిన టీవీ చానల్ పోస్టుమార్టమ్ తర్వాత మాట మార్చింది. నారాసుర రక్తచరిత్ర అని నాపై విష ప్రచారం చేశారు. ఇలాంటి అరాచకాలు చేసి కూడా రాజకీయాలు చేశారు. 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎక్కడా హత్యా రాజకీయాల మరక అంటకుండా ఉన్నాను. హత్యారాజకీయాలు చేసిన వారికి ప్రజాక్షేత్రంలో శిక్షపడేలా చేశాను. రాజకీయ ముసుగులో నేరాలు చేసి తప్పించుకుంటానంటే ఈ ప్రభుత్వంలో సాగనివ్వను. ప్రజలకు భద్రత కల్పించడం మన బాధ్యత. నియోజకవర్గాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణ ఎమ్మెల్యేల బాధ్యత. పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తాం. ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటే పేట్రేగుతారు. ప్రభుత్వం కఠినంగా ఉంటే అందరూ లైన్‌లోకి వస్తారని చంద్రబాబు అన్నారు.

### మహిళా భద్రతకు శక్తి యాప్

ప్రేమ పేరుతో అమ్మాయిలను ట్రాప్ చేసేవారి తాట తీస్తామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గత టీడీపీ ప్రభుత్వంలో గుంటూరు జిల్లా దాచేపల్లిలో చిన్నారిపై అత్యాచారం జరిగింది. 18 టాస్క్‌ఫోర్స్‌లు నియమించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అక్కడ మోహరించాను. ప్రభుత్వం శిక్షిస్తుందనే భయంతో నిందితుడు ఉరేసుకుని చనిపోయాడు. ఆడబిడ్డల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని ఆనాడు విజయవాడలో ర్యాలీ నిర్వహించాం. మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తెచ్చాం. ఆడబిడ్డలపై అత్యాచారాలకు ఒడిగడితే అదే వారికి చివరిరోజు. అత్యవసర పరిస్థితులు లేక ఆపదలో చిక్కుకున్నప్పుడు మహిళలు శక్తి యాప్‌లో ఫిర్యాదు చేస్తే చాలు... నిమిషాల వ్యవధిలో పోలీసులు వచ్చి రక్షిస్తారు. గత ప్రభుత్వంలో దిశా యాప్ అని ప్రచారం చేశారు. ఏమైంది? దిక్కుమాలిన యాప్‌గా మిగిలింది. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులదే. మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా లేకపోతే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లు-2025తో మరింత భద్రత

- పూర్తి అధ్యయనం తరువాతే చట్ట సభ ముందుకు బిల్లు
- అసెంబ్లీలో ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లు -2025తో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులతో పాటు ప్రజలకు మరింత భద్రత కలుగుతుందని ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. శాసనసభలో మంగళవారం లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లు -2025ను ప్రవేశపెట్టిన తరువాత మాట్లాడుతూ.... ఏపీలో జరుగుతున్న పట్టణీకరణతోపాటు వేగంగా నిర్మాణమవుతున్న బహుళ అంతస్తుల భవనాలు, ఆస్పత్రులు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌ను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు మరియు ఎస్కలేటర్లు బిల్లు -2025ను రూపొందించినట్టు వివరించారు. లిఫ్టులు, ఎస్కలేటర్ల వినియోగంతో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని మంత్రి గొట్టిపాటి ఆందోళన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు ప్రజల భద్రత ముఖ్యమన్నారు. కొత్త బిల్లు చట్టరూపం దాల్చితే లిఫ్టులు, ఎస్కలేటర్ల ప్రమాదాలను చాలావరకు కట్టడి చేయవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లును 2024లోనే తీసుకొచ్చిందని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

### పూర్తిస్థాయి అధ్యయనం తరువాతే....

లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల చట్టాన్ని దేశంలోని 15 రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఉత్తరప్రదేశ్, బీహార్‌వంటి రాష్ట్రాల్లో అమల్లోవున్న చట్టాన్ని పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తరువాతే ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లు -2025ను రూపొందించి చట్టసభల్లో ప్రవేశ పెట్టామని వివరించారు. విస్తృత ప్రజా ప్రయోజనాలతోపాటు అతి ముఖ్యమైన పౌరుల భద్రత దృష్ట్యా బిల్లును చట్ట రూపంలోకి తీసుకొచ్చి అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా సీసీ కెమెరాల వినియోగం, డేటాను భద్ర పరచడం వంటి వాటికి సంబంధించిన అంశాలన్నింటినీ బిల్లులో పొందుపరిచామన్నారు. బిల్లుకు సంబంధించి గౌరవ సభ్యులు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని ఈ సందర్భంగా ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.



చైతన్యరథం



# సాంకేతిక పురోగతికి ఏపీ హబ్

- ఆ సంకల్పంతోనే పని చేస్తున్నాం...
- రాష్ట్రానికి అత్యున్నత విద్యాసంస్థలను తెస్తాం
- యువతకు ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యం..
- హార్డ్‌వర్క్ కంటే స్మార్ట్‌వర్క్‌పై దృష్టిపెట్టండి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు
- పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలెప్మెంట్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న సీఎం






అమరావతి (చైతన్య రథం): రానున్న రోజుల్లో రాష్ట్రానికి అత్యున్నత యూనివర్సిటీలను, విద్యాసంస్థలను తీసుకొస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదేళ్లపాటు రాష్ట్రం ఎన్నో సమస్యలను ఎదుర్కొందని, అమరావతి నిర్మాణాన్ని కొనసాగించి ఉంటే ఈ ప్రాంత రూపురేఖలు, పరిస్థితులు మారిపోయేవన్నారు. రాజధానిలో త్వరలోనే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్‌లో మంగళవారం ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అంతకుముందు యూనివర్సిటీలో రూ.700 కోట్ల భవనాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, మేధావులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు.

## 30 శాతం ఐటీ ఉద్యోగులు తెలుగువారే

'1995లో ఐటీ గురించి ఆలోచించి హైదరాబాద్‌కు కంపెనీలు తీసుకొచ్చాను. ఐటీ ఉద్యోగుల్లో ఎక్కువ ఆదాయం ఆర్జించేది భారతీయులే. విదేశాల్లో ఉన్న ఐటీ ఉద్యోగుల్లో 30 శాతం మన తెలుగువారే ఉన్నారు. నేను నిత్య విద్యార్థిని. అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటా. గతంలో జనాభా పెరుగుదల మన దేశానికి పెద్ద సమస్యగా ఉంది. జనాభా పెరుగుదలవల్ల అనేక సమస్యలు వస్తాయని అనుకున్నాం. అవి అప్పటి పరిస్థితులు. కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వృద్ధాప్యం ఒక సవాల్‌గా మారుతోంది. చైనా, జపాన్, జర్మనీవంటి దేశాల్లో జనాభా తగ్గుదలవల్ల ఆ దేశాల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. అందుకే జనాభా పెరుగుదలపై దృష్టి పెట్టాలని కోరుతున్నా. గతంలో ఇద్దరు పిల్లలను కంటే ప్రసూతి సెలవులు ఇచ్చే వారం. ఇప్పుడు ఎంతమందిని కన్నా ప్రసూతి సెలవులను ఇస్తున్నాం. జనాభాను పెంచాలనే ప్రతిపాదనతో ముందుకెళ్తున్నాం. భారతదేశం కుటుంబ వ్యవస్థలో బంధం ఉంటుంది. కానీ పరాయి దేశాల్లో నీ పిల్లలు, నా పిల్లలు అన్న విధానం ఉంటుంది' అని చంద్రబాబు వివరించారు.

## అమరావతికి లక్ష కోట్ల పెట్టుబడులు

'ప్రధానిమోదీ వికసిత్ భారత్‌తో ముందుకెళ్తుంటే, మేం విజన్ -2047తో ముందుకెళ్తాం. స్వర్ణాంధ్ర విజన్-2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యం పెట్టుకున్నాం. రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయాన్ని రూ.58 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ లక్ష్యానికి చేరుకోవాలంటే 15 శాతం వృద్ధి రేటు సాధించాల్సి ఉంది. విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచిన పది సూత్రాల లక్ష్య సాధనకు ప్రభుత్వం ముందుకెళ్తోంది. పేదరికంలేని సమాజం కోసం ప్రభుత్వంతో చేతులు కలపాలి. ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంతో ఉపాధి, ఆదాయం పెరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సి ఉంది. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. దీంతో రాబోయే రోజుల్లో లక్షకోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయి. భారతదేశ దీర్ఘకాలిక వృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రానున్న కాలంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. పాలన, విద్య, పరిశ్రమలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను అనుసంధానించేందుకు నిబద్ధతో పనిచేస్తాం.

ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డీప్ టెక్నాలజీ, ఐఓటీ, గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తాం. ఆంధ్రప్రదేశ్‌ను సాంకేతిక పురోగతికి కేంద్రంగా మార్చుతాం. అమరావతి రీలాంచ్ కార్యక్రమాలకు ప్రధానిని ఆహ్వానిస్తాం. అమరావతిని 100శాతం సౌరశక్తితో నడిచే నగరంగా మార్చుతాం' అని సీఎం పేర్కొన్నారు.

## హార్డ్‌వర్క్ కాదు... స్మార్ట్‌వర్క్ ముఖ్యం

'మహిళలు, యువతకు సాధికారత కల్పించడానికి అనేక కార్యక్రమాలను రూపొందిస్తున్నాం. ఉద్యోగాల కల్పన చాలా ముఖ్యం. ప్రస్తుతం హార్డ్‌వర్క్ కంటే స్మార్ట్ వర్క్ ముఖ్యం. చదువుకున్న మహిళలు ఇంటినుంచే పనిచేసి ఉపాధి పొందే మార్గాలు అన్వేషిస్తున్నాం. మహిళలు మగవారికంటే బాగా పనిచేయగలుగుతారు. విద్యలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను తీసుకొచ్చాం. 50 వేలమంది విద్యార్థులకు ఇక్కడ చదువుకోవడానికి అవకాశం కల్పిస్తామని ముందుకొస్తే ఎస్ఆర్ఎం హామీ ఇస్తే అదనంగా 200 ఎకరాల భూమి, నీరు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. క్వాంటం కంప్యూటింగ్, డీప్ టెక్నాలజీ, వైద్య, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు, పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఎస్ఆర్ఎం 10వేల కుటుంబాలను దత్తత తీసుకుని విద్య, ఉపాధి అవకాశాలకు మద్దతివ్వాలి. సంపద సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరాలి. పేదరిక నిర్మూలన లక్ష్యంతో పీ4ను ఉగాది నాడు అధికారికంగా ప్రారంభిస్తాం. ఆంధ్రప్రదేశ్‌కు అత్యున్నత యూనివర్సిటీలను, విద్యా సంస్థలను తీసుకువస్తాం. మహిళల సంక్షేమం కోసం పని ప్రదేశాలలో పిల్లల సంరక్షణ కేంద్రాలు, శానిటరీ న్యాప్‌కిన్ వెండింగ్ మెషీన్‌లను ఏర్పాటు చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.









## 125 కొత్త స్పెషల్ నీడ్స్ స్కూళ్లు

- కేంద్ర నిధుల మేరకు ప్రతిపాదించాం
- అసెంబ్లీలో విద్యా శాఖామంత్రి లోకేష్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): స్పెషల్ నీడ్స్ పిల్లలు ఇంట్లో ఉన్నపుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు. వారి పరిస్థితిని ఆసరా చేసుకుని ప్రయివేట్ సంస్థలు కొన్ని రూ.50వేలు కూడా వసూలు చేస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ స్పెషల్ నీడ్స్ పిల్లలకు టీచర్ అండ్ స్టూడెంట్ రేషియోను మెయింటైన్ చేయాలని, దానివల్ల వారికాళ్లపై వారు నిలబడే అవకాశం ఏర్పడుతుందన్నారు. దీనికి మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... కేంద్ర ప్రభుత్వం రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటుచేసి 21రకాల దివ్యాంగుల్లో 9 రకాలవారికి స్పెషల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని నిర్ణయించిందని గుర్తు చేశారు. వీరికోసం రాష్ట్రంలో 679 భవిత సెంటర్లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సెంటర్‌కు ఇద్దరు ఐఇఆర్‌పిల చొప్పున 1358మంది టీచర్లు ఉన్నారు. ఈ సెంటర్లలో 41,119 మంది రిజిస్టర్ చేసుకున్నారు. కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధుల మేరకు 2025-26కుగాను ప్రతి మున్సిపాలిటీకి ఒక సెంటర్ చొప్పున మరో 125 కొత్త సెంటర్లను ప్రతిపాదించాం. నూరుశాతం మంజూరవుతాయని బలంగా నమ్ముతున్నాం. టీచర్ -స్టూడెంట్ రేషియో ప్రకారం ప్రైమరీలో 1:10, సెకండరీలో 1:15 ఉండాలి. సెకండరీలో రిక్రూట్‌మెంట్ చేయాల్సి ఉంది. పిల్లలను, వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఉన్నాం. సభ్యులతో ఒక కమిటీ వేసి కొత్త టెక్నాలజీ, టీచింగ్‌పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## ఎకో పార్క్ వాకర్లవద్ద మాట నిలుపుకున్న లోకేష్

అమరావతి (చైతన్య రథం): మంగళగిరి ఎకో పార్కులో ప్రవేశరుసుం తొలగించాలన్న వాకర్ మిత్రులకు.. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను మంత్రి నారా లోకేష్ నిలుపుకున్నారు. మంగళగిరి వాకర్లకు ఎక్స్ పోస్టులో శుభవార్త చెబుతూ.. 'మంగళగిరి ఎకోపార్కులో ప్రవేశరుసుం తొలగించాల్సిందిగా వాకర్స్ మిత్రులు ఎన్నికల సమయంలో నన్ను కోరారు. చేస్తానని మాటిచ్చాను. ఈ విషయమై ఇటీవల అటవీ అధికారులతో మాట్లాడాను. అయితే ఫారెస్టుశాఖ పార్కుల్లో రుసుం వసూలు కేవలం నిర్వహణ కోసమేనని, రాష్ట్రవ్యాప్త పాలసీలో భాగమైనందున తొలగింపునకు చట్టం అంగీకరించదని చెప్పారు. వాకర్స్ మిత్రులకు ఇచ్చిన మాటకు కట్టుబడి మంగళగిరి ఎకో పార్కులో మార్నింగ్ వాకర్స్ ద్వారా ఏటా లభించే రూ.5 లక్షల రూపాయలను నా వ్యక్తిగత నిధులనుంచి చెల్లించాను. ఇకపై మంగళగిరి ప్రాంతవాసులు ఎటువంటి రుసుంలేకుండా ఉదయం 6 నుంచి 9గంటలవరకు ఎకో పార్కులో నడక సాగించవచ్చని తెలియచేయడానికి సంతోషిస్తున్నా' అని పేర్కొన్నారు.

# దశలవారీగా మనబడి - మన భవిష్యత్తు పనులు పూర్తిచేస్తాం

- ఏడాదిలో పెండింగ్ పనులు పూర్తిచేస్తాం
- అసెంబ్లీలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో మనబడి -మన భవిష్యత్తు పథకంలో ఫేజ్1, 2, 3కింద చేపట్టిన పనుల వివిధ దశల్లో ఉన్నాయని, వాటిని దశలవారీగా పూర్తిచేస్తామని రాష్ట్ర విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. శాసనసభలో మనబడి -మనభవిష్యత్తు పనుల పురోగతిపై వేమిరెడ్డి ప్రశాంతరెడ్డి (కోవూరు), కోళ్ల లలితకుమారి (ఎస్.కోట), గౌతు శిరీష (పలాస), పల్లె సింధూర రెడ్డి (పుట్టపర్తి) అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం చేపట్టిన ఫేజ్-1, 2లోనే అనేక పనులు పెండింగ్‌లో పెట్టారు. ఫేజ్-1, 2 పనులు పూర్తిచేయడానికి రూ.4,789 కోట్లు అవసరం. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గత ప్రభుత్వం విడుదల చేసిన అసంబద్ధమైన జీఓ 117ను రద్దుచేస్తామని చెప్పాం. దీనివల్ల ప్రాథమిక విద్యకు పేదబిడ్డలు దూరమవుతారు. అందులో భాగంగా జీఓ117కి ప్రత్యామ్నాయంపై దృష్టిసారించాం. దాని ఆధారంగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించాం. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు స్టార్‌రేటింగ్ ఇచ్చాం. నేను పరిశీలించినపుడు కొన్ని పాఠశాలల్లో టీవీలు, బెంచిలు, రంగులు ఉన్నాయి. కొన్నింటిలో అసలు ఏమీ లేవు. అవి చూశాక రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలైన లీక్ ప్రూఫ్ భవనాలు, బల్లలు, తాగునీరు, విద్యుత్, టాయ్‌లెట్స్ వంటివి ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను అన్ని ప్రభుత్వ పాఠశాలలను 5స్టార్ రేటింగ్‌కు తేవాలంటే రూ.13,524 కోట్లు అవసరం, ఇవన్నీ ఒకేసారి సాధ్యమయ్యే పనికాదు. అందరం కలసికట్టుగా పనిచేస్తే ఫైవ్‌స్టార్ రేటింగ్ తేవడానికి 5 నుంచి 7ఏళ్లు పడుతుంది. ఎమ్మెల్యేలు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని సిఎస్ఆర్ నిధులు, ఇతర కార్యక్రమాల ద్వారా నిధులు సమకూర్చుకొని అభివృద్ధి చేయాలి. శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు ప్రాతినిధ్యం వహించే ఉండి నియోజకవర్గంలో పాఠశాలను నేను సందర్శించాను. ఆయన స్థానికంగా నిధులు సేకరించుకొని అద్భుతంగా అభివృద్ధి చేశారు. ప్రభుత్వ పాఠశాలలన్నీ ఒక డిజైన్‌లో లేవు. వాటి అభివృద్ధికి లోకల్ ఇనుపుట్స్, ఎమ్మెల్యేల శ్రద్ధ అవసరం. పాఠశాలల ఇన్‌ఫ్రా రేటింగ్ వివరాలను సభ్యులకు ఇచ్చాం. పాఠశాలల్లో బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రర్ అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. పెండింగ్ వర్క్ పూర్తిచేయాలని నిర్ణయించాం, బడ్జెట్‌లో నిధులు కేటాయించారు.



ఏప్రిల్‌నుంచి పనులు ప్రారంభించి ఏడాదిలో పూర్తిచేస్తాం. గ్రీన్ కవర్‌పై ఎక్కువ ఫోకస్ చేయాల్సి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పాల్, టింకరింగ్ ల్యాబ్స్ వంటివి ఏర్పాటుచేసి టెక్నాలజీ ఆధారిత విద్య అందించాల్సి ఉంది. జీఓ117 ప్రత్యామ్నాయంలో మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. మోడల్ ప్రైమరీ స్కూళ్లలో కంప్యూటర్ ల్యాబ్స్, టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తాం. రాబోయే రోజుల్లో త్రీడీ ప్రింటింగ్ ల్యాబ్స్‌పై దృష్టి సారిస్తామని మంత్రి లోకేష్ సమాధానమిచ్చారు.

# ప్రాచీన పత్రాలను రప్పించేందుకు చర్యలు చేపడతాం

- వచ్చే ఏడాది గ్రంథాలయాల ఆధునీకరణ పనులు నిర్వహిస్తాం
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర విభజన తర్వాత 50శాతం ప్రాచీన పత్రాలు రాష్ట్రానికి బదిలీచేశారని, మిగిలినవాటిని రప్పించేందుకు తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్టు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రాచీనపత్ర భాండాగారం నుంచి అధికారిక పత్రాలు, శాసనాలు, రికార్డులు రాష్ట్రానికి రప్పించే అంశంపై శాసనసభలో మంత్రి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ... తెలుగుజాతి చరిత్ర పరిరక్షణకు ఆర్కీవ్స్, ఓరియంటల్ మ్యానుస్క్రిప్ట్ లైబ్రరీ, డిస్ట్రిక్ట్ గజిట్స్ అనే మూడు సంస్థలున్నాయి. అల్లూరి సీతారామరాజు, గురజాడ అప్పారావువంటి మహనీయులు రాసిన లేఖలు ఆర్కీవ్స్‌లో ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత ఈ అంశాన్ని షెడ్యూలు 10లో చేర్చారు. జాతి సంపదను కాపాడాకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... లైబ్రరీస్‌పై మూడుసార్లు రివ్యూ చేశామని, ఆర్కీవ్స్‌పై వెనుకబడి ఉన్నామన్నారు. ఇది చాలా సీరియస్‌గా తీసుకోవాల్సి అంశం. 10వ షెడ్యూలులో ఈ సంస్థ ఉంది. 1769నుంచి 1953వరకు రికార్డులన్నీ



మనకు వచ్చాయి. మొత్తం 15 కేటగిరిల రికార్డులకుగాను ఏడు కేటగిరిలు ఇచ్చారు. రెండు కాపీలు ఉన్నవి ఒకటి మనకు ఇచ్చారు. ఒకే ఒక కాపీ ఉన్నవాటిపై చర్చించాల్సి ఉంది. డిజిటలైజ్ చేసి వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టే అంశాన్ని పరిశీలిస్తాం. బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరాం. అవసరమైతే సిఎస్ఆర్ నిధులు తెచ్చి పూర్వవైభవం తెచ్చేందుకు కృషిచేస్తాం. పెద్దఎత్తున డిజిటలైజేషన్ చేపట్టాల్సి ఉంది. 24,347 చదరవు అడుగుల అద్దె భవనంలో ప్రస్తుతం ఆర్కీవ్స్ విభాగం పనిచేస్తోంది. అక్కడే రికార్డులన్నీ నిర్వహిస్తున్నామని లోకేష్ స్పష్టం చేశారు.

రాష్ట్ర విభజన తర్వాత మనకు సెంట్రల్ లైబ్రరీ లేనందున అమరావతిలో భూమి కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరామని లోకేష్ స్పష్టం చేశారు. అక్కడే ఆర్కీవ్స్ పరిరరక్షణపై దృష్టి పెడతాం. ఆర్కీవ్స్‌పై శాసనసభ్యులతో కమిటీ ఏర్పాటుచేస్తాం. టెక్నాలజీ జోడించి, ఆర్కీవ్స్ పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం. కేంద్ర ప్రభుత్వ నిధులు రాబట్టే అంశాన్ని పరిశీలిస్తాం. డిజిటలైజేషన్‌పై ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉంది. ఓరియంటల్ మ్యానుస్క్రిప్ట్ లైబ్రరీ నుంచి రికార్డులను రప్పించే కార్యక్రమాన్ని ఈఏడాది పూర్తిచేస్తాం. డిస్ట్రిక్ట్ గజిట్స్ మంగళగిరికి వచ్చాయని సమాచారం ఉంది. పెండింగ్ ఉన్నవాటిని రప్పించేందుకు చర్యలు చేపడతాం. పాదయాత్ర సమయంలో గ్రంథాలయాల అవసరం తెలుసుకున్నా. వివిధ అంశాలపై చర్చించడానికి లైబ్రరీ వేదిక ఉంటుందని తెలుసుకున్నా. అధికారుల కొరత ఉంది. గ్రామ, నియోజకవర్గ, జిల్లా, ప్రాంతీయ, సెంట్రల్ లైబ్రరీలు ఎలా ఉండాలనే విషయమై చర్చిస్తున్నాం. నేషనల్ ఆర్కియాలజీ అధ్యయనం చేసి, వచ్చే సంవత్సరం గ్రంథాలయాల ఆధునీకరణ కార్యక్రమాన్ని చేపడతామని మంత్రి నారా లోకేష్ చెప్పారు. రాజమండ్రి ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ... భాషా, సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, గౌతమి లైబ్రరీ కాపాడటానికి 13ఏళ్లు పట్టిందన్నారు. వీటి పరిరక్షణకు బడ్జెట్ తక్కువగా ఉంది. గతంలో రాజారామ్మోహన్ రాయ్ ఫౌండేషన్ నిధులిచ్చేవారు. లైబ్రరీల్లో విలువైన పుస్తకాలు కొనుగోలు చేయాలని కోరారు.

## ప్రమాద బాధితుడి వైద్యానికి మంత్రి నారా లోకేష్ అండ

- సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.52 లక్షల సాయం అందజేత
- కృతజ్ఞతలు తెలిపిన బాలుడి తల్లిదండ్రులు

అమరావతి (చైతన్య రథం): ఓ చిన్నారి ప్రమాదానికి గురవడంతో ఆ కుటుంబం తల్లడిల్లిపోయింది. వైద్య సాయం అందించాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌ను కోరడంతో సత్వరమే స్పందించిన మంత్రి.. సదరు కుటుంబానికి అండగా నిలిచారు. ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం డిప్పకాయలపాడుకు చెందిన కైకవరపు వెంకట్రావు కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడి ఏడాదిన్నర వయసున్న కుమారుడు ప్రమాదవశాత్తు నీటితొట్టిలో పడిపోవడంతో చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో బాలుడికి మెరుగైన వైద్యానికి సాయం అందించాలని ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌ను విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దీంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.52 లక్షల చెక్కు అందజేశారు. మంత్రి లోకేష్ సాయంపట్ల బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



# తలెత్తుకునేలా కృషిచేద్దాం

## ఐదేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌వైపు ప్రపంచం చూడాలి

- ఆగస్టులో విశాఖపట్నంలో విద్యామంత్రుల కాంక్లేవ్ నిర్వహణ
- యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్‌కు ఏకీకృత చట్టం తెస్తాం
- కాలేజీనుంచి బయటకు వచ్చేసరికి ప్రతి విద్యార్థికీ ఉద్యోగం సిద్ధం
- గత ప్రభుత్వ నిర్వాకంతో దారుణంగా పడిపోయిన ప్రమాణాలు
- ప్రజాప్రతినిధుల చొరవతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన



అమరావతి (చైతన్య రథం): అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల సహకారంతో రాబోయే ఐదేళ్లలో ప్రపంచమంతా మనవైపు చూసేలా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. విద్యాశాఖ బడ్జెట్ డిమాండ్స్‌పై శాసనసభలో జరిగిన చర్చలో మంత్రి లోకేష్ విద్యారంగ సమస్యలు, పరిష్కారాలు, సంస్కరణలో సుదీర్ఘంగా ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కష్టమైన విద్యాశాఖను కోరుకున్నా. కేజీ టు పీజీ ప్రక్షాళన చేయాలని భావించా. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో 9నుంచి 3కు, క్వీఎస్ టాప్ -100 ర్యాంకింగ్స్‌లో ఏపీ వర్సిటీలు ఉండాలని సీఎం చెప్పారు. విద్యామంత్రి అయ్యాక ఈ శాఖలో దారుణమైన పరిస్థితులను చూశాను. రాష్ట్రంలో గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా 12లక్షలమంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. గత ప్రభుత్వం సర్కారీ విద్యకు సంబంధించి అనేక మాటలు చెప్పింది. చేతల్లో అంతా డొల్లతనమే. జీవో 117పై ఇటీవల వర్క్‌షాపు పెట్టాం. గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలనవల్ల 10మంది కంటే తక్కువ విద్యార్థులున్న స్కూళ్లు 5507కు, 20మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు 13,720కి పెరిగాయి, సింగిల్ టీచర్ స్కూల్స్ 30శాతం అంటే 12,512కు పెరిగాయి. రాష్ట్రంలో డ్రాపవుట్ రేటు ఆందోళనకరంగా ఉంది. రాష్ట్రంలో 12.5శాతానికి వెళ్లాయి. రాష్ట్రవ్యాప్తంగా 7నుంచి 8వతరగతికి 47వేలమంది ఆడపిల్లలు విద్యకు దూరమయ్యారు. తాను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఎంతమంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని అధికారులను అడిగితే వారాలు, నెలల తర్వాత 33.40లక్షల మంది ఉన్నారని చెప్పారు. డ్రాప్ బాక్సు విధానం వల్ల సరైన వారు సరైన సంఖ్య చెప్పలేదు. 17 ఏళ్లకన్నా ఎక్కువ వయసు కలిగిన దాదాపు లక్షమంది పిల్లలు డ్రాప్‌బాక్సులో ఉన్నారు. గత ప్రభుత్వంలో ఉద్దేశపూర్వకంగా గ్రాస్ రోల్‌మెంట్ రేషియో ఎక్కువగా చూపేందుకు ఇలా చేశారని లోకేష్ వివరించారు.

### నాస్ సర్వేలో బట్టబయలైన వైసీపీ ప్రభుత్వ నిర్వాకం

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (నాస్) సర్వే రిపోర్టు ప్రకారం 2017లో థర్డ్ గ్రేడ్ లాంగ్వేజ్‌లో ఏపీ విద్యార్థులు దేశంలో నెం.1 స్థానంలో ఉండగా, 2021కి వచ్చేసరికి 27వ స్థానానికి పడిపోయాం. టెన్త్ మ్యాథ్స్‌లో గతంలో ఒకటోస్థానంలో ఉండగా, గత ప్రభుత్వంలో 12వ స్థానానికి పడిపోయింది. సైన్స్‌లో ఒకటోస్థానం నుంచి 15వ స్థానానికి, ఇంగ్లీషులో 4నుంచి 14వ స్థానానికి పడిపోయాం. ఫౌండేషన్ స్కిల్స్‌పై అసర్ నివేదిక కూడా గత ప్రభుత్వ హయాంలో పాఠశాల విద్యలో డొల్లతనాన్ని బట్టబయలు చేసింది. అసర్ రిపోర్టు ప్రకారం 2018లో తెలుగుభాషకు సంబంధించి, గ్రేడ్ -5 పిల్లలు గ్రేడ్ -2 చదవవడంపై పరీక్షించినపుడు 57నుంచి 38శాతానికి పడిపోయింది. గ్రేడ్ -8 విద్యార్థులకు 2వతరగతి తెలుగు టెక్స్టుబుక్ ఇచ్చి చదివించగా, 2018లో 78 శాతం మంది చదివితే... 2024లో 53శాతానికి పడిపోయింది. 90శాతం మంది 3వతరగతి పిల్లలకు ఫౌండేషన్ న్యూమరసీ స్కిల్స్ లేవని మంత్రి లోకేష్ సభ దృష్టికి తీసుకొచ్చారు.

### ముందస్తు వ్యూహం లేకుండా సీబీఎస్ఈ పేరుతో హడావిడి

మాజీముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే జగన్ సీబీఎస్ఈ విషయంలో అనాలోచిత ప్రకటన చేశారని లోకేష్ దుయ్యబట్టారు. ఎటువంటి ప్రిపరేషన్ లేకుండా వెయ్యిపాఠశాలల్లో సీబీఎస్ఈ బోర్డు ఎగ్జామినేషన్ విధానాన్ని బలవంతంగా రుద్దారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వారికి మాక్ టెక్స్టు నిర్వహిస్తే 90శాతం మంది విద్యార్థులు కనీసం ఒక సబ్జెక్ట్ ఫెయిల్ అయ్యారు. అది చూశాక ఉపాధ్యాయులను ప్రిపేర్ చేసి, తర్వాత అమలుచేద్దామని నిర్ణయించి, సీబీఎస్ఈ విధానాన్ని మూడేళ్లకు వాయిదా వేశాను. 2వది టోఫెల్ పేరిట రూ.59కోట్లు వృధా చేశారు. 3వది ఐబి కరిక్యులమ్. అది చాలా కష్టతరమైన విధానం. అద్భుతమైన ఉపాధ్యాయులు, ట్రైనింగ్ ఉంటేనే పెద్దపెద్ద పాఠశాలల్లో దానిని అమలుచేస్తారు. ఐబీ ప్రాథమిక నివేదిక కోసమే రూ.5 కోట్లు ఖర్చుచేశారు. గత ఐదేళ్లలో టీచర్లు ప్రాక్టికల్ సమస్యలు తెలియజెప్పేందుకు వెళితే విద్యాశాఖ కమిషనర్, సెక్రటరీ, మినిస్టర్ దొరికేవారు కాదు. ఉపాధ్యాయుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసి మద్యం షాపులముందు సెక్యూరిటీగా నిలబెట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కుంటిసాకులతో 2022లో 1530మందిని ఏకపక్షంగా నిబంధనలకు విరుద్ధంగా ట్రాన్స్‌ఫర్ చేశారు. 45 అనవసరమైన యాప్‌లు పెట్టి, టీచర్లు విద్యాబోధనపై శ్రద్ధపెట్టలేని పరిస్థితికి తెచ్చారు. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులతో టాయ్‌లెట్ ఫోటోలు తీయించిన అసమర్థ విధానం గత ప్రభుత్వంలో నడిచిదంటూ మంత్రి లోకేష్ వివరించారు.

### స్కూళ్లలో మౌలిక వసతులను గాలికొదిలేశారు

ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కోసం 2018లో గంటా శ్రీనివాసరావు మంత్రిగా ఉన్నపుడు హామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) ద్వారా స్కూల్ అప్ గ్రేడేషన్ ప్రాజెక్టు కింద నిధులు తెస్తే గత ప్రభుత్వం గాలికొదిలేసింది. నాడు-నేడు విషయంలో గొప్పలు చెబుతున్నారు. వాస్తవం ఏమిటంటే నాడు-నేడు ఫేజ్- 1లో రూ.880 కోట్ల పనులు, ఫేజ్ -2లో రూ.4వేల కోట్ల పనులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. మరో విచిత్రమైన విషయమేమిటంటే ప్రభుత్వ స్కూళ్లలో రంగులు వేసి హడావిడి చేసిన చోట జీవో 117 కారణంగా పాఠశాలలు మూతపడ్డాయి. సైంటిఫిక్ విధానం లేకుండా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టారు. 2019-24 నడుమ కేంద్రప్రభుత్వం సమగ్ర శిక్షకింద రూ.900 కోట్లు సివిల్ వర్క్సుకు కేటాయిస్తే రాష్ట్రం వాటా ఇవ్వకుండా కాలయాపన చేయడంతో ఆ నిధులు మురిగిపోయాయని మంత్రి వివరించారు.

### రాబోయే ఐదేళ్లలో రూ.వెయ్యికోట్ల ఆదా చేస్తున్నాం

రాబోయే అయిదేళ్లలో స్టూడెంట్ కిట్లలో 305 కోట్లు ఆదా చేస్తున్నాం. మన ప్రభుత్వానికి ఫోటోల పిచ్చి లేదు. అందుకే చిక్కీపై ఏపీ ప్రభుత్వ లోగోవేశాం. టు సైడ్ ప్రింటింగ్ క్లాత్ ఇస్తున్నాం. సొంతబిడ్డల్లా శ్రద్ధవహించి డిజైన్ చేశాం. ఫీల్డ్‌లో అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. వర్క్‌బుక్స్‌లో కూడా మా ఫోటోలు లేవు. పాజిటివ్ ఎన్విరాన్‌మెంట్‌లో పిల్లలు చదవాలని ఈ నిర్ణయాలు తీసుకున్నాం. బ్యాగులపై కూడా రాజకీయరంగులు లేవు. బ్యాగ్ స్టిచ్చింగ్ కూడా నాణ్యంగా ఉండేలా చేస్తున్నాం. రాబోయే ఐదేళ్లలో చిక్కీ సరఫరాలో రూ.240కోట్లు, గుడ్ల రవాణాలో రూ.144 కోట్లు మొత్తంగా పాఠశాల విద్యలో వెయ్యికోట్లు ఆదా చేయబోతున్నాం. గత ప్రభుత్వంలో ఏదేదో చేశామని గొప్పగొప్ప మాటలు చెప్పారు. గుడ్ల సరఫరాకు సంబంధించి రూ.200కోట్లు, చిక్కీ సరఫరాదారులకు రూ.60కోట్లు, ఆయాలు, నైట్ వాచ్‌మెన్ జీతాలకు రూ.62కోట్లు, క్లీనింగ్ మెటీరియల్స్ రూ.22కోట్లు కలిపి మొత్తం 352 కోట్లు గత ప్రభుత్వం బకాయిపెట్టి వెళితే, కూటమి ప్రభుత్వం వచ్చాక తీర్చింది. గత ప్రభుత్వం ఐ ప్యాడ్స్ ఇస్తే పర్యవేక్షణ లేమి కారణంగా పిల్లలు అన్‌సీన్ కంటెంట్స్ చూస్తున్నారని తల్లిదండ్రులు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని లోకేష్ వివరించారు.

### 15ఏళ్ల తర్వాత ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు

బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 2019-23 నడుమ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 8.17శాతం పిల్లలు తగ్గిపోగా, కూటమి ప్రభుత్వం వచ్చాక తొలి ఏడాదిలోనే 16.6శాతం విద్యార్థులు పెరిగారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు

- (మిగతా వివరాలు 7లో)

## గుడ్లు, చిక్కీలను వదలకుండా బొమ్మలు వేసుకున్నారు



విద్యా వ్యవస్థను రాజకీయాలకు అతీతంగా ఉంచాలని నిర్ణయించాం. ఏ పార్టీ రంగులు ఉండకూడదని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వంలో స్టూడెంట్ కిట్స్‌ను సైతం రాజకీయ నాయకుల ఫోటోలతో నింపేశారు. ఇంటర్మీడియట్ ఫస్టియర్ బాటనీ టెక్స్టుబుక్‌పై ముఖ్యమంత్రి, లక్ష్మీపార్వతి, ప్రిన్సిపల్ సెక్రటరీ, పుస్తకరచయితల సందేశాలతో 9పేజీలు ముందుమాట ప్రచురించారు. వీటిని తొలగించడంతో ఈ ఏడాది రూ. 30లక్షల ఆదా అయ్యాయి. స్కూలు పిల్లలకు ఇచ్చే చిక్కీ, బెల్ట్‌లపై కూడా ఆయన ఫోటోలు వేసుకున్నారు. పిల్లలు రాసే వర్క్‌బుక్‌పై కూడా మాజీ సీఎం ఫోటో వేశారు. చివరకు డిక్షనరీని కూడా వదల్లేదు. పిల్లలకు పౌష్టికాహారంగా ఇచ్చే గుడ్డును కూడా వదలకుండా స్టాంప్ వేసుకున్నారు. బ్యాగ్‌పై కూడా ఆయన పేరుంది. ఎంత అన్యాయం? గత ప్రభుత్వం విద్యావ్యవస్థను ప్రాపగాండ మిషన్‌గా వాడుకుంది. గతంలో స్కూల్ యూనిఫాం వన్ సైడ్ ప్రింటింగ్ వల్ల నాసిరకంగా ఉండేవి. స్కూల్ కిట్స్‌కు రాజకీయ నాయకుల పేర్లు ఉండకూడదని నిర్ణయించాం. అందుకే ఈ ఏడాది సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో కిట్స్ ఇస్తున్నామని లోకేష్ స్పష్టం చేశారు.



# తలెత్తుకునేలా కృషిచేద్దాం



(6వ పేజీ తరువాయి)

ఫస్టియర్ పాస్ పర్సంటేజీ 42శాతం ఉండగా,గత ప్రభుత్వ చేతగానితనంవల్ల 30శాతానికి పడిపోయింది. సెకండియర్ గతంలో 58శాతం ఉంటే, వైసిపి ప్రభుత్వంలో 39శాతానికి తగ్గిపోయింది. ఈ ఏడాది చాలా కష్టపడ్డాం, మంచి ఫలితాలు వస్తాయని బలంగా నమ్ముతున్నాం. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు టెక్స్టబుక్, మిడ్ డే మీల్ కట్ చేశారు. అవగాహన లేకుండా హైస్కూలు ప్లస్ కార్యక్రమం పెట్టారు. అవసరమైన ల్యాబ్స్, సబ్జెక్ట్ టీచర్స్ లేకుండా 11, 12 తరగతుల పాఠాలు చెప్పాలన్నారు. దీంతో అకడమిక్ పర్ఫార్మెన్స్ తగ్గిపోయిందని మంత్రి లోకేష్ సభ దృష్టికి తెచ్చారు.

## సొంత కార్యకర్తలను వీసీలుగా నియమించారు

హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ప్రభుత్వ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో 2014-19 నడుమ 9 ఎన్ఐఆర్ఎఫ్ వర్సిటీలు ఉండగా,గత ప్రభుత్వంలో 5కి పడిపోయాయి. ఎఎన్‌యు, జెఎన్‌యు అనంతపురం, పద్మావతివంటి యూనివర్సిటీలకు ఎటువంటి ర్యాంకులు లేవు. సొంత కార్యకర్తలను వైస్ చాన్సలర్లుగా నియమించారు. వైసీపీ కార్యకర్తగా పనిచేసిన ప్రసాదరెడ్డిని ఎయు వీసీగా నియమించారు. ఆయన యూనివర్సిటీలో సీఎం పుట్టినరోజు నిర్వహించారు. అక్కడ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం యూనివర్సిటీలో పెట్టారు. ఎస్వియులో పెద్దిరెడ్డి బంధువు రాజారెడ్డిని వీసీగా నియమించారు. శ్రీకాంత్‌రెడ్డికి పదేళ్ల నిబంధనలను ఉల్లంఘించి వీసీగా నియమించారు. ఆయన సజ్జలకు బంధువు. పొలిటికల్ మీటింగ్‌కు ఫ్లెక్సీలు పెట్టారు. రాజారెడ్డి బంధువు సుందరవల్లిని పద్మావతి వర్సిటీ వీసీగా నియమించారు. ఆర్‌జెయుకెటి చాన్సలర్‌గా గవర్నర్‌ను తొలగించి సీఎంను చాన్సలర్‌గా పెట్టారు. మొత్తం బంధువులతో వర్సిటీలను నింపేసి భ్రష్టుపట్టించారని మంత్రి లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారీగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టివెళ్లారు

కూటమి ప్రభుత్వం వచ్చేసరికి విద్యార్థులకు సంబంధించి ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.4,271 బకాయిలు పెట్టి వెళ్లారు. జీవో 77 పేరుతో పీజీ ఫీ రీయింబర్స్ తీసేశారు.దీంతో గ్రాస్‌ఎన్రోల్‌మెంట్ రేషియో తగ్గడమేగాక ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు పడిపోయాయి. ఎయిడెడ్ విద్యా వ్యవస్థకు సంబంధించి జీవో 42తేవడంవల్ల 137విద్యాసంస్థలు మూతపడ్డాయి. దీంతో ఎయిడెడ్ విద్యావ్యవస్థలో 1097 అధ్యాపకులు రోడ్డునపడ్డారు. ప్రైవేటు వర్సిటీలకు సంబంధించి ఎమెండ్‌మెంట్ తెచ్చి జాయింట్ కొలబరేషన్ డిగ్రీ టాప్ -100 ఉండాలని నిబంధన పెట్టారు. ఈరోజు విట్, ఎస్ఆర్ఎంవంటి ప్రఖ్యాతసంస్థలు ఉత్తమ విద్యా బోధన చేస్తున్నాయి. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల పేటెంట్ ఫైలింగ్స్ ఏపీలో కేవలం 1400 ఉంటే, తమిళనాడులో 7,600 ఉన్నాయి. పిహెచ్‌డిలకు వచ్చేసరికి ఏపీలో 5600మంది విద్యార్థులుంటే, తమిళనాడులో 26వేలమంది ఉన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంవల్ల ఉన్నత విద్యలో ఎలా దిగజారామో ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయని లోకేష్ వ్యాఖ్యానించారు.

## పాలిటెక్నిక్, ఐటిఐలను బలోపేతం చేస్తాం

స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి రాష్ట్రంలో పెద్దఎత్తున పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలున్నాయి. వాటిని బలోపేతం చేస్తాం. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో అడ్మిషన్లు 69శాతానికి పడిపోయాయి. ఐటిఐ, పాలిటెక్నిక్‌లను ఎన్ సిక్యూఎఫ్ అలైన్‌మెంట్ లేక విద్యార్థులు తగ్గారు. దాంతోపాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టివెళ్లడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి క్లస్టర్ మోడల్ చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. లీప్ మోడల్ (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) గైడ్‌బుక్ తయారవుతోంది. ప్రభుత్వ పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, యూనివర్సిటీ విద్య, ఐటిఐ, పాలిటెక్నిక్‌లు... విద్యార్థులు, తల్లిదండ్రులకు ఫస్ట్ ఆప్షన్‌గా ఉండాలనే లక్ష్యంతో లీప్ మోడల్ తెస్తున్నాం. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థల్లో సీట్లకోసం రికమెండేషన్ లెటర్స్ కావాలని వచ్చే పరిస్థితి తీసుకొస్తాం. వాల్యూబేస్ట్ గ్లోబల్లీ రిలవెంట్ ఎకోసిస్టమ్ ఏర్పాటుచేస్తామని మంత్రి అన్నారు.

## అమరావతిలో వరల్డ్ క్లాస్ టీచర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా టీచర్ సీనియారిటీ లిస్టు ఎవరి ప్రమేయం లేకుండా తయారు చేస్తున్నాం. లిస్టు ఫైనలైజ్ అయ్యాక టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ చేయబోతున్నాం. ఉపాధ్యాయులకు ఇబ్బంది లేకుండా పారదర్శకంగా చట్టాన్ని తెస్తాం.ఎట్టిపరిస్థితుల్లో మార్చిలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించి సింగిల్ యాప్ తెస్తున్నాం. వచ్చే ఏడాదిలోగా అమరావతిలో వరల్డ్ క్లాస్ టీచర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేస్తాం. పాఠశాల విద్యలో లెర్నింగ్ అవుట్‌కమ్స్‌పై దృష్టిసారించాం. గ్యారంటీడ్ ఫౌండేషన్, లెర్నింగ్, న్యూమరీస్ అమలు చేయబోతున్నాం. పాసివ్ లెర్నింగ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్‌లోకి తెస్తున్నాం. ప్రతి క్లాస్ రూమ్ యాక్టివ్ లెర్నింగ్ తేవాలని భావిస్తున్నాం.క్లిక్కర్ టెక్నాలజీ ద్వారా ప్రశ్నలకు సమాధానమిచ్చే విధానం అమలుచేసి, వెనుకబడిన విద్యార్థులకు దానినిబట్టి హోమ్‌వర్క్ ఇచ్చేవిధానం తెస్తాం. విద్యా ర్థుల పనితీరుకు సంబంధించి వివరాలతో హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ఇస్తున్నాం. జూన్, డిసెంబర్ నెలల్లో ప్రతిఏటా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తాం. విద్యార్థుల్లో ఆల్ రౌండ్ డెవ లప్‌మెంట్ చాలా ముఖ్యం.విద్యార్థులకు అపార్ ఐడిని కేంద్రం మ్యాండేట్ చేస్తుంది. కెజి నుంచి పిజి వరకు ఏం చదివారు, ఇతర వివరాలు అందులో ఉంటాయి. నైతిక విలువలపై ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వర రావు సలహాలతో పుస్తకాలను తయారు చేస్తున్నాం. దీంతోపాటు విద్యార్థులకు బాల భారత రాజ్యాంగం ఇవ్వాలని నిర్ణయించాం. అందులో ప్రాథమిక విధులు కూడా పొందుపరుస్తాం. పాఠశాలల్లో ఆత్మహత్యల నివారణకు సైకాలజీ కౌన్సిలర్లను కూడా ఏర్పాటు చేస్తున్నాం. యాక్టివ్ ఏపీ పేరుతో స్కూల్ స్పోర్ట్సను ప్రోత్సహిస్తాం. ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వంటివాటిని ప్రోత్సహించి విద్యార్థుల మానసిక వికాసానికి కృషి చేస్తామని మంత్రి లోకేష్ సభకు వివరించారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించాం. చంద్రగిరి నియోజకవర్గంలో ఓ తల్లి పాదయాత్ర సమయంలో తమ గోడు విన్పిస్తూ...గంజాయికి బానిస చేసి తన కూతుర్ని శారీరకంగా వాడుకున్నారని చెప్పింది. ఆరోజు ఎస్పీ గంజాయి లేదన్నారు, అదే సమయంలో ఒక స్కూలులో గంజాయి దొరికింది. డ్రగ్స్ వద్దు పేరుతో క్యాంపెయిన్ సీరియస్‌గా. పాఠశాలల్లో కమిటీలు కూడా ఏర్పాటుచేస్తాం. హోంమంత్రి ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీ డ్రగ్స్ ఫుల్ స్టాప్ పెట్టేందుకు చర్యలు చేపడుతోంది. పాఠశాలల్లో సైన్స్ ఫేర్, కల్చరల్ ఫేర్, యాన్యువల్ డే నిర్వహిస్తాం. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి గ్రీన్ పాస్ పోస్టు విధానం అమలుచేస్తాం. అసెంబ్లీ స్పీకర్, అధికారులు అనుమతిస్తే అమరావతిలోనే స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహించాలని భావిస్తున్నాం.ప్రతి నియోజకవర్గం నుంచి ఇక్కడకు పిల్లలను రప్పించి, ప్రజాసమస్యలపై జరిగే చర్చల్లో అవగాహన కల్పించాలని భావిస్తున్నాం. దీనికి ముఖ్యమంత్రిని కూడా రప్పించాలని అనుకుంటున్నాం. స్పెషల్ నీడ్స్ పిల్లలను ఆదుకునేందుకు కమిటీ వేస్తాం. ప్రతిమోడల్ ప్రైమరీ, హైస్కూళ్లలో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటుచేస్తామన్నారు.

## మౌలిక వసతులకు పెద్దపీట వేస్తాం

జిఓ 117కి ఆల్టర్నేటివ్ వచ్చాక స్కూళ్లలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తాం. మౌలిక సదుపాయాలనుబట్టి స్టార్ రేటింగ్ ఇస్తున్నాం. దీనివల్ల ఏ పాఠశాలలు ఏ రేటింగ్‌లో ఉన్నాయి, ఏవి అభివృద్ధి చేయాలో తెలుస్తుంది. చిత్తూరుజిల్లాలో ఒక స్కూలుకు వెళితే పిల్లలు నేలపై కూర్చున్నారు. మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని ఆరోజే నిర్ణయించాను. పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనలో గౌరవసభ్యులంతా భాగస్వాములు కావాలి. స్కూల్ మేనేజ్ కమిటీలు ఏర్పాటుచేశాం. పాఠశాలలకు అకడమిక్ ర్యాంకింగ్ కూడా ఇచ్చాం. దీనివల్ల పిల్లలు ఎక్కడ ఉన్నారో అవగాహన వస్తుంది. రాబోయే 3నెలల్లో విద్యాశాఖ వివరాలతో డ్యాష్ బోర్డు ఏర్పాటుచేస్తాం. పెండింగ్‌లో ఉన్న డిప్యూటీ డిఇఓ పోస్టులు భర్తీచేస్తాం. కొన్ని పాఠశాలల్లో టీచర్ల చొరవతో మంచిగా అభివృద్ధి చేస్తున్నారు. విశాఖపట్నంలో ఆగస్టులో ఎడ్యుకేషన్ మినిస్టర్స్ కాంక్లేవ్ నిర్వహించబోతున్నాం. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్‌కు సంబంధించి 15ఏళ్ల తర్వాత మొదటిసారి సంస్కరణలు తెస్తున్నాం. ప్రతి మండలంలో గవ్నమెంట్ జూనియర్ కళాశాల ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నాం. మల్టీ డిసిప్లినరీ లెర్నింగ్‌కు ప్రాధాన్యతనిస్తున్నాం. పోటీపరీక్షలకు ఉచిత కోచింగ్ ఇస్తాం. కెరీర్ గైడెన్స్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యతనిస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

## యూనివర్సిటీల వీసీలుగా విద్యావేత్తలు

ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు విద్యావేత్తలను విసిలుగా నియమించాం. హయ్యర్ ఎడ్యుకేషన్ లో పెద్దఎత్తున సంస్కరణలు తెస్తున్నాం. న్యాయపరమైన చిక్కులను తొలగించి, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక పోస్టులు భర్తీచేస్తాం. యూనివర్సిటీల అడ్మినిస్ట్రేషన్‌కు యూనిఫైడ్ యాక్ట్ తేవాలని నిర్ణయించాం. రాష్ట్రంలోని 3 యూనివర్సిటీల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటుచేసి, డీప్ టెక్నాలజీలో విద్యార్థులకు శిక్షణ ఇస్తాం. అమరావతిలో లా యూనివర్సిటీ, స్పోర్ట్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయబోతున్నాం. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగువర్సిటీల ఎక్కడ ఏర్పాటుచేయాలనే విషయమై కేబినెట్‌లో చర్చించి నిర్ణయిస్తాం. మండల నుంచి రాష్ట్రస్థాయి వరకు పబ్లిక్ లైబ్రరీలతోపాటు సెంట్రల్ లైబ్రరీ కూడా ఏర్పాటుచేస్తాం. స్వయం, స్వయం ప్లస్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ చేసి ఇండస్ట్రీ కనెక్ట్ విధానాలను అమలుచేస్తాం. ప్రాంతాలవారీగా ఫోకస్ పాయింట్లను నిర్ణయించి ఆయా జిల్లాల్లో వచ్చే పరిశ్రమల అవసరాల మేరకు విద్యార్థులకు కావాల్సిన ట్రైనింగ్ ఇస్తాం. ఇప్పటికే సుజలాన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాం. పిల్లలు కాలేజిలనుంచి బయటకు వచ్చేసరికి ఉద్యోగం రావాలన్నదే మా లక్ష్యమని మంత్రి లోకేష్ అన్నారు.

## ప్రపంచానికి అవసరమయ్యే టాలెంట్ అందిస్తాం

ఓం క్యాప్ పేరు మార్చి ప్రపంచానికి కావాల్సిన టాలెంట్‌ను అందిస్తాం. భవన నిర్మాణ కార్మికులు, నర్సులకు జర్మన్, జపనీస్ భాషల్లో శిక్షణ ఇచ్చి, ప్రపంచంలో ఎక్కడ అవకాశాలున్నా అందిపుచ్చుకునేలా స్కిల్ అప్ గ్రేడేషన్ చేస్తాం. ఐటిఐ,పాలిటెక్నిక్‌లను ఎన్ బి సి ఎక్రిడిటేషన్‌తో అనుసంధానిస్తాం. పాలిటెక్నిక్, ఐటిఐ విద్యార్థులకు ఎసెస్ మెంట్ ప్రధాన లోపంగా ఉంది. ఇందుకోసం మంగళగిరిలో ప్రయోగాత్మకంగా ఎసెస్ మెంట్ చేపట్టాం.సిఎంకు వివరించి రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తాం. నైపుణ్యశిక్షణకు స్కిల్ హబ్స్ కూడా ఏర్పాటుచేస్తాం. మంగళగిరిలో చేనేత కార్మికులు స్వర్ణకారులుగా కూడా ఉన్నారు. మంగళగిరిలో భారత్‌లో బెస్ట్ జ్యుయలరీ పార్కును 75ఎకరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఇందుకు మంగళగిరిలో ఉన్న ఐటిఐలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపడతాం. స్వర్ణాంధ్ర 2047 సాధనకు ఇప్పటినుంచే పునాదులు వేస్తాం. శివారు జిల్లాల్లోని పాఠశాలల్లో కన్నడ, ఒరియా, తమిళ భాషలను ప్రవేశపెడతాం. మాతృభాషకు ప్రాధాన్యతనిస్తూనే ఇతర భాషలను ప్రోత్సహిస్తాం. పెండింగ్ ఫీజు రీఎంబర్స్ మెంట్ పద్ధతి ప్రకారం విడుదల చేస్తాం. ఆర్ట్ క్రాఫ్ట్, పిఇటిలపై సభ్యుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఆక్రమణలను తొలగిస్తాం. స్కిల్ డెవలప్‌మెంట్, కెరీర్ కౌన్సిలింగ్ తప్ప ఇతరాలను అనుమతించం. మోడల్ ప్రైమరీ స్కూళ్లను బాధ్యతగా తీసుకుంటాం. అయిదేళ్లలో ప్రైవేటుకంటే అద్భుతంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని వెల్లడించారు.

## నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకుంటాం

ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్లకోసం ఎమ్మెల్యేలు రికమెండ్షేషన్ లెటర్లు ఇచ్ స్థాయికి తెస్తాం. అయితే ఇది లోకేష్ వల్లే సాధ్యంకాదు, అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ స్కూళ్లకు ఇచ్చే యాప్‌లో ఎమ్మెల్యేలకు ఒక పేజీ ఉంటుంది. రాబోయే ఐదేళ్లలో ప్రతి స్కూలుకు ఒక్కసారైన ఎమ్మెల్యే సందర్శించండి. మీరు చూశాక సూచనలిస్తే అమలుచేస్తాం. ఏకపక్ష నిర్ణయాలు మావద్ద ఉండవు. 10 నిర్ణయాలు తీసుకుంటే 3 తప్పు ఉండవచ్చు. సరిదిద్దుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. తక్కువ స్టార్ రేటింగ్ ఉన్న పాఠశాలలను మండలానికి ఒకటి దత్తత తీసుకొని విజిట్ చేయండి. డ్రాపవుట్స్ ఎక్కువగా ఉన్నాయి. తగ్గించేందుకు కలసికట్టుగా కృషిచేద్దాం. అధికారులు అహర్నిశలు కష్టపడుతున్నారు, ఉపాధ్యాయులు సహకరిస్తున్నారు, చాలా సమస్యలపై ఉమ్మడిగా చర్చిస్తున్నాం. కలసికట్టుగా పనిచేస్తున్నాం. రాబోయే ఐదేళ్లలో ప్రపంచం మొత్తం ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ గురించి చర్చించేలా అంతా కలసి పనిచేద్దామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### పాఠశాల విద్యలో విప్లవాత్మక సంస్కరణలు

ఒక్కో ఇటుక పేర్చుకుని వెళ్తూ పాఠశాల విద్యలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నాం. తొలుతగా క్లస్టర్స్ రీఆర్గనైజ్ చేశాం.జిఓ 117కి ఆల్టర్నేటివ్ సిద్ధం చేస్తున్నాం. ఉపాధ్యాయుల సలహాల కోసం ప్రతివారం పాఠశాల విద్య కమిషనర్ టీచర్ల సంఘాలను కలుస్తున్నారు. ప్రజాదర్బార్‌లో అయిదున్నర గంటలు కూర్చుని ఉపాధ్యాయులతో చర్చించా. వారిసూచనలకు లోబడే 117కి ప్రత్యామ్నాయం తెస్తాం. కొత్త విధానంలో మోడల్ ప్రైమరీ స్కూలుకు కనీసం 60మంది విద్యార్థులు ఉండాలి. పాఠశాల విద్య బలోపేతానికి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు ట్రైనింగ్ ఇస్తాం. కెజి టు పిజి కరిక్యులమ్ ప్రక్షాళన చేస్తున్నాం. ఎపి చరిత్రలో తొలిసారి హెచ్ఆర్‌డి విభాగానికి ఒకే సెక్రటరీని నియమించాం. ఉత్తమ విధానాలను పరిశీలించేం దుకు అధికారులను ఇతర రాష్ట్రాలకు పంపాం. మహారాష్ట్రలో పిల్లలకు పుస్తకాల బరువు తగ్గించే విధానం బాగుంది. ఈ ఏడాది నుంచి సెమిస్టర్ వారీగా పుస్తకాలు ప్రవేశపెట్టి, పిల్లలకు మోతబరువు తగ్గిస్తాం. మొదటి పేజిలో ఎవరి ఫోటోలు లేకుండా రాజ్యాంగ పీఠికను మాత్రమే ఉండేలా పాఠ్యపుస్తకాలు ముద్రిస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులకు బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తున్నాం.ప్రతిశనివారం నో బ్యాగ్ డే ప్రకటించి, విద్యార్థులకు ఆహ్లాదం కలిగించే కార్యక్రమాలు చేపడతాం. వీటన్నింటి కంటే ముఖ్యమైనది ఉపాధ్యాయులకు శిక్షణ.ప్రపంచంలో బెస్ట్ మోడల్ తీసుకుంటున్నాం.ఉత్తమ పద్ధతుల అధ్యయనానికి ఉపాధ్యా యులను ఇతర రాష్ట్రాలు,ఇతర దేశాలు పం పాలని నిర్ణయించాం.



పూర్తి

# వైసీపీ భూదందా నిగ్గుతేల్చండి

**లోక్‌సభలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు**



ఢిల్లీ (చైతన్య రథం): వైకాపా హయాంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట రూ.వేల కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని లోక్‌సభలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. రాష్ట్రంలో 40వేల ఎకరాల అసైన్డ్ భూములను దోచేశారని, ప్రచార యావతో రూ.700 కోట్లు వృథా చేశారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని వైకాపా హయాంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణకు ఆదేశించాలని శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. కూటమి సర్కారు తెచ్చిన ల్యాండ్ రీ సర్వే అండ్ టైటిలింగ్ ఫ్రేమ్ వర్క్‌ను కేంద్రం ఆమోదించాలని కోరారు.

# ప్రకటనలకు ప్రభుత్వ నిధుల దుర్వినియోగం

**బాధ్యులపై చర్యలు తప్పవన్న మంత్రి కొలుసు**



అమరావతి (చైతన్య రథం): వార్తా పత్రికల్లో ప్రభుత్వ ప్రకటనలపై ఏపీ శాసన మండలిలో చైర్మన్ మోషేను రాజు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. తెదేపా ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ గత ఐదేళ్లలో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సాక్షి పత్రికకు రూ.400 కోట్లు చెల్లించారని చెప్పారు. దీనిపై విచారణకు సభా సంఘం వేయాలని మండలి చైర్మన్‌ను ఆయన కోరారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పత్రిక కొనుగోలు కోసం గత ప్రభుత్వం వాలంటీర్లకు రూ.200 చొప్పున చెల్లించిందని చెప్పారు. అక్రమంగా జరిగిన ఈ చెల్లింపులపై విచారణ చేపడతామని.. సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు.

**వరద బాధితులకు జగన్ విరాళం ఇవ్వలేదు: మంత్రి**

మరోవైపు వరద బాధితులకు ఆర్థిక సాయంపై మండలిలో చర్చ జరిగింది. ప్రభుత్వానికి వైకాపా అధ్యక్షుడు జగన్ రూ.కోటి విరాళం ఇచ్చారని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొనగా.. మంత్రి పార్థసారథి స్పందించారు. ప్రభుత్వానికి జగన్ విరాళం ఇవ్వలేదని తెలిపారు. దీనిపై విచారణకు కమిటీ వేసేందుకు సిద్ధమని హోంమంత్రి అనిత ప్రకటించారు.

# వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగింపు

విజయవాడ (చైతన్య రథం): తెదేపా కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్‌ను అపహరించి, బెదిరించిన కేసులో వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రిమాండును కోర్టు పొడిగించింది. వంశీని వర్చువల్గా జడ్జి ఎదుట జైలు అధికారులు ప్రవేశపెట్టారు. ఈనెల 25 వరకు రిమాండ్ పొడిగిస్తూ.. విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

## తిరుపతిలో ముగిసిన గరిమెళ్ల అంత్యక్రియలు



తిరుపతి (చైతన్య రథం) తితిదే ఆస్థాన విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ అంత్యక్రియలు మంగళవారం ముగిశాయి. ఏపీ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు. మంగళవారం ఉదయం తిరుపతి భవానీనగర్‌లో బాలకృష్ణ ప్రసాద్ నివాసంనుంచి అంతిమయాత్ర నిర్వహించారు. అనంతరం హరిశ్చంద్ర శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. బాలకృష్ణ ప్రసాద్ గుండెపోటుతో ఆదివారం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. విదేశాలనుంచి ఆయన ఇద్దరు కుమారులు చేరుకోవడంతో కుటుంబ సభ్యులు మంగళవారం అంతిమ సంస్కారాలు నిర్వహించారు. బాలకృష్ణ ప్రసాద్‌కు కడసారి వీడ్కోలు పలికేందుకు భారీగా అభిమానులు హాజరయ్యారు.

# 2028నాటికి రాజధాని నిర్మాణం పూర్తి

- **క్యాపిటల్ సిటీ ఖర్చు 64.7వేల కోట్లు**
- **అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నారాయణ**




అమరావతి (చైతన్య రథం) రాజధాని అమరావతి నిర్మాణానికయ్యే ఖర్చు రూ.64,721 కోట్లని పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. 2028నాటికి రాజధాని నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో భాజపా ఎమ్మెల్యే సుజనాచౌదరి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ (ఏజీసీ)లో ఇళ్లు, భవన నిర్మాణాలు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి రూ.64,721.48 కోట్లు ఖర్చవుతుందన్నారు. నిధులను వివిధ రూపాల్లో సేకరించి అమరావతి నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి నారాయణ వివరించారు. వివిధ ఏజెన్సీలు, బ్యాంకులనుంచి రుణాలు, కేంద్ర ప్రభుత్వంనుంచి గ్రాంట్లు పొందడం ద్వారా నిధులు సమీకరిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి చేసిన ప్లాట్లను మూడేళ్లలో రైతులకు అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం చంద్రబాబుపై నమ్మకంతో రైతులు 58రోజుల్లోనే 34వేల ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చారని మంత్రి గుర్తుచేశారు. ప్రపంచంలో టాప్-5 నగరాల్లో ఒకటిగా అమరావతి ఉండాలని రాజధానిని సీఎం డిజైన్ చేశారన్నారు. అమరావతి నిర్మాణానికి 30వేల ఎకరాలు కావాలని ఇదే అసెంబ్లీ సాక్షిగా జగన్ చెప్పారని.. అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించి మూడు ముక్కలాట ఆడారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి భూములిచ్చిన రైతులను గత ఐదేళ్లలో నానా ఇబ్బందులు పెట్టారని ఆక్షేపించారు. శాడిజంతో ఆర్-5 జోన్ ఏర్పాటు చేశారని.. 50వేల మందికి ఒక సెంట్ భూమి ఇచ్చారన్నారు. వారికి కూడా ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నట్లు మంత్రి వివరించారు. రాజధానికి ప్రపంచబ్యాంకు, ఏడీబీ బ్యాంకు కలిపి రూ.13,400 కోట్ల రుణం ఇస్తున్నాయన్నారు. కేఎఫ్‌డబ్ల్యు బ్యాంకు రూ.5 వేలకోట్ల రుణం ఇస్తుందని.. హడ్కో నుంచి రూ.11వేల కోట్ల రుణం రెండు మూడు రోజుల్లో వస్తుందన్నారు. అమరావతిలో 106 ప్రభుత్వ, ప్రభుత్వేతరరంగ సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో పూర్తిచేస్తామని మంత్రి వివరించారు. మిగతావి రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు.

# వృద్ధుల సంక్షేమానికి కూటమి కృషి



- **రాష్ట్రంలో కొత్తగా 12 వృద్ధాశ్రమాలు**
- **మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

అమరావతి (చైతన్య రథం): వయో వృద్ధుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందని రాష్ట్రసాంఘిక సంక్షేమ,విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. మంగళవారం శాసనసభలో వయోవృద్ధుల సంక్షేమంపై ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. వయో వృద్ధుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంద ని చెబుతూ.. వృద్ధాప్య పింఛన్లు, వృద్ధాశ్రమాలు, ఆరోగ్య సంరక్షణ, రవాణా సౌకర్యాలు, పరికరాలు ఉపకరణాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం రెండు వృద్ధాశ్రమాలు నిర్వహిస్తోందని, ఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో 25, పలు ప్రయివేట్ సంస్థల ఆధ్వర్యంలో 119 వృద్ధాశ్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం ఏపీకి కొత్తగా 12 వృద్ధాశ్రమాలు మంజూరు చేసిందని, వృద్ధుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డోలా స్పష్టం చేశారు.

# ప్రజాప్రతినిధుల క్రీడలకు పకడ్బందీ ఏర్పాట్లు

**శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు - ఐజీఎంసీ, దండమూడి స్టేడియాల పరిశీలన**

విజయవాడ (చైతన్య రథం): ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఈనెల 18, 19, 20 తేదీల్లో నిర్వహించనున్న క్రీడలకు సంబంధించి శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, క్రీడాశాఖమంత్రి ఎమ్ రాంప్రసాద్‌రెడ్డి సూచనల మేరకు శాప్ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం, దండమూడి ఇండోర్ స్టేడియాలను మంగళవారం పరిశీలించారు. తొలుత ఐజీఎంసీ స్టేడియంలోని బ్యాడ్మింటన్, సాఫ్ట్ టెన్నిస్, వాలీబాల్, క్రికెట్ ప్రాంగణాలను పరిశీలించారు. ప్రజాప్రతినిధులకు సౌకర్యాలు కల్పించాల్సిన ఏర్పాట్లపై శాప్ ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం దండమూడి ఇండోర్ స్టేడియంలోని టేబుల్ టెన్నిస్, షటిల్, పలు ఇండోర్ కోర్టులను పరిశీలించారు. అనంతరం శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ క్రీడల నిర్వహణ విషయంలో స్పీకర్, క్రీడాశాఖమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించి పలు సూచనలిచ్చారన్నారు. వారి సూచనలకు అనుగుణంగా, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లకు చేపట్టామన్నారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా క్రీడలు నిర్వహించేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించామన్నారు. పోటీల్లో పాల్గొనేవారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, లైటింగ్, టాయిలెట్లు, పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని, దానికి సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ముఖ్యంగా వీక్షకులకు, న్యాయనిర్ణేతలకు ప్రత్యేక గ్యాలరీలు, స్టేజీలు ఏర్పాటు చేయాలన్నారు. క్రీడల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. క్రీడా ఏర్పాట్లను వేగవంతం చేయాలని, ప్రజాప్రతినిధులకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని శాప్ సిబ్బందిని సూచించారు. కార్యక్రమంలో శాప్ ఏడీ ఆర్ వెంకటరమణ నాయక్, ఎన్టీఆర్ జిల్లా డీఎస్డీఓ అజీజ్, వీఎంసీ అమృత్ పథకం జేడీ డి లత, శాప్ కోచ్‌లు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# ఏఐ విప్లవంతో విశాఖ అభివృద్ధి

- కలసికట్టుగా 20లక్షల ఉద్యోగాల లక్ష్యం సాధిద్దాం
- చిన్నచిన్న విషయాలకు కంపెనీలను ఇబ్బంది పెట్టవద్దు
- ఐదేళ్లలో ఐటీ ఎగుమతులను 10 రెట్లకు పెంచుతాం
- శాసనసభలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్య రథం): 62 సంవత్సరాలు అందరం కలసి కట్టుగా చెమటోడ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకున్నాం. చంద్రబాబునాయుడు కృషితో మైక్రో సాఫ్ట్, ఐఎస్‌బి వంటి ప్రఖ్యాత సంస్థలను తెచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారు. వై టు కె రెవెల్యూషన్ వల్ల అపట్లో అద్భుతమైన అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు ఏఐ, డేటా రెవెల్యూషన్‌తో విశాఖపట్నం అదేస్థాయిలో అభివృద్ధి సాధించబోతుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అన్నారు. అసెంబ్లీ ఐటీ శాఖకు సంబంధించి బడ్జెట్ డిమాండ్స్‌పై చర్చలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇప్పటికే విశాఖలో టీసీఎస్ ఏర్పాటుకు అనౌన్స్‌మెంట్ వచ్చింది. ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్‌తో మాట్లాడాం. ఐటీ, బిపిఓ, స్టార్టప్ టాప్ -100 కంపెనీలను రాష్ట్రానికి రప్పించాలని కృతనిశ్చయంతో ఉన్నాం. అద్భుతమైన టాలెంట్ మనవద్ద ఉంది. మన పిల్లలు ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోనుంచి రూ.2500 కోట్ల ఐటి ఎగుమతులు ఉన్నాయి. రాబోయే ఐదేళ్లలో కనీసం పదిరెట్లు పెంచి రూ.25వేల కోట్లకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించాం.

**యువత ఉద్యోగాల ఆశలు నెరవేరుస్తాం**

చాలామంది నిరుద్యోగ యువత ఐటిపై ఆశలు పెట్టుకున్నారు. పెద్దఎత్తున రాష్ట్రానికి ఐటి కంపెనీలు తెచ్చి వారి ఆశలు నెరవేరుస్తాం. ఎలక్ట్రానిక్స్ రంగంలో కూడా ఎల్‌జి వంటి ప్రముఖ కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయి. పొరుగు రాష్ట్రానికి వెళ్తున్న ఒక కంపెనీ వెంటబడి ఈడిబి సిఇఓ 21రోజుల్లో ల్యాండ్ కేటాయించి, 1700 కోట్లు పెట్టుబడి తెచ్చారు. కంపెనీలు రప్పించే అంశాన్ని మేం ఎంత సీరియస్‌గా తీసుకుంటున్నామనడానికి ఇదొక ఉదాహరణ. ఈరోజు అన్ని రాష్ట్రాలు మనతో పోటీపడుతున్నాయి. గతంలో కియా, హెచ్‌సిఎల్, టిసిఎస్ వంటి ప్రఖ్యాత సంస్థలను తెచ్చాం. బాబు సూపర్ 6లో ఐదేళ్లలో 20లక్షలు ఉద్యోగాలు ఇస్తామని మాటఇచ్చాం. అందుకు అందరం కలసికట్టుగా పనిచేయాలి. ఈ క్రమంలో ప్రతిపక్ష సభ్యులనుంచి ఏవైనా ప్రతిపాదనలు, మంచి సలహాలు వచ్చినా స్వీకరిస్తాం. ఈరోజు అమర్ రాజా విస్తరణకు అశ్వనీ వైష్ణవ్ హైదరాబాద్ శంకుస్థాపన చేస్తే బాధ కలిగింది. వాళ్లను జగన్మోహన్‌రెడ్డి ఏకపక్షంగా తరిమేశారు. అమర్‌రాజా ఏపీలో అత్యధికంగా పన్ను చెల్లించే కంపెనీగా ఉంది. గత పాలకుల చర్యల వల్ల మన బ్రాండ్ దెబ్బతిందని లోకేష్ విచారం వ్యక్తం చేశారు.

**మనకు చంద్రబాబు బ్రాండ్ ఉంది**

చాలామంది ఎగతాళిగా మాట్లాడుతున్నారు. తెలంగాణాకు హైదరాబాద్, తమిళనాడుకు చెన్నయ్, మహారాష్ట్రకు ముంబాయి, కర్నాటకకు బెంగుళూరు ఉందని అంటున్నారు. మాకు చంద్రబాబు బ్రాండ్ ఉందని చెప్పాను. ఆయనే పెట్టుబడులు తెస్తారని ఇటీవల ఒక టీవీ ఇంటర్వ్యూలో చెప్పాను. టాటా పవర్ సంస్థతో 7 గిగావాట్ల రెన్యువబుల్ పవర్ యూనిట్ల ఏర్పాటుకు ఇటీవల ఒప్పందం చేసుకున్నాం. మనతో ఒప్పందం తర్వాత స్టాక్ మార్కెట్లో ఆ సంస్థ షేరు ప్రైస్ పెరిగింది. బ్రాండ్ బిల్డప్ చేస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మన ప్రభుత్వ విధానం. పెద్దఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులను స్వాగతించాలి. ప్రజాప్రతినిధులు చిన్నచిన్న విషయాల్లో కంపెనీలను ఇబ్బంది పెట్టవద్దు. పెట్టుబడులు వస్తేనే మన బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయి. మీరుకూడా తెలిసిన కంపెనీలకు వెళ్లి ప్రమోట్ చేయండి.

రాయలసీమలో అద్భుత అవకాశాలు ఉన్నాయి. ఉత్తరాంధ్రలో ఫార్మా పార్కు పెడతాం. అందరం కలసికట్టుగా ప్రమోట్ చేసి పనిచేస్తేనే ఆశించిన 20లక్షల ఉద్యోగాలు కల్పించగలం. విద్యారంగంలో సంస్కరణలను ఒక ప్యాషన్‌తో చేస్తున్నాం. కొత్త ఆలోచనలతో ఉన్నాం. ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారంతో అనుకున్నది సాధించగలుగుతాం. గతంలో ఏ రాష్ట్రంలో ఇన్ని సంస్కరణలు తీసుకురాలేదు. తాము చేపట్టే సంస్కరణలకు అందరి సహకారం ఉంటుందని ఆశిస్తున్నా. అందరి సహకారంతో ప్రభుత్వ విద్యాలయాలు, విశ్వవిద్యాలయాలకు పూర్వవైభవం తెస్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

## వరి, జొన్నకు గిట్టుబాటు ధర కల్పించండి

**నంద్యాల జిల్లా ప్రజాప్రతినిధుల వినతి - సానుకూలంగా స్పందించిన చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): వరి, జొన్న పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్న క్రమంలో మద్దతు ధర ప్రకటించి అన్నదాతలను ఆదుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు మంగళవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు.

కలిసిన వారిలో మంత్రులు ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి, నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలో క్వింటా జొన్నలకు రూ.2400 మాత్రమే గిట్టుబాటు ధర చెల్లిస్తున్నారని, కాబట్టి మద్దతు ధరను రూ. 3400కు పెంచి జొన్న రైతులను ఆదుకోవాలని కోరారు.

క్వింటా వరి పంటకు రూ. 1200 మాత్రమే గిట్టుబాటు ధర చెల్లిస్తున్నారని దానిని రూ.1800కు పెంచి వరి పండించే రైతులను సైతం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాలో వరి, జొన్న పంటకు మద్దతు ధర పెంపుపై వారి విజ్ఞప్తికి ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

## సీసీ ఫుటేజ్ ఎందుకు ఇవ్వరు?

- తాడేపల్లిలో ఫైళ్లు దహనమైతే బాధ్యత లేదా?
- మద్యం అక్రమాలపై విచారణ అంటే భయమెందుకు?
- బొత్స ప్రశ్నకు మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత కౌంటర్
- గత ప్రభుత్వంలో మద్యం మాఫియా, దోపిడీపై నిలదీత



అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వంలో మద్యం అక్రమాలపై సిట్ ఏర్పాటైన రోజే తాడేపల్లి ప్యాలెస్ వద్ద ఫైళ్లు దగ్ధమవటం అనుమానాలకు తావిస్తోందని, ఆ ఘటన లో జగన్ ఇంటి ముందు సీసీ ఫుటేట్ ఇవ్వటానికి అభ్యంతరం ఎందుకని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యన్నారాయణను మంత్రులు నిలదీశారు. మండలిలో మద్యం అక్రమ రవాణా గురించి ఎమ్మెల్సీ పర్చూరు అశోక్‌బాబు అడిగిన ప్రశ్నకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధా నమిచ్చారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ దుకాణాల పేరుతో నాణ్యమైన బ్రాండ్లు తరిమేసి కల్తీ బ్రాండ్లను ప్రజల నెత్తిన రుద్ది ధరలు కూడా 150 శాతానికి పైగా పెంచేయడంతో సరిహద్దుల్లో అక్రమ రవాణా పెరిగిందన్నారు. ఐదేళ్ల పాటు క్యాష్ అండ్ క్యారీ విధా నంతో ఎక్కువ అక్రమాలు జరిగాయని గుర్తించినట్లు చెప్పారు. మద్యం అక్రమాలపై ఇప్పటికే సీఐడీ విచారణ జరుగుతోందని..సిట్ కూడా ఏర్పాటు చేసిన రోజే తాడేపల్లిలో ఫైళ్లు తగలబడటం అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. ఇదే సందర్భంలో తాడేపల్లి ప్యాలెస్ వద్ద ఫైళ్లు దగ్ధమైన ఘటనలో సీసీ ఫుటేజి ఎలా ఇస్తారని ఎమ్మెల్సీ బొత్స సత్య న్నారాయణ ప్రశ్నించగా..దీనికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందిస్తూ సీసీ ఫుటేజ్ ఇవ్వడానికి ఇబ్బందేమిటని నిలదీశారు. జగన్ ఇంటి ముందు పత్రాలు దగ్ధమై నపుడు.. సీసీ ఫుటేజి ఇవ్వమంటే ఎందుకు తప్పించుకుంటున్నారని నిలదీశారు. గుం టూరు ఎస్పీ నాలుగు సార్లు లేఖలు రాసినా ఇంతవరకు సమాధానం చెప్పకుండా విచా రణకు సహకరించకుండా అడ్డగోలుగా మాట్లాడడం బాధాకరమని హితవుపలికారు. పోలీసులు విచారణ కోసం సాక్ష్యాలు అడిగితే ఇవ్వమంటే ఎలా అని హెూంమంత్రి వంగ లపూడి అనిత నిలదీశారు. ఫుటేజ్ ఇవ్వం, సీసీ టీవీలు పనిచేయడం లేదని చెబుతూ ..మరోవైపు న్యాయం కావాలనడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

***ఇసుకపై తోట త్రిమూర్తులు ప్రశ్నకు సమాధానం***

మండలిలో తోట త్రిమూర్తులు అడిగిన ప్రశ్నకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధా నమిచ్చారు. వైసీపీ నేతలు ఇసుక గురించి మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. 2016లో ఉచిత ఇసుక పాలసీని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. నాటి నిర్ణయంతో రాష్ట్రంలో నిర్మాణ రంగం ఊపందుకోవడంతో పాటుగా ఇతర రంగాల్లోని వారు బాగుపడ్డారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత కుట్ర పూరి తంగా ఇసుకను నిలిపివేశారని మండిపడ్డారు. జేపీ వెంచర్స్ వంటి కొన్ని సంస్థలకు ఇసుక మొత్తాన్ని కట్టబెట్టేశారు. టన్ను రూ.475 చొప్పున అమ్మకానికి పెట్టి ప్రజలను ముప్పు తిప్పలు పెట్టారని ధ్వజమెత్తారు. కూటమి వచ్చాక ఉచిత ఇసుక పాలసీని అమల్లోకి తీసు కొచ్చా మని వివరించారు. వైసీపీ హయాంలో ఇసుక అక్రమాలపై ఏసీబీ విచారణ జరుగు తుం దని, అక్రమాలు గుర్తిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## యువత భవితను దెబ్బతీసింది జగనే

## 'యువ పోరు'తో దొంగాట

**- ఉద్యోగాల కల్పవృక్షం చంద్రన్న**

**- యువత భవిత లోకేష్‌తోనే సాధ్యం**

1. రూ.4,271 కోట్ల ఫీజు, వసతి దీవెన బకాయిలు పెట్టింది జగన్ ప్రభుత్వమే.
2. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారు. దాన్ని జగన్ 9 లక్షల మందికే కుదించి 7 లక్షల మంది విద్యార్థులకు అన్యాయం చేశారు.
3. 6 లక్షల మందికి చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వగా...దానిని జగన్ ప్రభుత్వం రద్దు చేసి యువతకు ద్రోహం చేశారు.
4. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ హామీపై జగన్ మాట తప్పి మడమ తిప్పారు.
5. కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేసి జగన్ ప్రభుత్వం పెట్టుబడులను పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగం పెంచింది.
6. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారిమళ్లించి స్వయం ఉపాధి పథకాలు నీరుగార్చారు.
7. రాజకీయ స్వార్థం కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లపై దుష్ప్రచారం చేసి వాటిని నాశనం చేసి నిరుద్యోగం పెంచారు.
8. కేంద్ర ప్రభుత్వ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం పట్టభద్రుల్లో నిరుద్యోగం 24 శాతం జగన్ పాలనలో పెరిగి దేశంలో ఏపీ మొదటిస్థానానికి చేరింది.
9. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం జగన్ పాలనలో 2,100 నిరుద్యోగులు ఆత్మహ త్యలకు పాల్పడ్డారు.
10. గంజాయి, డ్రగ్స్‌తో జగన్ పాలనలో యువత భవిత నాశనమైంది.
11. యువ పోరు పేరుతో మరోసారి యువతను మోసం చేసే జగన్నాటకం ఆడుతున్నారు.

**ఉద్యోగాల కల్పవృక్షం చంద్రబాబే..**

**యువత భవిత లోకేష్‌తోనే సాధ్యం**

1. 2014-19 మధ్య చంద్రబాబు పాలనలో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో 12 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పించారు.
2. 2014లో ఏపీలో ఐటీలో 5 వేల ఉద్యోగాలు మాత్రమే ఉండగా.. 2019 నాటికి ఐటీ మంత్రి నారా లోకేష్ 35 వేలకు పెంచారు.
3. సైబరాబాద్‌లో ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాల యువతకు 30 లక్షల ఉద్యో గాలు, ఉపాధి లభించింది.
4. 16,347 ఉపాధ్యాయ నియామకాలు జూన్ లోపు చేస్తామని లోకేష్ ప్రకటిం చారు. 6,100 పోలీసు నియామకాలు చేయబోతున్నారు.
5. 9 నెలల్లోనే 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారు. 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి జరుగుతోంది.
6. నైపుణ్య గణనకు ఇన్ఫోసిస్‌తో ఒప్పందం జరిగింది. 2 లక్షల మందికి విదేశాల్లో ఉద్యోగాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది.

# మహిళలపై నేరాల్లో త్వరితగతిన శిక్షలు

## వారి భద్రత కోసం శక్తి బృందాలు - సమాచారమిస్తే 15 నిమిషాల్లో పోలీసులు - హోంమంత్రి వంగలపూడి అనిత

అమరావతి(చైతన్యరథం): గత ప్రభుత్వం తనపైనా 23 అక్రమ కేసులు పెట్టిందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. వైసీపీ పాలనలో ప్రతి 8 నిమిషాలకు ఒక అఘాయిత్యం జరిగిందని చెప్పిన మంత్రి..టీడీపీ నాయకులే టార్గెట్‌గా గత పోలీస్ యం త్రాంగం పని చేసిందన్నారు. తమ ప్రభుత్వం చిన్నారులు, మహిళలకు రక్షణగా రూ.17 కోట్లతో ప్రత్యేక రక్షణ విభాగం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళలపై అఘాయిత్యాల విచారణలో ప్రత్యేక దృష్టిసారించి మహిళా దినోత్సవం నాడు శక్తి యాప్‌ను సీఎం చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని చెప్పారు. 112కు ఫోన్ చేస్తే అర్ధరాత్రుల్లో సైతం ఆడపిల్లలకు పోలీసు రక్షణ కల్పిస్తున్నట్లు వివరించారు. మహిళల కోసం ప్రత్యేక నైట్ షెల్టర్లను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. అనకాపల్లిలోని తన నియోజకవర్గంలో శక్తి టీమ్స్ సేవలు ప్రారంభించామని, మహిళా కానిస్టేబుళ్లు పులుల్లా పనిచేస్తున్నారని ప్రశంసించారు. అమ్మాయిలపై దాడులకు సంబంధించి సమాచారం వస్తే 15 నిమిషాలలో పోలీసులు వచ్చేస్తారు.. పట్టణాల్లో అయితే 5 నుంచి 10 నిమిషాల్లో వస్తారని తెలిపారు. పోలీసుస్టేషన్లు, కార్యాలయ భవనాలకు రూ.50 కోట్లపైన బడ్జెట్‌లో కేటాయిం చినట్లు చెప్పారు. చిత్తూరు, రాజమండ్రి, ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాలలో రిజర్వ్ బెటా లియన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. ప్రతి స్టేషన్‌కు 2 డ్రోన్ల ద్వారా రద్దీ ప్రాం తాలలో పటిష్ట నిఘా ఉంచాం. డ్రోన్ ద్వారా ట్రాఫిక్ నియంత్రణ దిశగా అడుగులు వేస్తున్నాం. గత ఐదేళ్లలో ఒక్క వాహనం కొనలేదు..కొన్న వాటికి కూడా బిల్లులు ఇవ్వ లేదు..ఓ బ్యాంకు బ్లాక్ లిస్ట్‌లో పెట్టిందని వివరించారు. రూ.300 కోట్లతో 2812 పోలీస్ వాహనాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. పోలీసులకు 150 లీటర్ల నుంచి 300 లీటర్ల ఇంధనం ఇచ్చేందుకు బడ్జెట్‌లో కేటాయించాం. పోలీస్ ద్విచక్ర వాహనాలకు పెట్రోల్ 25 లీటర్ల నుంచి 50 లీటర్లకు పెంచాం. ఇన్వెస్టిగేషన్ ఛార్జీల కింద వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లూ పైసా కేటయించలేదని గుర్తుచేశారు. ఎస్ఎల్ఎస్‌సీ,



ఏఎస్ఎల్ఎస్‌సీ, జీపీఎఫ్, ఏపీ జీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ దశలవారీగా చెల్లిస్తాం. పోలీస్ సంక్షేమంలో భాగంగా గత రెండేళ్లు నిలిచిపోయిన జీపీఏని పునరుద్ధరించాం. రూ.20 కోట్లు పోలీస్ వెల్ఫేర్ కోసం కేటాయించాం. ఫోరెన్సిక్ ల్యాబ్ కోసం రూ.152 కోట్లు కేంద్రమిచ్చినా కావాలనే కక్షకట్టి నిర్మాణం ఆపారు. కేవలం అమరావతిలో ఏర్పాటు చేస్తున్నారనే అక్కసే ఇందుకు కారణంగా పేర్కొన్నారు.

**మహిళలపై నేరాల్లో త్వరితగతిన శిక్షలు**

గత ప్రభుత్వంలో 21 రోజుల్లో ఉరితీసే దిశ చట్టం తీసుకురావడం విడ్డూరం. ఫోరెన్సిక్ వ్యవస్థ లేదు, పామ్, ఫింగర్ ప్రింట్ గుర్తించే వ్యవస్థ, సీసీ కెమెరా, డ్రోన్‌లు లేకుండా ఉరి శిక్ష వేస్తారా? అని ప్రశ్నించారు. అన్ని సదుపాయాలిస్తే పోలీసులు 90 రోజుల్లో శిక్ష అమలు చేయగలరని తమ ప్రభుత్వం నిరూపించింది. విజయనగరం జిల్లాలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం జరిగితే ఫోక్సో కోర్టు ద్వారా తమ ప్రభుత్వం 3 నెలల్లో శిక్ష విధించిన విషయాన్ని గుర్తుచేశారు. బెయిల్ రాకముందే నిన్ననే నిందితుడికి 25 సంవత్సరాల శిక్ష పడేలా చేశాం. ఏ అఘాయిత్యం జరిగినా 24 గంటల్లో పట్టుకుం టున్నామని వివరించారు.

**అప్పాను ఏర్పాటు చేస్తాం**

రూ.24 కోట్లు ఫోరెన్సిక్ ల్యాబోరేటరీ పూర్తి కోసం కేంద్ర హోంశాఖ నిధు లిచ్చిం ది. ఏపీ పునర్విభజన కింద చేయాల్సిన గ్రేహౌండ్స్, అప్పాలను ఏర్పాటు చేస్తాం. 2017-18లో కేంద్ర ప్రభుత్వం రూ.295 కోట్లు మంజూరు చేసింది. యూసీ సర్టిఫికెట్లు సమర్పించకపోవడం వల్ల రావాల్సిన రూ.9 కోట్లు కూడా రాలేదు. విజయనగరం జిల్లా రెల్లి గ్రామంలో 500 ఎకరాల విస్తీర్ణంలో గ్రేహౌండ్స్‌ను ఏర్పాటు చేస్తాం. ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ (అప్పా) లేని రాష్ట్రం మనదే. ఏలూరు జిల్లా నిగుండపల్లిలో 165 ఎకరాలలో అప్పాను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

**పోలీసుల సంక్షేమానికి చర్యలు**

పోలీసులకు పర్సనల్ ట్రావెల్ అలవెన్స్‌ను రూ.100 కోట్ల నుంచి రూ.125 కోట్లకు పెంచాం. గతంలో ఒక్కసారి కూడా అడిషనల్ సరెండర్ లీవ్స్ ఇవ్వలేదు. సరెండర్ లీవ్స్ కింద రూ.10 కోట్లు కేటాయించాం. పోలీసు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం గతం లోని రూ.2 లక్షల నుంచి ఇపుడు రూ.15 లక్షలు హైబ్రిడ్ మోడల్ మొత్తం కుటుం బానికి తీసుకువస్తున్నాం. హోంశాఖలో 18 మంది విభాగాధిపతులు, 15 వేల మంది హోంగార్డులు, 75,600 మంది సిబ్బంది ఉన్నారు. డైరెక్టర్ ప్రాసిక్యూషన్ కూడా హోంశాఖ నియంత్రణలో భాగం. 24 జిల్లాల పోలీస్ యూనిట్లు, 2 పోలీస్ కమిషనరే ట్లు, 114 పోలీస్ సబ్‌డివిజన్లు, 216 పోలీస్ సర్కిళ్లు, 1026 స్టేషన్లు హోంశాఖలో భాగం. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళల మీద నేరాలు 10.76 శాతం తగ్గాయి. ఎస్సీ, ఎస్టీలపై దాడులు 10.56 శాతం తగ్గాయి. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలే లక్ష్యం గా దాడులు జరిగాయి. వివేకా హత్యపై సీబీఐ విచారణ వేగంగా పూర్తి చేయించి వివేకా కుమార్తెకు న్యాయం చేస్తామని తెలిపారు. వీఆర్ జీతాల గురించి ముఖ్యమంత్రి సూచన లతో ముందుకెళతాం. జీతాలివ్వకుండా వీఆర్‌లో పెట్టి గత ప్రభుత్వం అన్ని పనులు చేయించుకుంది. న్యాయ సలహా తీసుకుని సూపర్ న్యూమరీ ప్రమోషన్లు పూర్తి చేస్తాం. శాంతి భద్రతలు, మహిళల భద్రతకు చిత్తశుద్ధిగా ముందుకెళు తున్నామని స్పష్టం చేశా రు. అనంతరం రూ.8570 కోట్లతో హోంశాఖ బడ్జెట్‌ను ఆమోదించింది.

# విద్యార్థుల జీవితాలతో జగన్‌రెడ్డి చెలగాటం

- ఆయన తడి గుడ్డతో గొంతు కోసే రకం
- ఫీజులు చెల్లించకుండా మోసగించారు
- ఆయన మాయలో పడి నాశనం కావొద్దు
- వైసీపీ ఉనికి కోసమే నేడు ఫీజు పోరు
- టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మం



మంగళగిరి (చైతన్యరథం): ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడి అధికారం కోల్పోయిన జగన్ మతిభ్రమించి పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నాడని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం మండిపడ్డారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాల యంలో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత జీవితాలను నాశనం చేయాలని జగన్‌రెడ్డి కుట్రలు, కుతం త్రాలు చేస్తున్నాడని విమర్శించారు. హత్య చేసిన వారే శవం వద్దకొచ్చి పూలదండ వేసి దొంగ ఏడ్పులు ఏడ్చినట్లుగా తన హయాం లో నిరుద్యోగ శాతం పెంచి ఇప్పుడు ఫీజు పోరు అంటూ డ్రామాలాడుతు న్నారని పేర్కొ న్నారు. వైసీపీ ఉనికి కోసమే యువత పోరు అంటూ అసెంబ్లీకి వెళ్లకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు. తడి గుడ్డతో గొంతులు కోసే రకం జగన్ అని అన్నారు. నిరుద్యోగ శాతం పెరగడానికి కారకు లైన వారే ఫీజు పోరు అంటూ బయటికి రావడం హాస్యాస్పదమన్నారు. ఏటా జాబ్ క్యాలెం డర్ ఇస్తానని చెప్పిన జగన్ మాట తప్పి మడమ తిప్పాడు. త్వరలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్స్ పోస్టులు భర్తీ చేయబోతున్నా మని చెప్పారు. జగన్‌రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ. 4,271 కోట్లు బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నాడని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి లోకేష్ చొరవ తీసుకుని రూ.800 కోట్లు ఫీజు రీయింబర్స్ బకాయిలు చెల్లించాం. రూ.352 కోట్లు చిన్న పిల్లలకు అందించే చిక్కీల బకాయిలు చెల్లించాం. జగన్‌రెడ్డి పాలనలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక విద్యార్థులు సతమతమయ్యారు. కేంద్రం ప్రకటించే పిరియాడిక్ లేబర్ ఫోరం జగన్ హయాంలో నిరుద్యోగం 24శాతానికి పెరిగిందని చెప్పారు. ఐదేళ్ల పాలనలో 2,100 మంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకున్నారు. నేడు మరో సారి యువతను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. పరీక్షల సమ యంలో ధర్నాలు అంటూ విద్యార్థుల జీవితాలతో ఆటాలాడుతున్నాడు. వైసీపీ యువజన అధ్యక్షుడు, విద్యార్థి సంఘ అధ్యక్షుడు జైల్లో ఉండి వచ్చిన వారు. వారితో కలిసి నడుస్తారా అని విద్యార్థులు, యువతను ప్రశ్నించారు. గతంలో టీడీపీ యువతతో కలిసి పోరాటాలు, ధర్నాలు చేసిన రవిచంద్ర..జగన్ కపట ప్రేమలో ఎందుకు భాగస్వాములయ్యారని ప్రశ్నించారు. పరిశ్రమల కోసం లోకేష్ కాలికి బలపం కట్టుకుని దేశ విదేశాల్లో తిరిగారు. కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన గ్రాడ్యుయేట్ ఎన్నికలు, టీచర్స్ ఎన్నికలు విద్యాధికులు పూర్తిస్థాయి మెజార్టీతో గెలిపించారు. యువత ఇక జగన్‌రెడ్డిని నమ్మే పరిస్థితి లేదని హితవుపలికారు.

# కార్మికుల భద్రతకు ప్రభుత్వం చర్యలు

## యాజమాన్యాలు బాధ్యతగా వ్యవహరించాలి - కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు



**విజయవాడలో జాతీయ భద్రతా వారోత్సవాలు**
**జెండా ఆవిష్కరించి ప్రారంభించిన మంత్రి**

విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో మంగళవారం ఉద యం 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. రైల్వే కమ్యూనిటీ హాలులో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ జెండా ఆవిష్కరించి ప్రారంభించా రు. జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ముఖ్యంగా 54వ జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని కార్మికు లతో పాటు సామాన్య ప్రజానీకంలో కూడా భద్రతపై అవగాహన కల్పించే బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముందుకొచ్చిన కొండపల్లి ఇండస్ట్రియల్ అసోసి యేషన్, అన్ని విధాలా వారికి సహకరించిన తమ శాఖ అధికారులను అభినందించా రు. కార్మికులకే కాకుండా సామాన్య ప్రజానీకానికి, విద్యార్థులకు భద్రతపై అవగాహన కల్పించే ఉద్దే శంతో పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. పోటీల్లో గెలుపొందిన వారందరికీ మంత్రి అభినందనలు తెలిపారు. 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు సేఫ్టీ అండ్ వెల్ బీయింగ్ కృషియల్ ఫర్ వికసిత్ భారత్ 2047 అనే నినాదంతో ప్రారంభించడం జరిగిందన్నారు. కార్మికుల భద్రతతోనే స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం అవుతుంది అనే స్పష్టమైన సందేశం ఇం దులో ఇమిడి ఉందన్నారు. ఈ కలను నిజం చేసే బాధ్యత యాజమాన్యాలు, కార్మికు లు, అధికారులపై ఉందన్నారు. అయితే యాజమాన్యాలు మరింత బాధ్యత తీసుకోవాలని, వారి ప్రాణాలకు భద్రత కల్పించేలా నిబంధనలు పాటించాలని కోరారు. రసాయన పరి శ్రమల్లో పనిచేసే కార్మికులకు రసాయనాలు, వాటి వల్ల జరిగే ప్రమాదాలపై శిక్షణ తరగతులు నిర్వహించాలని, స్మోక్ అలారం వంటి ప్రమా దాలను ముందుగానే పసి గట్టి నివారించేలా టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు. ఇందులో కార్మికుల పాత్ర చాలా కీలకమన్నారు. కార్మికులు తప్పనిసరిగా సేఫ్టీ కిడ్స్ వేసుకునే పని ప్రాంతాల్లో తిరగాలని సూచించారు.

ఒక కార్మికుడు హెల్మెట్ పెట్టుకుంటే జుట్టు ఊడిపోతుందని చెప్పి పెట్టుకోవడం లేదని చెప్పాడు.. జుట్టు కన్నా ప్రాణం గొప్పదని తెలుసుకోవాలని తెలిపారు. మీరు క్షేమంగా తిరిగి రావాలని మీ కుటుంబం మీ కోసం వేయికళ్లతో ఎదురుచూస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని గుర్తు చేశారు. కార్మికుల భద్రతకు మన ప్రభుత్వం ప్రభుత్వం కొన్ని కీలక బాధ్యతలు తీసుకుంటుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు వసుధ మిశ్రా



నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కమిటీ రిపోర్ట్ ఒక నెలలో కొలిక్కి వస్తుందని, వచ్చాక ఆ కమిటీ రిపోర్ట్ ఆధారంగా అన్ని భద్రతా చర్య లను తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జీరో యాక్సిడెంట్స్ అనే నినాదంతోనే ముందుకు వెళ్లాల్సిందిగా మంత్రి కోరారు. అంతకుముందు ఉదయం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్‌లో విద్యార్థులు కార్మి కులతో కలసి సమైక్యత నడక కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈఎన్‌డీ ఆర్ఎఫ్ బృందం మాక్ నిర్వహించి మంత్రికి వందనాలు తెలిపారు. అనంతరం రైల్వే కమిటీ హాల్లో జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి ఇండస్ట్రీస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, అసోసియేట్ ప్రతినిధి రామచంద్రరావు, రామ్స్ ప్లాం ట్ హెడ్ ఆశిష్‌కుమార్, కేసీపీ ప్లాంట్ హెడ్ మధుసూదన్‌రావు, జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రావు, ఉషశ్రీ, డీసీఐపీ శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఆలయాల్లో ఘటనలపై సమగ్ర విచారణ

- నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- దోషులను కాపాడేందుకు నాడు వైసీపీ యత్నం
- హిందూ మతానికి, భక్తులకు జరిగిన అవమానం
- రథాలు తగలబడితే వైసీపీ నేతల వ్యంగ సమాధానం
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో 2019-2024 మధ్య కాలంలో పలు దేవాలయాల్లో విగ్రహాల ధ్వంసం, రథాలు తగలబెట్టడం వంటి ఘటనలపై జరిగిన విచారణ, నమోదైన కేసులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండలిలో సభ్యుల ప్రశ్నకు సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం హయాంలో దేవాలయాలపై దాడులకు సంబంధించి చాలా వరకు నిర్లక్ష్య వైఖరితో సరిపెట్టారు. మన ధర్మం మనకు రక్షణగా నిలవాలంట పాలకులు భకుల మనోభా వాలను గౌరవించాలి.. దేవాలయాల ప్రతిష్టను కాపాడాలి.. కానీ గత వైసీపీ హయాం లో జరిగిన ఘటనలపై దోషులను కాపాడేందుకు చిత్తశుద్ధి లేని విచారణలు జరిపిం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019-2024 మధ్య కాలంలో అంతర్వేది లక్ష్మీనరసిం హ స్వామి రథం దహనం, బిట్రగుంట రథం కాలిపోవడం, ఆంజనేయస్వామి తోక విరగొట్టడం ఇలా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు వందల సంఖ్యలో కేసులు నమోద య్యాయి. అలాగే చాలా దేవాలయంలో భద్రత సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా విగ్రహాల ధ్వంసం ఇవన్నీ హిందూ సమాజాన్ని కలవరపరిచాయని మంత్రి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇటువంటి ఘటనలు జరిగితే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. గతంలో జరిగిన ఘటనలపై ప్రత్యేక విచారణ కమి టీ ఏర్పాటు చేసి నిర్లక్ష్యం చేసిన కేసులపై సమగ్ర విచారణ జరిపించనున్నట్లు చెప్పా రు. అలాగే ప్రముఖ దేవాలయాల్లో సీసీ టీవీ సర్వైలెన్స్, భద్రతా సిబ్బంది నియామకం కూడా జరుపుతున్నట్లు మంత్రి ప్రకటించారు. భవిష్యత్‌లో దేవాలయాలపై దాడులకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దేవాలయాల సంస్కృతిని సాంప్రదాయాలను తిరిగి స్థాపించినందుకు, భక్తులకు మరింత సౌకర్యాలు అందిం చేందుకు, భక్తి పరిపూర్ణమైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుం దని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ మా ప్రభుత్వ ధ్యేయం. ఆలయాలపై దాడి అంటే భక్తుల మనోభావాలపై దాడి..అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి స్పష్టం చేశారు.



## జొన్నకు మద్దతుధర కల్పించండి

**- మంత్రి అచ్చెన్నాయుడుకు వినతి**

అమరావతి(చైతన్యరథం): జొన్నపంటకు మద్దతు ధర కల్పించాలని నంద్యాల జిల్లా ప్రజాప్రతినిధులు మంగళవారం వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడును కలిసి విజ్ఞప్తిచేశా రు. నంద్యాల జిల్లాలో జొన్న పంటకు గిట్టుబాటు ధర లేక రైతుల నష్టపోతున్నారని తెలిపారు.

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రులు ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి, నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, గిట్టా జయసూర్య తదితరులు అచ్చెన్నాయుడును కలిసిన వారిలో ఉన్నారు. ప్రస్తుతం నంద్యాల జిల్లాలో క్వింటా జొన్నలకు రూ.2400 మాత్రమే చెల్లిస్తున్నారని..దానిని రూ. 3400కు పెంచి రైతులను ఆదుకోవాలని విన్నవించారు. వారి ప్రతిపాదనపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

# ఎమ్మెల్యేలకు క్రీడలపై స్పీకర్ సమీక్ష

**విజయవంతం చేయాలని పిలుపు - ఏర్పాట్లు, బహుమతుల పరిశీలన**





అమరావతి (చైతన్యరథం): బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేలకు మార్చి 18, 19, 20 తేదీల్లో మూడురోజుల పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చనున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి ఏర్పాట్లపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంగళవారం క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ అనూరాధ, మం త్రులు, ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీలో సమావేశం నిర్వహించారు. 18న మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభం కానుంది. విజేతలకు బహుమతులు, మెమొంటోలు అందజే యడం, క్రీడల్లో పాల్గొనే వారికి ప్రత్యేక దుస్తులపై శాప్ చైర్మన్ రవినాయుడుకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమాలు ఆహ్లాదం కలిగించేలా నిర్వహించాలని, ఎమ్మెల్యేలు, మండలి సభ్యులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. అనంతరం క్రీడా సామగ్రి, బహుమతులను పరిశీలించారు. మార్చి 20న రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వ ర్యంలో బహుమతుల ప్రదానం జరగనుంది. ఈ సమావేశంలో విప్ గణబాబు, ఎమ్మెల్యే లు ఆదిరెడ్డి శ్రీనివాస్, బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, సుందరపు విజయ్‌కుమార్, తదితరు లు పాల్గొన్నారు.

# అర్హులైన వైద్యులకు ప్రొఫెసర్లుగా పదోన్నతి

**వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం - పదోన్నతుల నిరాకరణ అంశంపై సీరియస్**

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 33 శాతం ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నా.. తాజా ప్రమోషన్ల ప్రక్రియలో అర్హులైన అభ్యర్థుల్లో 32 శాతం మంది ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందడానికి నిరాకరించారు. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌యాదవ్ అర్హులైన వైద్యులు ప్రొఫెసర్లుగా బాధ్యతలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 12 క్లినికల్, నాన్ క్లినికల్ విభాగాల్లో వివిధ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీలను గుర్తించి ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించేందుకు అర్హులైన 28 మంది అసోసియేట్ ప్రొఫెసర్లను కౌన్సెలింగ్‌కు పిలిచారు. పదోన్నతికి సంబంధించి అభ్యర్థులు కౌన్సిలింగ్‌లో సంసిద్ధతను వ్యక్తం చేయాల్సి ఉండ గా, అర్హులైన 28 మందిలో 19 మంది మాత్రమే ప్రమోషన్ పొందేందుకు అంగీకరించా రు. మిగతా 9 మంది తమకు కేటాయించిన కాలేజీలు నచ్చకపోవడంతో ప్రమోషన్ తీసు కునేందుకు నిరాకరించారు. అంటే అర్హులైన అభ్యర్థుల్లో 32 శాతం మంది ప్రొఫెసర్లుగా పదోన్నతిని తిరస్కరించారు. మిగిలిన 9 మందికి కూడా ఖాళీల ఆధారంగా పదోన్నతి కల్పించినప్పటికీ వారు ప్రొఫెసర్లుగా చేరలేదు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో (జీఎంసీ) 841 ప్రొఫెసర్ పోస్టులుండగా 33 శాతం పోస్టులు ఖాళీగా ఉండడంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన అసోసియేట్ ప్రొఫెసర్లు పదోన్నతులు స్వీకరిం చేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని మంత్రి ఆదేశించా రు. మూడేళ్ల బోధనానుభవం, ప్రసిద్ధ జర్నల్స్‌లో రెండు ప్రచురణలు ఉన్న అసోసియేట్ ప్రొఫెసర్లు...ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందడానికి అర్హులు. ఇటీవల కాలంలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు పెద్ద సంఖ్యలో మంజూరైనందున ఆ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కానీ, అర్హులైన అభ్యర్థుల్లో 32 శాతం మంది తమకు అనుకూలమైన చోట పోస్టులు దక్కకపోవడంతో ప్రొఫెసర్ పోస్టుల్లో చేరలేదు.



గతంలో ఇలాంటి తిరస్కర ణలు రెండు సార్లు మాత్రమే అనుమతించగా.. ఎన్నిసార్లయినా పదోన్నతులు నిరా కరించడానికి గత కొంతకాలంగా అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి తగిన చర్యలు చేపట్టాలని మంత్రి ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## ప్రకాశం జిల్లాలో రెండు సోలార్ విద్యుత్ ప్లాంట్లు

- ఒక్కో దాంట్లో 1000 మెగావాట్ల ఉత్పత్తి
- క్లీన్ ఎనర్జీ పాలసీతో 7.5 లక్షల మందికి ఉపాధి
- 100 గిగావాట్ల పునరుత్పాదక విద్యుదుత్పత్తి లక్ష్యం
- అసెంబ్లీలో విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి (చైతన్యరథం): ప్రకాశం జిల్లాలో రెండు ఆల్ట్రా మెగా సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు. అసెంబ్లీ సమావేశాల్లో మంగళవారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధా నమిచ్చారు. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రాయలసీమ తరు వాత ప్రకాశం జిల్లానే అత్యంత అనువైన ప్రాంతమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా దొనకొండ, చంద్రశేఖరపురం ప్రాంతాల్లో మెగా సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఒక్కో ప్లాంట్ నిర్మాణానికి సుమారు 5,500 ఎకరాల భూమి అవసరమని తెలిపారు. ప్లాంట్ల నిర్మాణానికి భూ కేటాయిం పులకు సంబంధించి ఇప్పటికే ప్రకాశం జిల్లా కలెక్టర్ నుంచి నివేదిక కోరినట్లు చెప్పా రు. కలెక్టర్ నివేదిక తరువాత సోలార్ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపడతామని వివరించారు. ఒక్కో సోలార్ విద్యుత్ ప్లాంట్ ద్వారా సుమారు 1,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 (ఐసీఈ) ద్వారా పునరుత్పాదక విద్యుత్ రం గంలో రాష్ట్రం దేశంలోనే ప్రథమస్థానంలో నిలవనుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకా శాలు లభిస్తాయని తెలిపారు. ఐసీఈ పాలసీ ద్వారా 100 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు.

చైతన్యరథం

# అత్తింటి వారు చంపేందుకు యత్నిస్తున్నారు

**వారికి పోలీసులు సహకరిస్తున్నారు - ప్రజావినతుల్లో వివాహిత ఫిర్యాదు - అర్జీలు స్వీకరించిన కుమార్, పూల నాగరాజు**

మంగళగిరి (చైతన్యరథం): అత్తింటి వారు నగలు, డబ్బులు తీసుకోవడమే కాకుండా తనపై యాసిడ్ పోసి చంపాలని యత్నించారని కడప జిల్లా బద్వేల్ మండలం రూప రామపేట గ్రామానికి చెందిన ఎం.సునీత ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయం న్యాయం చేయాలని వినతిపత్రం అందజేసింది.

అత్తింటి వారికి స్థానిక పోలీసులు కూడా సహకరిస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకోవాలని కోరింది. కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, ఆర్టీసీ రీజనల్ బోర్డు-4 చైర్మన్ పూల నాగరాజు అర్జీలు స్వీకరించారు.

ఎస్సీలమైన తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిని గత ప్రభుత్వంలో వైసీపీ నాకులు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి ఇబ్బంది పెడుతున్నారని కడప జిల్లా పెండ్లిమర్రి మండలం కొండూరు గ్రామానికి చెందిన చెంచుగాళ్ల ఓబులయ్య ఫిర్యాదు చేశారు. దాదాపు 60 దళిత కుటుంబాలు వారి వల్ల బాధ పడుతున్నారని. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

వీఆర్వో మచ్చ శ్రీనివాసరావు తనకు డబ్బులు ఇవ్వలేదని కక్ష గట్టి తమ పొలాన్ని అన్యాయంగా మర్కపూడి వీరయ్యకు పాస్ పుస్తకాలు వచ్చేలా చేశాడని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన మర్రిపూడి సుబ్బారావు ఫిర్యాదు చేశాడు. హైకోర్టు ఆర్డర్‌ను పట్టించుకోకుండా లంచాల కోసం అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేలో పంటను ధ్వంసం చేసి నష్ట పరిచారని..జిల్లా అధికారులు న్యాయం జరిగేలా చూడాలని వినతిపత్రం ఇచ్చారు.

అగరాల గ్రామంలో తన ఇంటి స్థలాన్ని నాడు వైసీపీ అండతో భాస్కర్‌రెడ్డి, రంగారెడ్డి, ధనుంజయరెడ్డిలు ఆక్రమించుకున్నారని వారి నుంచి తన భూమిని విడిపించి తనకు న్యాయం చేయాలని తిరుపతి కొర్లగుంటకు చెందిన కె.సుశీల విజ్ఞప్తి చేశారు.

అప్పులు తెచ్చి నైట్ షెల్టర్‌ను నిర్వహిస్తే అధికారులు వైసీపీ నేతలతో కుమ్మక్కై తనకు రావాల్సిన బిల్లులు రాకుండా అడ్డుకుంటున్నారని తిరుపతికి చెందిన జి.అరుణ ఆవేదన వ్యక్తం చేసింది. దయచేసి తనకు రావాల్సిన బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.



తన కొడుకు, కోడలే తనను కొట్టి ఇంటి నుంచి బయటకు గెంటారని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయనపాడు గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ ఆవేదన వ్యక్తం చేసింది. వారిపై చర్యలు తీసుకుని సాయం చేయాలని కోరింది.













# సులభతర, వేగవంతమైన వాణిజ్యం

**- ఏపీని ఉత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు**
**- పారిశ్రామికవేత్తలకు సింగిల్ విండో అనుమతులు**
**- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో సులభతర వాణిజ్యం, కంప్లైయన్స్ రిడక్షన్ అంశాల్లో ఏపీని ఉత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్న ట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. మంగళవారం సచివా లయంలో సులభతర వాణిజ్య విధానం, కంప్లెయెన్స్ రిడక్షన్ అంశాలకు సంబంధించి కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్‌కు చెందిన రాష్ట్రానికి నోడల్ అధికారిగా ఉన్న సెక్రటరీ కోఆర్డినేషన్ వందన గుర్నాని ఆధ్వర్యంలో సంబంధిత శాఖల కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో సులభతర వాణిజ్యానికి సంబంధించి వివిధ శాఖల్లో పెద్దఎత్తున సంస్కరణలు ప్రవేశపెటడ్డం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో పెట్టు బడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు వేగవంతంగా అనుమతుల జారీతో పాటు ప్రభుత్వ పరంగా అందించాల్సిన సహకారానికి సంబంధించి సింగిల్ విండో డెస్క్ విధానంలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అం తేగాక సులభతర వాణిజ్యం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లకు సంబంధించి ప్రస్తుత పరిస్థితులకు అనువుగా లేని పలు చట్టాల్లో మార్పులు తీసుకువచ్చేందుకు కృషి జరుగు తుందని వివరించారు. ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా వేగవంతమైన వాణి జ్యానికి చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అంతకుముందు వందన గుర్నాని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కేబినెట్ కార్యదర్శి నేతృత్వంలో 18 మంది కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్



జాతీయస్థాయిలో పనిచేస్తుందని తెలి పారు. అలాగే రాష్ట్రాల్లో చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ పనిచేస్తుందని వివరించారు. ఏపీలో సుమారు 23 రంగాల్లో మొదటిదశలో పలు కీలక అంశాల్లో ఇప్ప టికే చేపట్టిన సంస్కరణలు, తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై వివరించారు. ముఖ్యంగా సులభతర వాణిజ్యం, కంప్లెయెన్స్ రిడక్షన్‌కు సంబంధించిన పలు చట్టాలు, సబార్డినేట్ లెజిస్లేషన్స్, మాస్టర్ ప్లాన్లు, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లలో తగిన మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ మాట్లాడు తూ వికసిత్ ఏపీ 2047లో భాగంగా ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధన లక్ష్యంగా ప్రభుత్వం తగిన ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తుందని తెలిపారు. ఐదేళ్లలో 20 లక్ష ల ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పెద్దఎత్తున కృషిచేస్తున్నట్టు చెప్పారు. 2030 నాటికి ఎంఎస్‌ఎంఈ రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించడం ద్వారా ఒక కుటుం బం ఒక ఎంటర్‌ప్రెన్యూర్‌గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించా రు. మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ మాట్లాడుతూ పలు సంస్కరణలు తీసుకురావడంలో ఏపీ దేశంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 123 పట్టణ, స్థానిక సంస్థలుండగా వాటి పరిధిలో 21 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల ద్వారా భవన నిర్మాణ అనుమతులు జారీ చేయడం జరుగుతుందని తెలిపా రు. కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీప్రసాద్ మాట్లాడుతూ వివిధ లైసెన్సులు, ట్రేడ్ లైసెన్సులను ఆన్‌లైన్ విధానంలోనే జారీ చేస్తున్నట్టు చెప్పారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్ మాట్లాడు తూ గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్తి పన్నును ఆన్‌లైన్ విధానంలో వసూలు చేసేందుకు చర్యలు చేపట్టామని, ఇప్పటికే 80 లక్షల డిమాండ్లను డిజిటలైజ్ చేయడం జరిగిందని వివరించారు. ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా మాట్లాడుతూ వివిధ మద్యం దుకాణాల లైసెన్లు లాటరీ విధానంలో జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. బార్ లైసెన్సులను ఆన్‌లైన్‌లో జారీ చేస్తున్నట్టు వివరించారు. ఇంకా పలు శాఖల కార్య దర్శు లు వారి శాఖలకు సంబంధించి సులభతర వాణిజ్యం, కంప్లెయెన్స్ రిడక్షన్‌కు తీసుకుం టున్న చర్యలను వివరించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర్పీ సిసోడియా, ఎం.టికృష్ణబాబు, జి.సాయిప్రసాద్, ముఖ్యకార్యదర్శులు కుమార్‌విశ్వజి త్, కాంతిలాల్ దండే, కార్యదర్శులు ప్రతిభాదేవి, చీఫ్ కమిషనర్ స్టేట్ టాక్సెస్‌బాబు, సౌరవ్‌గౌర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ డైరెక్టర్ శ్వాతి మహంతి, డీపీఐఐటీ డిప్యూటీ సెక్రటరీ యశస్విముడ్ పాల్గొన్నారు.

# మండే ఎండల్లో ఏపీకి చల్లని కబురు



విశాఖపట్నం (చైతన్యరథం) : కృష్ణా జిల్లా ఉంగుటూరు, ఉయ్యూరు మండలాలు.. పార్వతీపురంమన్యం జిల్లా పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట, మక్కువ, కొమరాడ, గరుగుబిల్లి, జియమ్మవలస, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, పాలకొండ, సీతంపేట, వీరఘట్టం మండలాలు.. శ్రీకాకుళం జిల్లా బూర్జ, లక్ష్మీనరసుపేట, హీరామండలం, విజయనగరం జిల్లా బొబ్బిలి, వంగర మండలాల్లో తీవ్ర వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

**బుధవారం(మార్చి 12) వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు(180):** శ్రీకాకుళం జిల్లా-18, విజయనగరం-21,పార్వతీపురం మన్యం-3, అల్లూరి సీతారామరాజు-12, అనకాపల్లి-13, కాకినాడ-18, కోనసీమ-11, తూర్పుగోదావరి-19,పశ్చిమగోదావరి-4, ఏలూరు-16, కృష్ణా-10, గుంటూరు-14, బాపట్ల-3, పల్నాడు జిల్లాలోని 12 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపనున్నట్లు తెలిపారు. గురువారం 53 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 197 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో 39 డిగ్రీలు, పార్వతీపురంమన్యం జిల్లా కురుపాంలో 39, ఏలూరు జిల్లా రాజుపోతేపల్లిలో 38.7, నంద్యాల జిల్లా జూపాడు బంగ్లాలో 38.7, విజయనగరం జిల్లా నెలివాడలో 38.3 అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. మంగళవారం 37 మండలాల్లో వడగాల్పులు వీచయన్నారు. ఎండదెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలి. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.

**ఏపీలో పలు ప్రాంతాల్లో వానలు..**

తమిళనాడులోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం ఉదయం నుంచి తమిళనాడు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో జోరున వానలు పడుతున్నాయి. ఇప్పటికే చెన్నైతో పాటు 12 జిల్లాలకు వాతావరణ శాఖ అలెర్ట్ ప్రకటించింది. అటు ఏపీలోని పలు జిల్లాల్లోనూ మంగళవారం వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి బంగాళాఖాతంలో తమిళనాడు తీరానికి సమీపంలో అల్పపీడన ద్రోణి కేంద్రీకృతమై ఉందని.. దీని ప్రభావంతోనే తమిళనాడు, ఏపీలోని రాయలసీమలో పలు ప్రాంతాల్లో రెండు రోజుల పాటు తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ చెప్పింది.

# వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త యూనిఫారాలు



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త యూనిఫారాలు అందించనున్నారు. ఈ కొత్త యూనిఫార్మ్‌తో పాటు స్కూల్ బ్యాగ్, బెల్ట్ వంటి విద్యా సామగ్రిని కూడా ప్రభుత్వం ఉచితంగా అందించనుంది. విద్యార్థులకు మరింత గౌరవప్రదమైన రూపాన్ని అందించడానికి, విద్యా ప్రాముఖ్యతను మరింత పెంచడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ మంత్రి తెలిపారు. ఈ కొత్త యూనిఫార్మ్ నమూనాలను శాసనసభలో స్వయంగా ప్రదర్శించిన మంత్రి, విద్యార్థుల కోసం క్వాలిటీ ముడి సామాగ్రిని ఉపయోగించి వీటిని రూపొందించినట్లు వివరించారు. పాత విద్యా విధానంలో ఉన్న లోపాలను అధిగమించి, మరింత సమర్థవంతమైన పద్ధతిని అమలు చేయడమే లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల భుజాలపై పుస్తకాల భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పాఠశాలల్లో సెమిస్టర్ విధానం అమలులోకి రానుంది. విద్యార్థులు ఒకేసారి ఎక్కువ పుస్తకాలు మోసే అవసరం లేకుండా, ఒక్కో సెమిస్టర్‌కు అవసరమైన పుస్తకాలను మాత్రమే అందించనున్నారు. ముఖ్యంగా ఒకటో తరగతి విద్యార్థులకు ఒక్కో సెమిస్టర్‌కు కేవలం రెండు పుస్తకాలే ఉంటాయి. ఇది విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, వారికి పాఠాలను మెరుగ్గా అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ విధానం వల్ల విద్యార్థులకు క్రమశిక్షణ పెరుగుతుందని, మరింత ఆసక్తితో చదవగలుగుతారని విద్యా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రతీ శనివారం 'నో బ్యాగ్ డే'గా ప్రకటిస్తూ ప్రభుత్వం మరో వినూత్న నిర్ణయం తీసుకుంది. ఈ రోజు విద్యార్థులు స్కూల్ బ్యాగ్ తీసుకురావాల్సిన అవసరం లేదు. విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్, ప్రాజెక్ట్ వర్క్, సామాజిక కార్యకలాపాలపై ఆసక్తి కలిగించేలా పాఠశాలలు ఏర్పాట్లు చేయాలని సూచించబడింది. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలంటే ఉపాధ్యాయులు కూడా నవీన శిక్షణ పొందడం అత్యవసరం. అందుకే ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా శిక్షణా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. అంతేకాదు, వారిని ఇతర దేశాలకు పంపించి అక్కడి విద్యా విధానాలను అధ్యయనం చేసే అవకాశం కల్పించనున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మరిన్ని మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. పాఠశాలల్లో యాక్టివ్ లెర్నింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తూ, విద్యార్థుల మెరుగైన అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇకపై పాఠ్యపుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలు ఉండకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# అర్జీల పరిష్కారంలో ఆలస్యం చేయొద్దు : కలెక్టర్ స్వప్నిల్ దినకర్



శ్రీకాకుళం (చైతన్యరథం): అర్జీల పరిష్కారంలో ఆలస్యం చేయొద్దని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో ఆయన జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన వారి నుంచి 141 అర్జీలను స్వీకరించారు. క్షుణ్ణంగా పరిశీ లించి, అర్జీదారులు సంతృప్తి చెందేలా, అర్జీల ను పరిష్కరించాలని, కారణాలను వారికి తెలి యజేయాలన్నారు. తమ గ్రామంలోని చెరువు ఆక్రమణలు తొలగించాలని కిల్లిపాలెం గ్రామస్థులు కలె క్టర్‌ను కోరారు. కార్యక్రమంలో డీఆర్వో వెంకటేశ్వరరావు, ఉప కలెక్టర్ ప ద్మావతి, జడ్పీ సీఈవో శ్రీధర్‌రాజా, డీఆర్డీఏ పీడీ కిరణ్ కుమార్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పీ-4 విధానం అమలు చే యనున్నట్టు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. స్థానిక జడ్పీ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర విజన్-47 డాక్యుమెంట్‌లోని పది సూత్రాల్లో మొదటి సూత్రమైన సంపూర్ణ పేదరిక నిర్మూలన లక్ష్యంగా కార్యాచరణను రూపొందించినట్టు తెలిపారు. ఉగాది నుం చి ఈ కార్యక్రమం అమలు కానుందన్నారు. ఈ కార్యక్ర మంపై ప్రజల నుంచి సూచనలు, సలహాలను స్వీకరిం చడం జరుగుతుందని, దీనికి సంబంధించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లేదా సంబంధిత లింక్ ద్వారా ఈ నెల 25వ తేదీ లోగా తమ అభిప్రాయాలు/ సూచనలు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. చక్కని సూచనలు తెలిపిన వారికి ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ మేరకు అధికారులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప కలెక్టర్ పద్మావతి, డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో శ్రీధర్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన యాత్రల బస్సును జెండా ఊపి కలెక్టర్



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ వద్ద విజ్ఞాన యాత్రల బస్సును జెండా ఊపి కలెక్టర్ శ్యాం ప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. విజ్ఞాన యాత్రలతో విద్యార్థులకు క్షేత్రస్థాయి పరిజ్ఞానం పెరుగుతుందని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు తరగతి గది పరిజ్ఞానానికే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలోపల అంశాలు నేర్చుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అందులో భాగంగా విద్యార్థులు విజ్ఞాన యాత్రలకు బయలుదేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. విజ్ఞానం పంచే ప్రదేశాలను విద్యార్థులకు చూపించి క్షుణ్ణంగా అర్థమయ్యేలా గైడ్ టీచర్లు వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతి నాయుడు సమగ్ర శిక్ష ఏపీసీ తేజేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న మంత్రి సుభాష్



కోనసీమ (చైతన్యరథం): ఆలమూరు మండలం గుమ్మిలేరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళకు సాయం చేసి రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ మానవత్వాన్ని చాటుకున్నారు. రాయవరం మండలం వెదురుపాక గ్రామానికి చెందిన సూరిశెట్టి రేవతి, రామకృష్ణ దంపతులు బైక్‌పై వెళ్తుండగా ఆలమూరు మండలం గుమ్మిలేరు వద్ద ప్రమాదం జరిగి రేవతి తీవ్రంగా గాయపడింది. అదే సమయంలో అసెంబ్లీ సమావేశాలకు రామచంద్రపురం నుంచి అమరావతి వెళ్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆగారు. మహిళను తక్షణం తన వాహనంలో మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యసాయం అందించారు. అక్కడ ఉన్న వైద్యులతో సంప్రదించి మెరుగైన వైద్యసాయం అందించాలని ఆదేశించారు. అనంతరం ఆయన అమరావతికి తరలివెళ్లారు.

# అమెరికాలో ఘనంగా జరిగిన త్రిమూర్తి సంగీత ఉత్సవం




అమెరికా (చైతన్యరథం): తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో అమెరికాలోని న్యూజెర్సీలో నిర్వహించిన త్రిమూర్తి సంగీత ఉత్సవం అందరినీ అలరించింది. కర్ణాటక సంగీతంలో అత్యంత ప్రతిభావంతులు, వాగ్గేయకారులైన శ్రీముత్తు స్వామి దీక్షితులు, శ్యామా శాస్త్రి, త్యాగరాజులకు గాననీరాజనంతో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలుగు కళా సమితి అధ్యక్షులు మధు అన్నా మాట్లాడుతూ... శాస్త్రీయ సంగీత పోషణ, ప్రోత్సాహం ప్రతిబింబించేలా తెలుగు కళా సమితి నిర్వహించిన త్రిమూర్తి సంగీత ఉత్సవం అందరినీ ఆనంద డోలికలలో ముంచెత్తిందన్నారు. తెలుగు భాషకు ప్రాముఖ్యాన్ని ఇస్తూ, సంగీతానికి గౌరవాన్నిచ్చే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగం అని అన్నారు. న్యూజెర్సీ, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సంగీత విద్వాంసులు, విద్యార్థులు ముగ్గురు వాగ్గేయకారులకు, వాతాపి గణపతిం భజే, జగదానందకారకా, సాధించెనే ఓ మనసా, ఎందరో మహానుభావులు, బైరవిలో అంబాకామాక్షి కృతులను భక్తితో గానం చేసి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. సుమారు 20 సంగీత కళాశాలల గురువులు తాము, తమ విద్యార్థులతో వాగ్గేయకారుల రచనలను శృతి, లయలతో గానం చేశారు. ఈ కార్యక్రమానికి చేయూతనందించిన హెల్ప్ ఫౌండేషన్ న్యూ జెర్సీ వారిని, సంగీత విద్వాంసులను తెలుగు కళా సమితి కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. సత్య, ప్రసాద్, వాణి, అరుంధతి, లత, వరలక్ష్మి, లోకేందర్, శేషగిరి టీఎఫ్ఏఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

# క్రీడా రంగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

రామచంద్రపురం (చైతన్యరథం): క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవచ్చని, విద్యతోపాటు క్రీడలకు కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తున్నదని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురం నుంచి అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన పేద కుటుంబానికి చెందిన వడ్డాది నళినికు "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా కిక్ బాక్సింగ్ పోటీలకు సంబంధించిన ఫీజులో 20 శాతం నిధులును ఆర్థిక సహాయంగా సత్యం గారు అందించారు. అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు సన్నద్ధమవుతున్న నళిని రామచంద్రపురంతో పాటు, రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆశీస్సులు అందజేశారు. విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించడంతోపాటు, క్రీడలకు సమయం కేటాయించాలని తద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఒత్తిడిను దూరం చేయవచ్చని ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం అన్నారు.



# ముగిసిన మధ్యంతర బెయిల్ గడువు... జైలుకు రాని బోరుగడ్డ



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్‌కుమార్ మధ్యంతర బెయిల్ గడువు మంగళవారం సాయంత్రంతో ముగిసింది. కానీ గడువు సమయానికి లొంగిపోయేందుకు ఆయన జైలుకు మాత్రం రాలేదు. దీంతో జైలు అధికారులు హైకోర్టుకు సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత తూర్పుగోదావరి జిల్లా ఎస్పీకి కూడా అధికారులు సమాచారం ఇచ్చారు. బెయిల్ పొందే సమయంలో బోరుగడ్డకు పూచీకత్తుగా ఉన్న వారి వివరాలను జైలు అధికారులు పోలీసులకు సమర్పించారు. బోరుగడ్డ రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో లొంగిపోతాడా లేదా అన్నదానిపై గత కొన్ని రోజులుగా ఉత్కంఠ నెలకొంది. అనిల్ తన తల్లికి చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స అందించాలని గుంటూరులోని లలితా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత డాక్టర్ పీవీ రాఘవశర్మ సిఫార్సు చేసినట్లు నకిలీ మెడికల్ సర్టిఫికెట్ కోర్టులో సమర్పించి ఈ నెల 1న మధ్యంతర బెయిల్ గడువును పొడిగించుకున్న విషయం పోలీసుల పరిశీలనలో వెల్లడైన సంగతి తెలిసిందే. కానీ బోరుగడ్డకు ఎలాంటి మెడికల్ సర్టిఫికెట్ ఇవ్వలేదని డాక్టర్ రాఘవశర్మ పోలీసులకు చెప్పారు.

మరో చీటింగ్, ఫోర్జరీ కేసు నమోదు:

తప్పుడు మెడికల్ సర్టిఫికెట్‌తో బెయిలు గడువు పొడిగించుకున్న విషయాన్ని పోలీసులు ఇప్పటికే ప్రభుత్వ న్యాయవాదికి తెలియజేసి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మోసంపై హైకోర్టు సీరియస్ అయ్యే అవకాశం ఉందని, కేసు నమోదుకు కూడా ఆదేశించవచ్చని భావిస్తున్నారు. మరోవైపు తమ ఆసుపత్రి పేరుతో లెటర్‌హెడ్ సృష్టించినందుకు ఆసుపత్రి యాజమాన్యం అతనిపై ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. అదే జరిగితే బోరుగడ్డపై గుంటూరులో మరో చీటింగ్, ఫోర్జరీ కేసు నమోదు అవుతుంది. అనిల్ జైలుకు రాకపోవడంతో హైకోర్టు ఇచ్చే ఆదేశాల అమలుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారు.

# పారిశుధ్య పనులు చిత్తశుద్ధితో చేయాలి



రంగంపేట (చైతన్యరథం): మండలంలో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి వి.శాంతామణి అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా డీఎల్‌పీవో ఎం.నాగమణితో కలిసి ఆమె మండలంలోని ఎస్టీ రాజాపురం, ఈలకొలను, జి.దొంతమూరు గ్రామాల్లో పర్యటించారు. ప్రజల వద్దకు వెళ్లి పారిశుధ్య సిబ్బంది ఇంటింటా చెత్త సేకరణ సేవలను పరిశీలించారు. గ్రామాల్లో నేరుగా మహిళలతో మాట్లాడి తడిచెత్త, పొడిచెత్త పట్ల ఉన్న అవగాహనను అంచనా వేశా రు. సేకరించిన తడి చెత్తను వెంటనే సంపద తయారీ కేంద్రానికి తీసుకెళ్లి వర్మీ కంపోస్ట్ త యారు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనిచేస్తుందా? రోజు విడిచి రోజు ఇళ్ల వద్ద చెత్త సేకరణ జరుగుతుందా? తడి, పొడి చెత్తపై అవగాహన ఉందా? అని ప్ర శ్నించారు. చెత్త సేకరణను శాస్త్రీయ పద్ధతిలో చేయడం, సంపద సృష్టి కేంద్రంలో వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయడం ద్వారా పంచాయతీలకు ఆదాయం రావడమే కాకుండా ప్ర జల ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. కార్యదర్శులు పారిశు ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కార్యదర్శుల పనితీరును విస్తరణాధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, మండలంలోని ప్రతి సంపద సృష్టి కేంద్రాల్లో వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని ఆదేశించారు. పనితీరు మార్చుకోని కార్యదర్శులపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

# ఉభయగోదావరి జిల్లాల్లో ఊబకాయం పెరుగుతోంది



ఉరుకులు, పరుగుల జీవితంలో ఎన్నో ఒత్తిళ్లు నియంత్రణ లేని ఆహారపు అలవాట్లు ఆరోగ్యానికి ముప్పుగా మారాయి. వయసుతో భేదం లేకుండా ఊబకాయం బారినపడే వారి సంఖ్య రోజురోజుకి పెరుగుతోంది. అనేక అనారోగ్యాలకు ఇదే కారణమని పలు అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. తాజాగా పీఎం నరేంద్ర మోదీ ఊబకాయంపై పోరాడాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకుకు చెందిన పదేళ్ల ప్రవీణ్‌కుమార్ బరువు పెరిగి నడవాలన్నా, పరుగెత్తాలన్నా ఆయాస పడుతున్నాడు. డాక్టర్‌ని సంప్రదిస్తే జంక్‌ఫుడ్ తినడం, ఆటలకు సమయం కేటాయించకపోవడంతో ఈ పరిస్థితి ఎదురైందని తెలియజేశారు. దీంతో ప్రవీణ్ తల్లిదండ్రులు అతని ఆహారం, వ్యాయామంపై దృష్టి పెట్టారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం నిర్వహించిన ఆరోగ్య పరీక్షల్లో 30 మంది పిల్లలున్న ప్రతి తరగతిలోనూ ఇద్దరు నుంచి నలుగురు అధిక బరువు, ఊబకాయ సమస్యతో కనిపిస్తున్నట్లు వైద్యులు గుర్తించారు. మారిన జీవనశైలితో పాటు ఆహార అలవాట్లు మారడంతో అనేక మంది ఊబకాయులుగా మారుతున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం దేశంలో 22.9 % పురుషులు, 24 % స్త్రీలు ఊబకాయంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఉభయ గోదావరి జిల్లాల్లో 15 నుంచి 49 సంవత్సరాల వయసున్న వారిలో 2016లో 30% మంది నిర్ణీత బరువు కన్నా ఎక్కువ ఉంటే 2020 నాటికి 40%కి పెరిగింది. 2023 నాటికి మరో 2% పెరిగినట్లు అధికారులు తెలియజేస్తున్నారు. 17 ఏళ్ల లోపు వయసున్న వారిలో సుమారు 32 వేల మంది దాకా ఊబకాయంతో ఇబ్బంది పడుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# హంద్రీనీవా రాయలసీమకు జీవనాడి

- బడ్జెట్లో అత్యధికంగా రూ.3040 కోట్లు కేటాయింపు
- ఈ ఏడాది జూన్ కల్లా నీరు ఇవ్వాలని కృత నిశ్చయం



అమరావతి (చైతన్యరథం): 700 కిలోమీటర్లు పొడవు, దాదాపు 70కు పైగా లిఫ్టులతో, రాయలసీమలోని కర్నూలు అనంతపూర్, కడప, చిత్తూరు ఉమ్మడి జిల్లాలకు సాగు, తాగు నీరు అందించే బృహత్తర హంద్రీనీవా ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృత నిశ్చయంతో ఉన్నారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు అన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, హంద్రీనీవా రెండో దశ పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్లు అప్పగించి పనులు వేగవంతం చేశామని తెలిపారు. ఆ పనులన్నీ పురోగతిలో ఉన్నాయి. వచ్చే జూన్ కల్లా పూర్తి చేసి నీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 3850 క్యూసెక్కులు ఉంటే, మాల్యాల పంప్ హౌస్ నుండి జీడిపల్లి పంప్ హౌస్ దగ్గరకు కేవలం 1200 క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తోందని, అదే ప్రధాన కాలువ లైనింగ్, విస్తరణ పనులు పూర్తైతే ప్రస్తుతం ఉన్న దానికి రెట్టింపుగా 2200 క్యూసెక్కుల నీరు జీడిపల్లి రిజర్వాయర్ కు చేరుకుంటుందని స్పష్టం చేశారు. హంద్రీనీవా కాలువల లైనింగ్ పనులకు సంబంధించి కొంత మంది కావాలని, లేనిపోని అపోహలు కల్పిస్తూ, దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రగతినిరోధకుల మాటలు పట్టించుకోవద్దని రాయలసీమ రైతాంగానికి హితువుపలికారు. హంద్రీనీవా ప్రధాన కాలువకు ఆనుకుని ఉన్న అన్ని నియోజకవర్గాల్లో చెరువులు, ఉపకాల్వల ద్వారా కృష్ణాజలాలతో నింపుతామని, తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని వివరించారు. పేరూరు బ్రాంచ్ కెనాల్ పనులు కూడా హంద్రీనీవా ప్రధాన కాలువ పనులకు అనుసంధానం చేసి పూర్తి చేస్తామని చెప్పారు. రాయలసీమ ప్రాంతంలోని చివరి ఎకరం వరకు సాగు నీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టు పనులపై పలు మార్లు సమీక్షలు నిర్వహించి, వెంటనే పనులు మొదలుపెట్టేలా, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈబడ్జెట్ లో రాష్ట్రంలోని మిగతా ప్రాజెక్టులకంటే, అత్యధికంగా 3040 కోట్ల రూపాయాల నిధులు కేటాయించి ఈ ప్రాంతం అభివృద్ధిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు. 2019-24 గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హంద్రీనీవా పనుల కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని పరిస్థితి ఉందని, కనీసం కరెంటు ఛార్జీలు కూడా చెల్లించలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికే హంద్రీనీవా ప్రాజెక్టు రెండో దశ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వచ్చే సీజన్ నాటికి పనులు పూర్తి చేసే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయని వివరించారు.

# యువతను నాశనం చేసి ఇప్పుడు నిరసనలా?

- జగన్ తీరుపై ఎమ్మెల్యే నెహ్రూ అసహనం



కాకినాడ (చైతన్యరథం): వైసీపీ సాగించిన అరాచక పాలనకు రాష్ట్రంలోని యువత చరమగీతం పాడి జగన్ ప్రభుత్వానికి ప్రతిపక్ష హోదా పాత్ర లేకుండా చేశారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) అన్నారు. జగన్ దుష్ట పాలనకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పనిచేసి ఎన్డీయే కూటమి పార్టీల అభ్యర్థులకి అత్యధిక మెజార్టీలు ఇచ్చారని నెహ్రూ చెప్పారు. ఈనెల 12వ తేదీన జగన్ చేపట్టబోయే ఫీజు పోరుపై నిరసన చేసే హక్కు లేదన్నారు. మంగళవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో నెహ్రూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఎన్డీయే ప్రభుత్వం చేయటం లేదని నిరసిస్తూ దానిపై జగన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా 12వ తేదీన చేపట్టబోయే నిరసనపై ఆయన అభ్యంతర వ్యక్తం చేశారు. సీఎంగా పాలించిన ఐదేళ్లలో అరాచక పాలన సాగించాలని ఫీజు రీయింబర్స్మెంట్లు ఆయా విద్యా సంస్థలకు 4270 కోట్లు అప్పు ఉంచారని దానిని తమ ఎన్డీఏ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత 700 కోట్ల రూపాయలు విడుదల చేసి విద్యార్థుల సంక్షేమానికి పెద్ద పేట వేసిందన్నారు. అలాగే 16వేలకు పైగా డీఎస్సీ పోస్టులను విడుదల చేసామని చెప్పారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమాన్ని మాత్రం కొనసాగిస్తామని చెప్పారు. జగన్ హయాంలో యువతకు ఏం చేశారో చెప్పాలని ధర్నా పిలుపునిస్తే గృహనిర్బంధాలు చేయడంతో పాటు జైల్లో పెట్టేవారన్నారు. ప్రతిపక్ష పాత్ర ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం సరికాదని గతంలో అసెంబ్లీలో బోడేపూడి వెంకటేశ్వరరావు, చంద్ర రాజేశ్వరరావు, పి జనార్ధన్ రెడ్డి వాళ్లు సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. దుష్ట పాలనకు సమాధి కట్టిన జగన్ మారకపోవడం అవివేకతనానికి నిదర్శనమని చెప్పారు. 2014 ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం 16లక్షల మందికి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తే 2019లోని వైసీపీ ప్రభుత్వంలో కేవలం 9 లక్షల మందికి ఫీజురియంబర్సమెంట్ ఇచ్చారని నెహ్రూ చెప్పారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన జగన్ ఒక్క జాబ్ కేలండర్ కూడా విడుదల చేయకుండా యువతను మోసం చేశారన్నారు. అన్ని సంక్షేమ పథకాలు టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో అమలు చేస్తామని నెహ్రూ చెప్పారు.

## మహిళలు ఎంటర్ ప్రెన్యూర్స్‌గా ముందడుగు వేయాలి



తిరువూరు (చైతన్యరథం): స్వయం ఉపాధి రంగంలో మహిళలతో పాటు, యువతి, యువకులు ముందడుగు వేసి ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా రాణించేందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్ని విధాలుగా సహకరం అందజేస్తున్నారని ఎన్టీఆర్ జిల్లా ఎమ్.ఎస్.ఎమ్.ఈ కో-ఆర్డినేటర్ మాదిగాని గురునాథం అన్నారు. ప్రతి కుటుంబంలో ఒకరు ఎంటర్ ప్రెన్యూర్‌గా తయారై ఆర్థిక స్వాలంబన సాధించాలనే లక్ష్యంతో ఎంపీ కేశినేని శివనాథ్ పనిచేస్తున్నారని అన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం ద్వారా అందించే ఎమ్.ఎస్.ఎమ్.ఈ రుణాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు ఎమ్.ఎస్.ఎమ్.ఈ రుణాలపై ఎన్టీఆర్ జిల్లా ఎమ్.ఎస్.ఎమ్.ఈ కో-ఆర్డినేటర్ మాదిగాని గురునాథం, ఎన్టీఆర్ జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి మాదల హరిచరణ్ కిట్టు మంగళవారం తిరువూరు పట్టణంలోని 4వ, 5వ, 6వ, 7వ, 8వ, 19వ, 20వ వార్డుల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగాని గురునాథం, మాదల హరిచరణ్ కిట్టు మాట్లాడుతూ... ఎమ్.ఎస్.ఎమ్.ఈ రుణాల ద్వారా స్వయం ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు లక్ష రూపాయల నుంచి యాభై లక్షల రూపాయల వరకు సబ్సిడీతో కూడిన లోన్ వస్తుందని తెలిపారు. అలాగే ప్రత్యేకంగా మహిళలకు 45 శాతం సబ్సిడీ వుంటుందని వివరించారు.

ఎం.ఎస్.ఎం.ఈ లోన్లుపై చిన్న, మధ్య తరహా పరిశ్రమలు చేపట్టవలసిన విధి విధానాలను వాటిపై ప్రభుత్వం, బ్యాంకులు కలిగిస్తున్న ప్రోత్సాహకాలను తద్వారా చేకూరే సబ్సిడీలను పూర్తిగా వివరించారు. మహిళలతో పాటు యువత ప్రతి ఒక్కరూ ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఎంటర్ ప్రెన్యూర్‌గా ఎదగాలని పిలుపునిచ్చారు. ఎమ్.ఎస్.ఎమ్.ఈ లోన్స్‌కి ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో వివరించి చెప్పటంతో పాటు, ప్రజలు లోన్ కోసం దరఖాస్తు చేసుకునే దగ్గర నుంచి పారిశ్రామికవేత్తలుగా మారటానికి కలెక్టర్ ద్వారా బ్యాంకర్స్‌తో మాట్లాడి బ్యాంక్ నుంచి లోన్స్ అందుకునే వరకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపి కేశినేని శివనాథ్ ఈ నియోజకవర్గం నుంచి 15 వేల మందిని పారిశ్రామికవేత్తలు తయారు చేయాలనే ధృడ సంకల్పంతో ఉన్నారని అన్నారు.

## జగన్ పోరుబాటకు పిలుపునివ్వడం విడ్డూరం



అమరావతి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ పాలనలో విద్యార్థులకు రూ.6 వేల కోట్లు బకాయి పెట్టిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుంది. జగన్ తన ఐదేళ్ల పరిపాలన కాలంలో ఫీజు రియంబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయలు సకాలంలో చెల్లించకుండా.. గత వైసీపీ 5 ఏళ్ల పరిపాలన కాలంలో గుర్తుకురాని బకాయిలు ఇప్పుడు గుర్తుకు వచ్చి పోరుబాటకు పిలుపునివ్వటం విడ్డూరంగా ఉందని అన్నారు. టీడీపీ హయంలో విద్యార్థుల ఫీజులు నేరుగా కాలేజీల యజమాన్యాలకే చెల్లించారు. జగన్‌రెడ్డి మాత్రం తల్లి ఖాతాలో జమ చేస్తామని చెప్పి సకాలంలో ఫీజులు చెల్లించకుండా దగా చేశారని.. దాని ఫలితంగా కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను వేధించాయని పేర్కొన్నారు. 2014-2019 కాలంలో ఏటా 16 లక్షల మందికి ఫీజు రియంబర్స్‌మెంట్ ఇస్తే... జగన్ కేవలం 9 లక్షల మందికి విడుదల వారీగా ఇచ్చారు. ఫీజురీయంబర్స్‌మెంట్ రూ.2,832 కోట్లు, వసతి దీవెన 989 కోట్లు,పీజీ ఫీజు 450 కోట్లు బకాయి పెట్టిన విద్యార్థుల ద్రోహి జగన్‌రెడ్డి. కూటమి ప్రభుత్వం విద్యార్థుల పక్షపాతి వారి అభివృద్ధి కోసం గత వైసీపీ ప్రభుత్వం జగన్ పెట్టిన ఫీజురియంబర్స్మెంట్ బకాయిలను చంద్రబాబునాయుడు ప్రభుత్వం చెల్లించిందన్నారు. గత ఐదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్‌రెడ్డి లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. వైసీపీ నేతలకు దమ్ము ధైర్యం ఉంటే మాజీ సీఎం జగన్‌రెడ్డి ఇంటి ముందు పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని యం.దారునాయక్ టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు మండిపడ్డారు.

## అంగన్వాడీల అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం : పొదిలి లలిత

గన్నవరం (చైతన్యరథం): అంగన్వాడీల సంక్షేమం అభివృద్ధియే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని గతంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అంగన్వాడీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మచిలీపట్నం పార్లమెంటరీ అంగన్వాడీ ద్వాక్రా అధ్యక్షురాలు పొదిలి లలిత అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలలోనే అంగనవాడి సిబ్బంది పోరుబాట పట్టనున్నారని సాక్షి పేపర్లో వచ్చిన కల్పిత కథనానికి స్పందించి నిజ నిజాలు తెలుసుకుని వాస్తవాలు రాయాలన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్టంలోని సుమారు లక్షా పదిహేనువేల మంది అంగన్వాడీల యొక్క మనోభావాలను పరిగణలోనికి తీసుకొని గ్రాట్యుటీ అమలుచేసి 62 సం.లు వయోపరిమితిని పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అంగన్వాడీలను జగన్ పచ్చి మోసం చేశారని మండిపడ్డారు.

## మహిళలను దగా చేసిన జగన్‌రెడ్డి : జీవీ ఆంజనేయులు

### • మహిళా సాధికారతకు పెద్దపీట వేసిన టీడీపీ



వినుకొండ (చైతన్యరథం): మహిళలకు అనేక సంక్షేమ పథకాలు ఇస్తామని నమ్మించి జగన్‌రెడ్డి మాట తప్పి గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో మహిళలను దగా చేసాడని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యుడు జీవీ ఆంజనేయులు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నాడు ఉచితంగా ఇల్లు ఇస్తామని ఓటియస్ పేరుతో ఒక్కో మహిళనుండి 10వేల నుండి 30వేలు వసూలు చేయడం, టిడ్కో ఇల్లు ఇవ్వకపోవడం, సెంటు పట్టా పేరుతో మహిళలను అప్పులపాలు చేసారని ఆయన ఎద్దేవ చేసారు. నాడు చంద్రబాబు పాలనలో అంగన్ వాడీలకు జీతాలు 6300కు పెంచారని, జగన్ పాలనలో జీతాలు పెంచాలని ప్రశ్నించిన అంగన్‌వాడీలపై దాడులు చేయించి అరాచాకానికి పాల్పడ్డారన్నారు. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీని 5లక్షల వరకు అమలు చేస్తే, 10లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి 3లక్షలకు కుదించి మహిళలకు అన్యాయం చేసారన్నారు. 10వేల కోట్లు పొదుపు సొమ్ము, 2100కోట్లు అభయ హస్తం నిధులు దోచేసిన జగన్‌రెడ్డి డ్వాక్రా వ్యవస్థ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. పెళ్ళి కానుక, బడికొస్తా సైకిళ్ళ పంపిణీ రద్దు చేయడం, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్, ఫ్రీడర్ అంబులెన్స్‌లు దూరం చేయడం, గిరిజన గర్భినీల వసతి గృహాలను నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. దిశ పేరుతో డ్రామా తప్ప ఆడబిడ్డలకు జగన్ పాలనలో రక్షణ లేదని, వైసీపీ పాలనలో 30,196మంది మహిళలు, చిన్నారులు మిస్ అవ్వడం దుర్మార్గాం అన్నారు. తల్లికి చెల్లికి న్యాయం చేయలేని జగన్‌రెడ్డి రాష్ట్రంలోని మహిళలని అక్క చెల్లి అనే అర్హత ఎక్కడదని ప్రశ్నించారు. టీడీపీ ఆవిర్భావం నుండి రాష్ట్రంలో మహిళ సాధికారతకు పెద్దపీట వేస్తూ వచ్చిందని, ఆస్తిలో సమానా హక్కు, డ్వాక్రా సంఘాల ఏర్పాటు, మహిళల పేరుపై ఇళ్ళపట్టాలు, ఇంటినిర్మాణం వంటి ఎన్నో పథకాలు టీడీపీ తీసుకొచ్చిందన్నారు. మహిళా సంక్షేమానికి 2025-26బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమానకి 4332కోట్లు కేటాయించి ఆదుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యం చేసిన డ్వాక్రా సంఘాలకు కూటమి ప్రభుత్వం పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తుందని, సున్నా వడ్డీ రుణాల పరిమితిని 5లక్షలకు పెంచిదన్నారు. యస్.సి, యస్.టి మహిళల జీవనోపాది మెరుగుకు 50వేల నుండి 5లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇవ్వనుందని, వడ్డీరాయితీ రుణాలను త్వరలో 10లక్షలకు పెంచనుందని, అంగన్‌వాడీలు, ఆషావర్కర్లు ఎన్నాళ్లకుగానో ఎదురు చూస్తున్న గ్రాడ్యూటి చెల్లింపుకు శ్రీకారం చుట్టి మహిళలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి ఆదుకుంటుందని ఆయన స్పష్టం చేసారు.

## గుంటూరు అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని కీలక నిర్ణయం

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ప్రాంతానికి 100 ఎలక్ట్రానిక్ బస్సులు సాంక్షన్ అయ్యాయని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. పీపీపీ పద్ధతిలో ఈ బస్సులు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. గుంటూరులో అధికారులతో కలసి ఆర్టీసీ బస్టాండ్‌ను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నజీర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. ఎలక్ట్రానిక్ బస్సులు రావాలంటే 5 ఎకరాల్లో మౌలిక సదుపాయాలు కావాలని అన్నారు. 22 ఎకరాల్లో ఆర్టీసీ బస్టాండ్ విస్తరించి ఉందని వివరించారు. 15 ఎకరాలు బస్టాండ్ సమీపాన్ని ఆధునికీకరణ చేస్తామని అన్నారు.

మిగతా 5 ఎకరాలు ఎలక్ట్రానిక్ బస్సుల కోసం ఉపయోగిస్తామని తెలిపారు. బస్టాండ్‌లో ఉన్న బస్సు గ్యారేజ్‌ని వేరే చోటుకు మార్చే ఆలోచన ఉందని చెప్పారు. బస్ స్టేషన్‌కు పేదవారు ఎక్కువగా వస్తారని అన్నారు. అలాంటి వారికి ఆధునికీకరణతో బస్టాండ్ ఉండేలా చేస్తామని చెప్పారు. బస్టాండ్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి సౌకర్యాలు అందించేలా అధికారులు పని చేయాలని పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు.

## నేడు సీఐడీ విచారణ ముందుకు విజయసాయిరెడ్డి

గుంటూరు (చైతన్యరథం): మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి మంగళగిరి సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 12న విచారణకు రావాలని ఆదేశించారు. కాకినాడ పోర్టు వాటాల బదిలీ కేసు విజయసాయిరెడ్డిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. తన నుంచి అక్రమంగా పోర్టు వాటాలను బదిలీ చేయించుకున్నారని విజయసాయిరెడ్డిపై కేవీ రావు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణకు రావాలంటూ సీఐడీ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11 గంటల కల్లా మంగళగిరి సీఐడీ కార్యాలయం వద్ద విచారణకు హాజరుకావాలంటూ ఆదేశించారు. కాగా, కేవీరావు ఫిర్యాదు మేరకు పోర్టు వాటాల అక్రమ బదిలీపై సాయిరెడ్డితోపాటు మొత్తం ఐదుగురిపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఏ-1 విక్రాంత్ రెడ్డి,ఏ-2 విజయసాయిరెడ్డి, ఏ-3 శరత్ చంద్రారెడ్డి, ఏ-4 శ్రీధర్, ఏ-5గా అరబిందో రియాల్టీ ఇన్ఫ్రా ఉన్నారు. మరోవైపు ఇదే కేసులో ఈడీ ఎదుట విచారణకు సైతం సాయిరెడ్డి హాజరయ్యారు. తాజాగా ఇచ్చిన నోటీసుల్లో 506, 384, 420, 109, 467, 120(బి) రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్లను సీఐడీ అధికారులు ప్రస్తావించారు. మాజీ ఎంపీ సాయిరెడ్డికి సీఐడీ ఎస్పీ నోటీసులు అందించినట్లు తెలుస్తోంది.

## వైసీపీ ముఠా జగన్‌రెడ్డి ఇంటి ముందు ధర్నాలు చేయాలి




గుంటూరు (చైతన్యరథం): వైసీపీ ముఠా జగన్‌రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని గుంటూరు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ వ్యాఖ్యానించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.2,832కోట్లు, వసతి దీవెన బకాయిలు రూ.989 కోట్లు, పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.450 కోట్లు బకాయిల పెట్టి, బెంగళూరు ప్యాలస్‌లో కూర్చొని నీచ రాజకీయాలు నడుపుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం 9 నెలల వ్యవధిలోనే 6.5 లక్షల కోట్ల పెట్టుబడులను ఆంధ్ర రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పెట్టుబడులు వల్ల దాదాపు నాలుగు లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించనున్నాయని అన్నారు. వైసీపీ హయాంలో యూట్యూబర్లతో ఫేక్ ఎంవోయూలు కుదుర్చుకుని యువతను మోసం చేశారని అన్నారు. పెట్టుబడుల కోసం దావోస్ సదస్సుకి వెళ్లకుండా గుడ్డ కథలు చెబుతూ రాష్ట్ర పరువు తీశారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని, విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను మోసం చేశారని అన్నారు. తన తండ్రి తీసుకొచ్చిన ఫీజురీయంబర్స్‌మెంట్ పథకాన్ని జగన్ రద్దు చేశాడని, విద్యార్థుల స్కాలర్ షిప్ ను రద్దు చేసి విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో విద్యార్థులను మోసం చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే బకాయిలు ఎందుకు పెట్టాల్సి వచ్చిందో చెప్పాలని వైసీపీ సైకోలు జగన్‌ను నిలదీయాలన్నారు. పోరుబాట కార్యక్రమం తాడేపల్లిలోని సైకో ప్యాలస్ ముందు చేయాలన్నారు. జీవో నెంబర్ 77 తీసుకొచ్చిన జగనే... ఇప్పుడు అదే జీవోను రద్దు చేయాలనడం దారుణమని వంశీకృష్ణ మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విద్యార్థి నాయకులు రాయపాటి అమృతరావు, కుంచకర్ల ధర్మతేజ, మహేంద్ర, ప్రశాంత్, నాగార్జున, వంశీ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో ముస్లీం బతుకులు దుర్భరం

**- అసెంబ్లీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల**



శ్రీకాళహస్తి, (చైతన్యరథం): గత ప్రభుత్వ పాలనలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ముస్లిం మైనార్టీల మసీదులు, దర్గాలు, ఈద్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలలో సభాపతి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ముస్లిం సోదరులు అధికంగా ఉన్నారని, గడిచిన ఐదు సంవత్సరాలలో అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది నిర్వహణ ఖర్చుల కింద కొంత మొత్తాన్ని మసీదులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రీకాళహస్తిలో మసీదులు 22, దర్గాలు 10, షాదీఖానాలు 4, ఈద్గాలు, బరియల్ గ్రౌండ్స్ 6 (కబరస్థాన్)ఉన్నాయని, గత ప్రభుత్వ పాలనలో ఇవి ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో నమాజ్ చేసుకునేందుకు సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దర్గాలు, షాదీఖానాలు, ఈద్గాలు, బరియల్ గ్రౌండ్స్‌లో సౌకర్యాలు లేక ముస్లిం సోదరులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. వాటిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముస్లిం సోదరుల తరపున శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కోరారు.

# టీడీపీతోనే మహిళలకు మంచి రోజులు

చిత్తూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మహిళల పక్షపాతి అని చిత్తూరు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్ లో జిల్లా అధ్యక్షుడు రాజన్, రాష్ట్ర అధికార ప్రతినిధులు వెంకిటీల సురేంద్ర కుమార్, సప్తగిరిప్రసాద్ పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ దేశంలోనే మొట్టమొదటగా కుటుంబ ఆస్తులలో సమాన హక్కు కల్పించారన్నారు. స్థానిక సంస్థలు, విద్యాసంస్థల్లో, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్ ప్రవేశపెట్టారన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారిలో చైతన్యం , ఆత్మ స్థైర్యం కల్పించారన్నారు. మహిళలను రాజకీయంగా , ఆర్థికంగా , సామాజికంగా ముందుకు తీసుకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిరకాలం గుర్తుండి పోతారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి మహిళల ఆర్థిక స్వాలంబన కోసం అనేక కార్యక్రమాలకు, పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు.



# ప్రభుత్వ విద్యను పటిష్టం చేయండి

- **మన బడి, మన భవిష్యత్తు ప్రదాత లోకేష్‌కు ధన్యవాదాలు**
- **జీవో నెంబర్ 117 రదుతో పాఠశాల విద్యకు ఊపిరి**
- **శాసనసభలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**



కోవూరు, (చైతన్యరథం): మన బడి – మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి ధన్యవాదాలు తెలియచేశారు. మంగళవారం ఆమె శాసనసభలో క్షేత్ర స్థాయిలో విద్యారంగ సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పునాది బాగుంటే భవనం పటిష్టంగా ఉంటుందని, బడులు బాగుంటే విద్యార్థుల భవిష్యత్ బాగుంటుందని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే నాణ్యమైన విద్యా బోధన అందిస్తే విద్యార్థుల భవిష్యత్తు బావుంటుందన్నారు. విద్యారంగంలో విన్నూత్న సంస్కరణలు అమలు చేస్తూ ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజాసేవ చేయడానికే అని చేతల్లో చూపుతున్న మంత్రి నారా లోకేషను ఆమె అభినందించారు. విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులను ఒకే వేదికపై తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రభుత్వ విద్యా రంగాన్ని మంత్రి లోకేష్ గారు బలోపేతం చేస్తున్నారని కొనియాడారు. జీవో నెంబర్ 117 రద్దుతో పాఠశాల విద్యకు ఊపిరి పోశారన్నారు. మనబడి మన భవిషత్తు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాల నిర్మాణ పనులు త్వరతగతిని పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు. పాఠశాల స్థాయిలో నాణ్యమైన విద్య అందించడంపై మహారాష్ట్రలో మజి శిక్వాన్, ఢిల్లీలో 'శిక్షా జాగృత అభియాన్' అనే కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్న తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఉపాధ్యాయులకు అధునాతన టెక్నాలజీపై శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలనిసూచించారు. 2027 నాటికి మా నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠాశాలలో విద్యుత్ సౌకర్యం, సురక్షిత తాగునీరు అందించడంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కుప్పంలో మెగా జాబ్ మేళా

- **700 మందికి పైగా ఉద్యోగార్థులు హాజరు**
- **ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం**

కుప్పం, (చైతన్యరథం): నైపుణ్య అంతరాన్ని తగ్గించడం, యువత ఉపాధి సామర్థ్యాన్ని పెంచడంలో ఒక ముఖ్యమైన అడుగుగా, ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సహకారంతో, మంగళవారం కుప్పంలో మొట్టమొదటి మెగా జాబ్ మేళా జరిగింది. యువ ఉద్యోగార్థులకు అర్థవంతమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం, వివిధ పరిశ్రమలలో వారికి కెరీర్ అవకాశాలను కల్పించడం ఈ జాబ్ మేళా లక్ష్యంగా నిర్వహించారు.

జాబ్ మేళాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని ప్రముఖులు, పరిశ్రమల నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎస్‌ఆర్టీసీ అధ్యక్షుడు పీఎస్ మునిరత్నం, కడ ఆఫీసర్ వికాస్ మర్మత్, డాక్టర్ సురేష్ బాబు, ఎక్స్ ఎంపీపీ వెంకటేష్ టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్ జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ నరేష్ కన్నన్ కౌన్సిలర్ తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# జగన్‌రెడ్డి కిరాతక పాలన

- **వైసీపీ నేతల కాళ్ల కింద విలవిల్లాడిన పోలీస్ చట్టాలు**
- **నిస్సహాయులుగా మిగిలిపోయిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు**
- **అప్పటి మంత్రి ప్రోద్బలంతో పోలీసులే నాపైకి హిజ్రాలు, రౌడీలను ఉసిగొల్పారు**
- **వైసీపీ ఐదేళ్ల పాలనలో లెక్కకు మించి దుర్మార్గాలు**
- **ముగ్గురు అమాయకులను బలితీసుకున్న ఎస్సై కరీముల్లా**
- **సీఐడీతో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**
- **అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**



నెల్లూరు, (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో హెూం శాఖ తాడేపల్లి, యలహంక ప్యాలెస్, లోటస్ పాండ్‌లో ఉండిపోయిందని సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. పోలీసు చట్టాలు వైసీపీ నాయకుల కాళ్ల కింద నలిగిపోయాయన్నారు. ఐఏఎస్, ఐపీఎస్‌ల హక్కులు, అధికారాలు నిర్వీర్యమైపోయాయన్నారు. ఐదేళ్లలో జరిగిన అనేక దారుణాలను కళ్లారా చూశామన్నారు. తనపైనా 18 అక్రమ కేసులు బనాయించారన్నారు. రేయింబవళ్లు పోలీస్ స్టేషన్లలో కూర్చోబెట్టారన్నారు. ఎన్నో దాష్టీకాలు అనుభవించాల్సి వచ్చిందన్నారు. రాజకీయాల్లో ఆస్తులు పోగొట్టుకున్న తాను సొంత పొలం 2.30 ఎకరాలు అమ్ముకుంటే, దానిపైనా నాన్ బెయిలబుల్ కేసు పెట్టి స్టేషన్‌లో కూర్చోబెట్టారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్‌కు 23 డిసెంబర్ 2వ తేదీ, 16వ తేదీ వెళ్లినపుడు సుమారు 14 భారీ ప్రొక్లెయిన్లు, 30 డంపర్లు అక్రమ మైనింగ్ చేస్తున్నాయన్నారు. అక్రమ మైనింగ్‌లో భాగంగా చేస్తున్న బ్లాస్టింగులతో ఇళ్లన్నీ కదిలిపోయి తాము పడుతున్న కష్టాలను చెప్పి స్థానిక గిరిజనులు బోరుమన్నారన్నారు. చలించిపోయిన తాను డిసెంబర్ 16వ తేదీన అదే మైన్‌లో సత్యాగ్రహ దీక్ష చేపట్టానన్నారు. జరుగుతున్న దారుణాలను కళ్లారా చూసిన తాను అక్కడి నుంచే ప్రధాన మంత్రికి, కేంద్ర మైనింగ్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీకి, మైనింగ్ సెక్రటరీకి ఫిర్యాదులు పంపానన్నారు. జనవరి 1న స్టేట్ మైనింగ్ సెక్రటరీ అధికారి ద్వివేది స్పందించి మైనింగ్ ఆపారన్నారు. తాను సత్యాగ్రహ దీక్షలో ఉన్నప్పుడు తన పైకి రెండు బస్సుల్లో హిజ్రాలను, మరో రెండు బస్సుల్లో రౌడీలను పంపారన్నారు.

రుస్తుం మైన్‌లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను గుర్తించామన్నారు. ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు, రాష్ట్రంలో సీఎస్, డీజీపీతో పాటు కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదులు పంపామని, ఒక్కరు కూడా స్పందించి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదకర పేలుడు పదార్థాలపై చర్యలు తీసుకోవాలని విశాఖలోని మైన్ సేఫ్టీ అధికారి స్పందించి జిల్లా అధికారులకు సిఫార్సు చేసినా అప్పటి కలెక్టర్, ఎస్పీ పట్టించుకోలేదన్నారు. ఆ అధికారి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీగా ఉన్నారన్నారు. రుస్తుం మైన్‌లో అక్రమంగా వెలికితీసిన క్వార్ట్జ్‌ను టన్ను రూ.35 వేలకు అమ్ముకుని వందల కోట్లు దోచేశారన్నారు.

సర్వేపల్లి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన మంత్రి సొంత మండలమే గాక సొంతూరుకు దగ్గరలోనే ఈ దందా జరిగిందన్నారు. తిరుమల శ్రీవారికి చెందిన పింక్ డైమండ్ చంద్రబాబు నాయుడి దొడ్లో ఉందని మాట్లాడారన్నారని గుర్తు చేశారు. చివరకు శ్రీవారికి పింక్ డైమండ్ అనేదే లేదని వారి ఇలాకాలో పనిచేసిన ధర్మారెడ్డే వెల్లడించారన్నారు. సర్వేపల్లిలో ఒక ఎస్సై దళిత సోదరుడు ఉదయగిరి నారాయణను లాకప్ డెత్ చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఘటనపై జాతీయ స్థాయిలో పోరాడి ఎస్సీ కమిషన్ వచ్చేలా చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచామన్నారు.

ఈ రోజు నారాయణ భార్య ప్రభుత్వ ఉద్యోగం చేస్తోందని వెల్లడించారు. కావలిలో మరో దళిత సోదరుడు కరుణాకర్ వైసీపీ నేతల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఆ ఘటనను కూడా ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చేశామన్నారు. కరుణాకర్ కుటుంబసభ్యులను పరామర్శించేందుకు యువ నాయకుడు నారా లోకేష్ వచ్చిన సమయంలో రోడ్డుపై నడిచామని అందరిపై కేసులు బనాయించారన్నారు. ఉదయగిరి నారాయణను హతమార్చిన ఎస్సై కరిముల్లా వెంకటాచలం మండలంలో ఇద్దరు అమాయకులను బలితీసుకున్నాడన్నారు. కోవిడ్ సమయంలో ఉస్మాన్(22) పొలంలో చెట్టు కింద స్నేహితులతో ఉండగా ఎస్సై కరీముల్లా వెళ్లి చావబాదాడన్నారు. ఆ దెబ్బలతో ఇంటికెళ్లి కుప్పకూలి శవమైపోయాడన్నారు. షాజహాన్ అనే కుర్రాడు కూడా కరీముల్లా చేతిలో ప్రాణాలు కోల్పోయాడన్నారు. అదే కరిముల్లా ఇటీవల వెంకటాచలం స్టేషన్ లో సీజ్ చేసిన బంగారు ఆభరణాలను మాయం చేసిన కేసులో సస్పెండ్ అయ్యాడని వెల్లడించారు. ముగ్గురు ప్రాణాలను బలితీసుకోవడంతో పాటు మరో గిరిజన యువకుడు మతిస్థిమితం కోల్పోవడానికి కారణమైన ఎస్సైపై సీఐడీ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమాయకులైన గిరిజనుల భూములను ఫ్రీహోల్డ్ పేరుతో వైసీపీ పెద్ద మనుషులు కాజేశారన్నారు. తమ నియోజకవర్గంలోని సర్వేపల్లి గ్రామంలో 6 ఎకరాలకు పైగా భూములను ఎకరా రూ.35 లక్షల చొప్పున అమ్మేసుకున్నారన్నారు. అత్యంత అమాయకులు, నిరక్షరాస్యులైన గిరిజనులకు న్యాయం చేయడంతో పాటు వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

# మా బాధలు ఆలకించండయ్యా

**- హంద్రీనీవా కాల్వకు లైనింగ్ పనులు మానుకోండి**

**- జలవనరుల శాఖ మంత్రికి బాధితులు విజ్ఞప్తి**

**- సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల**



రాప్తాడు, (చైతన్యరథం): హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు చేస్తే తమ గ్రామ పరిధిలోని పంటలకు నీరందక తీవ్రంగా నష్టపోతామని ఆత్మకూరు మండలం సిద్ధరాంపురం గ్రామస్థులు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వద్ద గోడు వెళ్లబోసుకున్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి గ్రామస్థులు వెలగపూడిలోని మంత్రి ఛాంబర్‌కు వెళ్లారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ అంశం, దాని వల్ల కలిగే పరిణామాల గురించి మంత్రికి వివరించారు. ఒకప్పుడు చుక్క నీరు లేక ఇబ్బందులు పడ్డ తమ ప్రాంతంలో హంద్రీనీవా నీరు రాకతో రెండు, మూడు సంవత్సరాలకే భూగర్భ జలాలు పెరిగాయన్నారు. దీనితో చీనీ పంటలు సాగు చేశామని వివరించారు. ప్రస్తుతం 7 నుంచి 10 సంవత్సరాల వయస్సు గల చెట్లు ఉన్నాయన్నారు. వీటితో పాటు మామిడి, అంజూర, దానిమ్మ, పంటలు కూడా వందల ఎకరాలలో సాగుచేశారన్నారు. ఈ పంటలపై తమ భవిష్యత్తు, తదుపరి తరం భవిష్యత్తు ఆధారపడి ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ పంటలతో వచ్చిన ఆదాయంతో పిల్లలకు మంచి చదువులు, మా జీవితాలే ఆధారపడి ఉన్నాయన్నారు. 219 కిలోమీటరు నుంచి 223 కిలోమీటరు వరకు తమ భూములు ఉన్నాయని.. ఈ 4కిలోమీటర్లలో అక్కడక్కడ లైనింగ్ వేయకుండా ఉంటే దాదాపుగా అక్కడ రైతాంగాన్ని పూర్తిగా కాపాడుకున్నట్టు అవుతుందన్నారు. అలా కుదరని పరిస్థితుల్లో అక్కడక్కడ గ్యాప్ వదిలిపెడితే భూగర్భ జలాలు ఇంకి రైతులకు బోర్ల ద్వారా నీరు లభిస్తుందన్నారు. అది కూడా కాని పక్షంలో కాలువకు రెండు వైపులా లైనింగ్ చేసి కింది పక్క ఫ్లోరింగ్ వేయకూడదని.. లేదా కాలువ లోపలికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. మరోవైపు రంగంపేట నుంచి తూముచెర్ల వరకు ఉన్న రహదారిపై ఉన్న కాలువకు నీరు ఉంటే ఈ మార్గంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రోజువారీ అవసరాలకు, ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో వంతెన నిర్మాణం లేకుండా రోడ్డుపై ప్రయాణించడం చాలా కష్టంగా మారుతోందని సంబంధిత గ్రామస్థులు వివరించారు. కాలువపై వంతెన నిర్మించాలని.. ఇది ఇప్పటికే చాలా మంది దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అయినా ఎవరూ స్పందించలేదన్నారు. జలవనరుల శాఖ మంత్రిగా స్పందించి.. కెనాల్ పై బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత కూడా ఈ అంశాల గురించి చర్చించారు. మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు.

# చెరువులు నింపేది ఎప్పుడో చెప్పండి?

**- అసెంబ్లీలో గళం వినిపించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి, (చైతన్యరథం): అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతో పాటు 2 రిజర్వాయర్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ ప్రాజెక్టు ద్వారా వీటిని పూర్తి చేయాలంటే ముందుగా నియోజకవర్గంలో మొత్తం 1281.6 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందని , కేవలం 30 ఎకరాలు మాత్రమే సేకరించారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. చెరువులను నింపాలంటే ముందుగా ప్రభుత్వం ద్వారా ఈ భూ సేకరణ చేయడానికి సుమారు 98 కోట్లు నిధులు అవసరమవుతాయని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు .ఈ హంద్రీ నీవా ప్రాజెక్టు ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు త్వరితగతిన నీళ్లు ఇవ్వాలంటే రైతుల నుంచి భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. అందుకు 98 కోట్ల రూపాయల నిధులు కూడా అవసరమని ఎప్పటిలోగా రైతులకు నిధులు ఇస్తారు ?ఆ భూసేకరణ ఎప్పుడు పూర్తి చేస్తారో సంబంధిత మంత్రిత్వ శాఖ సమగ్రంగా వివరాలు తెలియజేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రిని కోరారు .ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గంలో ఈ హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా 2, 43,600 మందికి త్రాగునీరు 10వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో చేపడుతున్న ప్రధాన ప్రాజెక్టుపై మరింత శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని ఆయా చెరువులకు నీళ్లు ఇవ్వాలంటే ముందుగా డిస్ట్రిబ్యూటరీ సెక్షన్ ఏర్పాటు చేయాల్సి ఉందని ఇందుకు(డీపీఆర్) డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఏమైనా తయారు చేశారా అది ఎప్పటిలోగా ఇది పూర్తి చేస్తారో ప్రభుత్వం ద్వారా ప్రజలకు వెల్లడించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రిని కోరారు.

**అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేయండి**

పుట్టపర్తి నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ సమావేశాల సందర్భంగా మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో పుట్టపర్తి నియోజకవర్గ అంగన్వాడీ సమస్యలపై ఎమ్మెల్యే ప్రస్తావించారు. నియోజకవర్గంలో సుమారు 451 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయని ఇందులో 250 భవనాలు ప్రైవేట్ అద్దె భవనాల్లో ఉన్నాయని గుర్తు చేశారు. వీటికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి వాటి నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన వాటిలో 30 అంగన్వాడీ భవనాలకు నిధులు లేక అర్ధాంతరంగా ఆగిపోయాయన్నారు. వాటికి నిధులు మంజూరు చేసి వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని, ప్రభుత్వం స్పందించి సకాలంలో అంగన్వాడీ సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశ్నకు సమాధానం ఇస్తూ అంగన్వాడి సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం ద్వారా భర్తీ చేస్తామని అన్ని అంగన్వాడి సెంటర్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారు.

# దర్శి అభివృద్ధిలో మరో మైలురాయి

***నియోజకవర్గంలో సోలార్ పార్కు ఏర్పాటు***

**- అసెంబ్లీలో గొట్టిపాటి ప్రకటన**

**- టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ లక్ష్మి ప్రత్యేక అభినందనలు**





దర్శి, (చైతన్యరథం): నియోజకవర్గంలో విద్యుత్తు సోలార్ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఈ సందర్భంగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న తన కల నెరవేరుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ లక్ష్మి అభిప్రాయపడ్డారు. ప్రకాశం జిల్లాలో రెండు సోలార్ విద్యుత్ పార్కులను ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుగుతున్నట్లు గౌరవ మంత్రివర్యులు ప్రకటించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా వెనుకబడిన దొనకొండ ప్రాంతంలోని రుద్రసముద్రం సమీప గ్రామాలలో 5,500 ఎకరాలలో ఈ సోలార్ ఎనర్జీ పార్కు ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతుందని అసెంబ్లీలో రవికుమార్ ప్రకటించడం దర్శి అభివృద్ధిలో ఒక మైలురాయిగా డాక్టర్ లక్ష్మీ అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రాజెక్టుల ద్వారా 100 గిగా వాట్ల విద్యుత్తు ఉత్పత్తితోపాటు 10 లక్షల కోట్ల పెట్టుబడులు వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని మంత్రి ప్రకటించారన్నారు. అందులో దొనకొండ ప్రాంతంలోని వందలాది మంది నిరుద్యోగులకు ఇది ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నానన్నారు. దర్శి అభివృద్ధికి సోలార్ పార్కు ఒక ముందడుగుగా ఆమె అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వ ఎనిమిది నెలల పాలనలో ఎన్నికల్లో మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు వెనుకబడిన దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తానని ఇచ్చిన హామీలలో భాగంగానే దొనకొండ ప్రాంతంలో సోలార్ విద్యుత్ పార్కు కార్యరూపం దాలుస్తున్నట్లు ఆమె వివరించారు. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చాలన్న గొట్టిపాటి కుటుంబం చిత్తశుద్ధికి ఇది ఒక నిదర్శనమని ఆమె అన్నారు. త్వరలో ఇందుకు సంబంధించిన భూసేకరణ వంటి కార్యక్రమాలు కలెక్టర్, రెవెన్యూ అధికారుల ద్వారా త్వరలో జరుగుతుందన్నారు. ఈ ప్రాంతం రినేవబుల్ ఎనర్జీ కి అనుకూలంగా ఉంటుందని దొనకొండ ప్రాంతాన్ని ఎంపిక చేశారన్నారు. దర్శి అభివృద్ధికి జరుగుతున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

# మేకవన్నె పులి జగన్

**- జగన్ ఇంటి ముందు ధర్నా చేయండి**

**- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాస రెడ్డి**



కడప, (చైతన్యరథం): జగన్ ప్రభుత్వం 4,271 కోట్ల రూపాయల ఫీజు, వసతి దీవెన బకాయిలు పెట్టిందని అని శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. 6 లక్షల మందికి చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వగా...దాన్నీ జగన్ ప్రభుత్వం రద్దు చేసి యువతకు ద్రోహం చేసిందన్నారు.

ఎస్సీఆర్బీ నివేదిక ప్రకారం జగన్ పాలనలో 2,100మంది నిరుద్యోగులు ఆత్మహత్య పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో జగన్ హయాంలో పెట్టిన ఫీజు బకాయిలు రూ.4,271 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.2,832 కోట్లు కూడబెట్టాడన్నారు.

వసతి దీవెన బకాయిలు రూ.989 కోట్లు , పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.450 కోట్లలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి రూ.788 కోట్ల రూపాయలు కూటమి ప్రభుత్వం నేరుగా కాలేజీలకు చెల్లించిందని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు చెల్లింపునకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో జగన్ ప్రభుత్వం బకాయిలు రూ.352 కోట్లు కాగా గుడ్లకు రూ.200కోట్లు, చిక్కీలకు రూ.60 కోట్లు బకాయిలు ఆయా, నైట్ వాచ్‌మెన్ వేతన బకాయిలు రూ.65.21 కోట్లు – క్లీనింగ్ మెటీరియల్స్ బకాయిలు రూ.22.69 కోట్లు అడిషనల్ మెనూ బకాయిలు రూ.3.90 కోట్లు పోగేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలలో 6.5లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించారని గుర్తు చేశారు. యువత భవితను దెబ్బతీసింది జగనే అన్నారు. యువ పోరు పేరుతో దొంగాటకు దిగారన్నారు.

**యువత భవితను దెబ్బతీసింది జగనే..**

# 'యువపోరు'తో దొంగాటకు దిగిన నీచుడు

**టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు**




అనంతపురం, (చైతన్యరథం): విద్యార్థుల రీయింబర్స్ మెంటు కోసం, యువత భవిత కోసం యువత పోరు అనే పేరున చేస్తున్న వైసీపీ నాయకులు ముందు జగన్ రెడ్డి ఇంటి ముందర ధర్నా చేయాలని వైసీపీ నాయకులకు అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ హితవు పలికారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏపీ రాష్ట్ర పార్టీ ప్రతినిధి ఆలం నరసానాయుడు, జిల్లా మీడియా కార్యదర్శి కూచి హరి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జిరాయతీ గౌస్ మోహిద్దీన్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గంజి నాగరాజు, కురువ సాధికారిక డైరెక్టర్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో గుర్తుకు రాని రీయింబర్స్‌మెంటు, వసతి దీవెన, యువతకు ద్రోహం చేసిన జగన్ రెడ్డికి ప్రతిపక్షంలో ఉండగా ఇప్పుడు గుర్తొచ్చిందా అని నిలదీశారు.

గతంలో 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్, మెగా డీయసీ హామీపై జగన్ మాట తప్పి మడమ తిప్పిన జగన్ కాదా అని ప్రశ్నించారు. కమిషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేసి, రాష్ట్రంలో పెట్టుబడుల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగం పెంచింది వైసీపీ వాళ్ళేనన్నారు.

ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు ఒక లక్ష కోట్లు దాకా దారిమళ్లించి స్వయం ఉపాధి పథకాలు నీరుగార్చారు, ఇలా యువతను నిలువునా ముంచి ఇప్పుడు పోరు అంటూ కొత్త డ్రామాలు ఆడుతున్నారన్నారు. రాజకీయ స్వార్థం కోసం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లపై దుష్ప్రచారం చేసి వాటిని నాశనం చేసి నిరుద్యోగం పెంచడానికి కృషి చేశారన్నారు.

కేంద్ర ప్రభుత్వ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం పట్టభద్రుల్లో నిరుద్యోగం 24 శాతం జగన్ పాలనలో పెరిగి దేశంలో ఏపీని మొదటి స్థానం నిలిపారన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు మాట్లాడుతూ ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం జగన్ పాలనలో 2,100 నిరుద్యోగులు ఆత్మహత్యల పాలయ్యారన్నారు.రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌తో జగన్ పాలనలో యువత భవిత సర్వనాశనమయిందన్నారు.ఇప్పుడు ఉద్యోగాల కల్పవృక్షం చంద్రబాబుగారే, యువత భవిత ఇప్పుడు లోకేష్ తోనే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు.

చైతన్యరథం

# ప్రధాని మోదీకి మారిషస్‌లో అత్యున్నత పురస్కారం



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం "ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్"ను మోదీకి ఆ దేశ ప్రధాని నవీన్ రాములాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు.

ప్రస్తుతం మారిషస్ పర్యటనలో ఉన్న మోదీ.. ప్రధాని నవీన్చంద్ర రాములాం, ఆయన సతీమణి వీణా రాములాంలకు 'ఓవర్సీస్ సిటిజన్ షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పదేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కు వచ్చాను. అప్పటికీ హెూలీకి పది రోజులే ఉంది. ఈ సారి హెూలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం" అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

# సుంకాల తగ్గింపు.. అమెరికాకు ఎలాంటి హామీ ఇవ్వలేదు

## స్పష్టత ఇచ్చిన కేంద్రం



అమెరికాపై సుంకాల తగ్గింపునకు భారత్ అంగీకరించిందని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా భారత ప్రభుత్వం నుంచి స్పందన వచ్చింది. సుంకాల తగ్గింపునకు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేసింది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గరినుంచి మిత్రులు, శత్రువులు అని తేడా లేకుండా పలు దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. భారత్ తమ వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆరోపించిన ఆయన.. వచ్చేనెల రెండో తేదీ నుంచి తమ ప్రతీకార సుంకాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇటీవల మరోసారి ఇదే అంశాన్ని ప్రస్తావించిన ట్రంప్.. భారత్ అత్యధికంగా సుంకాలు వసూలుచేస్తోందని, ఆ దేశంలో ఏ వస్తువు విక్రయించడానికి వీలులేనంత భారంగా ఉన్నాయన్నారు. ఈ అంశాన్ని లేవనెత్తడం.. భారత్ చర్యలను తాము బహిరంగపరచడం వల్ల సుంకాలను తగ్గించడానికి ఆ దేశం అంగీకరించిందని తెలిపారు. దీనిపై తాజాగా భారత్ స్పందించింది.

"సుంకాల తగ్గింపు అంశంపై అమెరికాకు ఎలాంటి హామీ ఇవ్వలేదు. అమెరికా అధ్యక్షుడు పదేపదే లేవనెత్తుతున్న ఈ సమస్య పరిష్కారానికి సెప్టెంబర్ వరకు సమయం కోరాం" అని పార్లమెంటరీ ప్యానెల్కు భారత ప్రభుత్వం వెల్లడించింది. ఈమేరకు జాతీయ మీడియా కథనం పేర్కొంది. భారత్–అమెరికా పరస్పరం ప్రయోజనకరమైన ద్వైపాక్షిక ఒప్పందాన్ని కుదుర్చుకొనే దిశగా కృషి చేస్తున్నాయని, తక్షణం సుంకాల సర్దుబాటు చేసుకునే బదులు దీర్ఘకాలిక వాణిజ్య సహకారంపై దృష్టిసారించాయని భారత వాణిజ్య శాఖ కార్యదర్శి వెల్లడించారు. ట్రంప్ పాలన, భారత్‌పై సుంకాలు తదితర అంశాలపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఇటీవల స్పందించిన సంగతి తెలిసిందే.

"ప్రపంచంలోని శక్తిమంతమైన దేశాలన్నింటికీ సమాన అధికారాలు ఉండాలనే విధానంలో ట్రంప్ పాలన సాగుతోంది. అది భారత ఆలోచనలకు సరిగ్గా సరిపోతుంది" అని పేర్కొన్నారు.

# లోయలో పడ్డ బీఎస్ఎఫ్ జవాన్ల వాహనం

### ముగ్గురు జవాన్లు మృతి.. 13 మందికి గాయాలు



సైనికులతో వెళుతున్న వాహనం లోయలో పడడంతో ముగ్గురు బీఎస్ఎఫ్ జవాన్లు మృతి చెందారు. ఈ సంఘటన ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లోని సేనాపతి జిల్లాలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 13 మంది సైనికులు గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

సైనికుల ట్రక్కు అదుపుతప్పి లోయలో పడడంతో ఘటనాస్థలంలోనే ఇద్దరు మృతి చెందారు. మరొకరిని ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయారు. ఈ ఘటనపై మణిపుర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా విచారం వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడ్డవారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### మిస్టరీగా మారిన సుదీక్ష కోణంకి మిస్సింగ్ కేసు..

# కొట్టుకుపోయిందా? కిడ్నాప్ చేశారా?



స్నేహితులతో కలిసి కరేబియన్ దేశానికి విహారయాత్రకు వెళ్లి అక్కడ అదృశ్యమైన భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోణంకి కేసు ఇంకా కొలిక్కి రాలేదు. ఐదు రోజులు గడిచినా ఆమె ఆచూకీ దొరక్కపోవడంతో పోలీసులు గాలింపు మరింత ముమ్మరం చేశారు. అయితే, ఈ కేసు ఇప్పుడు మరో మలుపు తిరిగింది. తమ కుమార్తెను కిడ్నాప్ చేసి ఉంటారని ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, సుదీక్షను చివరిసారిగా చూసిన ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అసలేం జరిగింది..?

వర్జీనియాకు చెందిన 20 ఏళ్ల సుదీక్ష కోణంకి గతవారం మరో ఐదుగురు అమ్మాయిలతో కలిసి డొమినికన్ రిపబ్లిక్‌లోని ప్రముఖ పర్యటక పట్టణమైన ప్యూంటా కానా ప్రాంతానికి వెకేషన్‌కు వెళ్లింది. మార్చి 6వ తేదీన స్థానికంగా ఉన్న రియూ రిపబ్లికా రిసార్ట్ వద్ద బీచ్ వద్ద చివరిసారిగా కన్పించింది. ఆ తర్వాత ఆమె గదికి తిరిగి రాకపోవడంతో స్నేహితులు పోలీసులను సంప్రదించారు. అప్పటి నుంచి పోలీసులు ఆమె కోసం గాలిస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్లతో వెతుకుతున్నారు.

అయితే, సీసీటీవీ దృశ్యాలను పరిశీలించగా.. మార్చి 6వ తేదీ తెల్లవారుజామున 3 గంటల వరకు సుదీక్ష ఆమె స్నేహితులతో కలిసి రిసార్ట్‌లో పార్టీ చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత ఆమె ఐయోవాకు చెందిన 24 ఏళ్ల టూరిస్టు జాషువా స్టీవెన్ రిబెతో కలిసి బీచ్కు వెళ్లినట్లు తేలింది. దీంతో పోలీసులు అతడిని ప్రశ్నించగా.. పొంతన లేని సమాధానాలు చెప్పాడు. సుదీక్షను భారీ అల లాక్కెళ్లిందని ఒకసారి.. తాను పడుకున్నానని, ఏమీ తెలియదని మరోసారి చెప్పాడు.

దీంతో తమ కుమార్తెను ఎవరైనా కిడ్నాప్ చేసి ఉంటారని సుదీక్ష తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టాలని పోలీసులను అభ్యర్థిం చారు. "ఒకవేళ ఆమె బీచ్‌లో గల్లంతై ఉంటే..

ఇప్పటికే తీరానికి కొట్టుకురావాలి కదా. ఇప్పటివరకు ఆమె మృతదేహం లభించలేదు. సాధారణంగా మా కుమార్తె ఎప్పుడూ వెంట ఫోన్ తీసుకెళ్తుంది. కానీ, ఈసారి ఫోన్, వాలెట్ స్నేహితులకు ఇచ్చి వెళ్లడం అనుమానాస్పదంగా ఉంది. ఆమెను ఎవరైనా అపహరించి ఉంటారు" అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని డొమినికన్ పోలీసులు వెల్లడించారు.

భారత్‌కు చెందిన సుదీక్ష తల్లిదండ్రులు అమెరికాకు వలస వెళ్లి అక్కడ శాశ్వత నివాస హెూదా పొందారు. ప్రస్తుతం ఆమె పిట్స్‌బర్గ్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ చదువుతోంది.

# ఎన్నికల ప్రక్రియ మరింత బలోపేతం చేద్దాం

### రాజకీయ పార్టీలకు 'ఈసీ' పిలుపు

దేశవ్యాప్తంగా జరిగే ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పలు సందేహాలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వివిధ సమస్యలను పరిష్కరించి.. ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. దీనికి సహకరించాలంటూ రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చింది.

ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల స్థాయిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని అన్ని జాతీయ, రాష్ట్ర పార్టీలకు ఈసీ సూచించింది. ఏప్రిల్ 30 నాటికి సలహాలను అందించాలని కోరింది. అందుకు సంబంధించి రాజకీయ పార్టీలకు సూచనలిచ్చింది. ఎన్నికల ప్రక్రియను మరింతగా బలోపేతం చేసేందుకు ఆయా పార్టీల అధ్యక్షుడు, సీనియన్ నేతలతో చర్చలు జరిపేందుకు యోచిస్తున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. పార్టీల సీనియర్ నేతలు అందించే కీలక సూచనలను స్వీకరించనున్నట్లు తెలిపింది.

పార్టీలతో సీఈవో, డీఈవో, ఈఆర్వోలు సమావేశం కావాలని.. ఆ సమయంలో వారు అందించే సమస్యలు, కీలక సూచనలను స్వీకరించి దానిపై నివేదిక ఏర్పాటు చేసి కమిషన్‌కు సమర్పించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా, గుర్తింపు కార్డుల అంశంపై ప్రశ్నలు లేవనెత్తాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. వివిధ రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో ఈసీ స్పందించింది. ఆయా స్థాయిలో పరిష్కృతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తాజాగా కోరింది.

### డ్రైవర్‌ను తొలగించారనే అక్కసుతో..

# పాఠశాలపై బాంబు దాడి!



బస్సు డ్రైవర్‌ను తొలగించారనే కక్షతో దిల్లీ పబ్లిక్ స్కూల్‌పై రాళ్లు, బాంబులతో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బిహార్‌లోని హాజీపుర్‌లోని దిల్లీ పబ్లిక్ స్కూల్‌పై గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు, బాంబులతో దాడి చేశారు. దీనిపై పాఠశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్కూల్ వెలుపల ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన దృశ్యాల ఆధారంగా కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని పోలీసులు తెలిపారు.

ఇటీవల ఓ డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించడంతో అతడే ఈ దాడికి పాల్పడి ఉంటాడని పాఠశాల యాజమాన్యం అనుమానం వ్యక్తంచేయడంతో ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అవి వైరల్‌గా మారాయి.

# నదులు, సరస్సుల వద్ద సబ్బులు విక్రయించరాదు

బెంగళూరు:నదులు, సరస్సుల వద్ద కాలుష్యాన్ని నివారించేందుకు కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాటికి 500 మీటర్ల పరిధిలో సబ్బులు, షాంపుల విక్రయాలపై నిషేధం విధిస్తూ రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ కండ్రే ఆదేశాలు జారీ చేశారు.

అధికారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. 'యూజ్ అండ్ త్రో సంస్కృతి' ప్రబలంగా ఉందన్నారు. "దేవాలయాల సమీపంలోని నదులను సందర్శించే భక్తులు స్నానాలు ఆచరిస్తారు. షాంపూ ప్యాకెట్లు, వాడేసిన సబ్బులు వాటివద్ద వదిలేస్తారు. ఆధ్యాత్మిక ప్రాంతాల్లోని నది, సరస్సు, ఇతర నీటి వనరులకు 500 మీటర్ల దూరంలో సబ్బులు, షాంపూ, కాలుష్యానికి కారణమయ్యే ఇతర వస్తువుల విక్రయాలు చేపట్టకుండా చూడాలి. అదేవిధంగా భక్తులు తమ దుస్తులను నీటిలో వదిలేయకుండా చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు.

# పాక్‌లో రైలు హైజాక్

## - బందీలుగా వందలాది ప్రయాణీకులు



పాకిస్థాన్‌లో రైలు హైజాక్‌కు గురైన ఘటన కలకలం సృష్టిస్తోంది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాదులు ప్రయాణికుల రైలుపై దాడి చేశారు. వందలమందికి పైగా ప్రయాణికులను బందీలుగా తీసుకున్నామని ప్రకటించుకున్నారు. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా ఘటన చోటుచేసుకుంది. పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై వేర్పాటువాదులు భారీస్థాయిలో కాల్పులు జరిపారని బలోచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రింద్ వెల్లడించారు. ఈ ఘటన గురించి తెలియగానే అత్యవసర చర్యలు తీసుకోవాలని స్థానిక యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. వేర్పాటువాద మిలిటెంట్ గ్రూప్ బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఈ దాడికి బాధ్యత ప్రకటించుకుంది. తాము బందీలుగా తీసుకున్నవారిలో భద్రతాసిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది. పక్కా ప్లానింగ్‌తూ ఆ గ్రూప్ రైల్వే ట్రాక్‌ను పేల్చివేయడంతో జాఫర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. దాంతో మిలిటెంట్లు వెంటనే రైలును తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ప్రయాణికులందరినీ బంధించారు. ఈ దాడిలో ఆరుగురు మిలిటరీ సిబ్బంది మృతి చెందినట్లు బీఎల్ వెల్లడించింది. తమపై ఏదైనా మిలిటరీ ఆపరేషన్‌కు ప్రయత్నిస్తే.. ప్రయాణికులందరినీ చంపేస్తామని బెదిరించింది. ఈ ఘటనలో రైలు డ్రైవర్ గాయపడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఘటనాస్థలానికి సహాయక, భద్రతా సిబ్బంది చేరుకున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. బందీలను విడిపించేందుకు పాక్ భద్రతాబలగాలు యత్నిస్తున్నాయి. ఇదిలాఉంటే బలోచిస్థాన్ వేర్పాటువాదులు పాక్‌లో వరుసగా దాడులకు పాల్పడుతున్నారు. పోలీస్ స్టేషన్లు, రైల్వేలైన్లు, వాహనాలపై దాడులు చేస్తున్నారు. సాయుధులు ప్రధాన హైవేను స్తంభింపజేసి బస్సులోనుంచి ప్రయాణికులను కిందకుదించి వారి గుర్తింపు కార్డులను చూసి మరీ కాల్చిచంపిన ఘటనలు చోటుచేసుకున్నాయి. బలోచ్ ప్రజల స్వయంనిర్ణయాధికారం, పాకిస్థాన్‌నుంచి ప్రత్యేక ప్రాంత ఆవిర్భావాన్ని కోరుతూ బీఎల్‌ఏ 2000 సంవత్సరం ప్రారంభం నుంచి పాక్ సైన్యంపై దాడులకు పాల్పడుతోంది. పాక్‌తోపాటు అమెరికా, యూకే దీన్ని ఉగ్ర సంస్థగా ప్రకటించాయి.

బలోచిస్థాన్ ప్రాంతం నైరుతి పాకిస్థాన్, ఆగ్నేయ ఇరాన్, దక్షిణ అఫ్గానిస్థాన్లలో వ్యాపించి ఉంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చైనా- పాకిస్థాన్ ఆర్థిక నడవా (సిపెక్) బలోచిస్థాన్ ద్వారా వెళ్తుండటం ఈ దాడులకు ప్రధాన కారణం. ఆర్థికవృద్ధికి సిపెక్ తోడ్పడుతుందని పాకిస్థాన్ ప్రభుత్వం ఆశిస్తుండగా.. తమ ప్రాంత వనరులను కొల్లగొట్టడానికి ఇదొక ఎత్తుగడ అని, దీనివల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు భావిస్తున్నారు. సిపెక్‌కు సంబంధించిన ప్రాజెక్టులు, సిబ్బందిపై ముఖ్యంగా చైనీయులపై ఇటీవల దాడులు అధికమయ్యాయి. బలోచ్ వేర్పాటువాదాన్ని పాకిస్థాన్ ఉక్కుపాదంతో అణచివేస్తుండటంతో పరిస్థితులు మరింత జటిలంగా మారుతున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ లెక్కల ప్రకారం 2011నుంచి దాదాపు పదివేల మంది బలోచ్ ప్రజలు అదృశ్యమయ్యారు.

# మీ కార్లూ వద్దు.. మీ కలపా వద్దు

## కెనడాపై మండిపడిన డోనాల్డ్ ట్రంప్




పొరుగుదేశం కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించిన విషయం తెలిసిందే. దీంతో అమెరికాలోని మూడు రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న విద్యుత్‌పై ఎగుమతి సుంకాలను 25శాతం పెంచుతున్నట్టు కెనడాలోని ఒంటారియో ప్రకటించింది. ఈ ప్రకటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుంకాల విషయంలో కెనడా వైఖరిని తప్పుపడుతూ.. ఆ దేశాన్ని అతిపెద్ద సుంకాల దుర్వినియోగదారుగా అభివర్ణించా రు. “ఒంటారియో ప్రీమియర్ మా రాష్ట్రాలకు విద్యుత్‌పై ఎగుమతి సుంకాలను 25శాతం పెంచుతున్నట్లు ప్రక టించారు. విద్యుత్‌పై టారిఫ్‌ల ను ప్రకటించే అవకాశం కూడా ఆ దేశానికి లేదు. ఇకపై కెనడాకు అమెరికా సబ్సిడీ ఇవ్వబోదు. మాకు మీ కార్లు, కలప, శక్తి, విద్యుత్తు, ఇంధనం ఏవీ అవసరం లేదు. ఈ విషయాన్ని మీరు త్వరలోనే తెలుసు కుంటారు” అని ట్రంప్ కెనడాను హెచ్చరించారు. కాగా ప్రస్తుతం అమెరికాకు అత్యధిక ఇందన ఎగుమతులు కెనడా నుంచే వెళ్తున్నాయి. కెనడాకు చెందిన ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, హైడ్రోపవర్, సహ జవాయువు, ఎలక్ట్రిసిటీపై యూఎస్ ఆధారపడివుంది.

కెనడాలోని ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ ఇటీవల అగ్రరాజ్యానికి తీవ్ర హెచ్చరికలు చేశారు. అగ్రరాజ్యం తమపై సుంకాల విధింపును అమలు చేస్తున్న నేపథ్యంలో తాము కూడా ప్రతీకార సుంకాలు విధిస్తామన్నారు. తమ దేశం ఆర్థికంగా దెబ్బతింటుంటే చూస్తూ కూర్చోబోమని తేల్చిచెప్పారు. “కరెంట్ కోతలు విధిస్తాము. ఒంటారియోతో మస్క్ నేతృత్వంలోని స్టార్ లింకుకున్న 100 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని రద్దు చేస్తున్నాము. వారు మా ఇంధనంపై ఆధారపడ్డారు.. కాబట్టి వాళ్లు కూడా నొప్పి భరించాలి. ట్రంప్ కెనడా ప్రజలను తక్కువ అంచనా వేస్తున్నారు. మా స్టోర్ల నుంచి యూఎస్ ఆల్కహాల్‌ను తొలగించాలని యోచిస్తున్నాం” అని. పేర్కొన్నారు.

నా వారసుడు చైనా బయటినుంచే..

# కొత్త పుస్తకంలో టిబెట్ మతగురువు దలైలామా



చైనా బయటే తన వారసుడు జన్మిస్తాడని టిబెట్ బౌద్ధగురువు దలైలామా పేర్కొన్నారు. ఆయన కొత్తగా రాసిన పుస్తకంలో ఈ విషయాన్ని వెల్లడించారు. దీంతో దాదాపు ఆరు దశాబ్దాలుగా టిబెట్ నియంత్రణపై చైనాతో ఆయనకు వివాదమున్న విషయం తెలిసిందే. తన తర్వాత దలైలామా వారసత్వం కొనసాగాలని ఆయన రాసిన వాయిస్ ఫర్ ది వాయిస్‌లో కోరారు. నేడు విడుదల కానున్న పుస్తకాన్ని ఓ ఆంగ్ల వార్తా సంస్థ సమీక్షించింది. గతంలో ఓ సందర్భంలో దలైలామా మాట్లాడుతూ తన తర్వాత ఈ పరంపర ముగిసిపోవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ, తాజా పుస్తకంలో మాత్రం చైనా బయట పుడతారని పేర్కొన్నారు. తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని.. అది భారత్‌లో కూడా కావొచ్చని పేర్కొన్నారు. “పూర్వీకుల పనిని ముందుకు తీసుకెళ్లటానికి ఉద్దేశించిందే పునర్జన్మ. కొత్త దలైలామా చైనా బయట స్వేచ్ఛా ప్రపంచంలో జన్మిస్తాడు. అందుకే తన బాధ్యత అయిన విశ్వకరుణకు గొంతుకగా ఉంటారు” అని పేర్కొన్నారు.

14వ దలైలామాగా మారిన టెంజియన్ గ్యాట్సో 23వ ఏటే టిబెట్‌నుంచి భారత్‌కు వలసవచ్చారు. నాడు తమ ప్రాంతాన్ని ఆక్రమించిన చైనాకు వ్యతిరేకంగా ఆయన గళం విప్పారు. టిబెట్‌వాదాన్ని సజీవంగా ఉంచినందుకు ఆయనకు 1989లో నోబెల్ శాంతి బహుమతి వచ్చింది. తన వారసుడిగా చైనా ప్రకటించే వ్యక్తికి ఎటువంటి గౌరవం లభించదని వెల్లడించారు.

దలైలామా ప్రస్తుతం భారత్‌లోని ధర్మశాలలో ఆశ్రయం పొందుతున్నారు. ఆయన అక్కడినుంచే తన వారసుడిని ఎంపిక చేయనున్నారు. ఇది చైనాకు గిట్టక తన గడ్డపైనే వారసుడిని గుర్తించాలంటోంది. టిబెటన్ బౌద్ధుల దృష్టిలో దలైలామా తరవాత రెండో స్థానం పాంచెన్ లామాది. ఈ పదవికి దలైలామా ఎంపిక చేసిన బాలుడిని కాదని చైనా తనే ఒక బాలుడిని నియమించినా, టిబెటన్ల ఆమోదం పొందడంలో అతడు విఫలమయ్యాడు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కొత్త వారసుడి ఎంపికపై ఆసక్తి నెలకొంది.

# పాక్ విమానసంస్థను విక్రయిస్తాం

## - ఐఎంఎఫ్‌కు పాకిస్థాన్ హామీ



దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు పాకిస్థాన్ కొన్నేళ్లుగా సతమతమవుతోంది. ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కేందుకు రుణసాయం విషయంలో నానా పాట్లు పడుతోంది. పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌లో నష్టాల నేపథ్యంలో.. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సూచించిన సంస్కరణల్లో భాగంగా దానిని విక్రయించడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఎయిర్‌లైన్స్‌లో మెజార్టీ వాటాను విక్రయించేందుకు గతేడాది అక్టోబరులో ప్రయత్నించగా ఆ సంస్థలో వాటాను కొనుగోలు చేసేందుకు ప్రైవేటు పెట్టుబడిదారులెవరూ ఆసక్తి కనబరచలేదు.

దీంతో ఈ ఏడాది జూలైకల్లా పీఐఏ తప్పకుండా విక్రయిస్తామని ‘ఐఎంఎఫ్’కు పాకిస్థాన్ హామీ ఇచ్చినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. గతేడాది పాక్ చేసుకున్న ఏడు బిలియన్ డాలర్ల రుణ ఒప్పందం విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సమీక్షించడానికి ఐఎంఎఫ్ బృందం ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉంది. ఈ బృందాన్ని ఒప్పించినట్లయితే ఆ దేశానికి సుమారు బిలియన్ డాలర్ల రుణసాయం రెండో విడతగా అందుతుంది. నష్టాల్లో ఉన్న సంస్థను కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రావట్లేదని.. అందుకోసం తగిన చర్యలు తీసుకుంటున్నామని పాక్ అధికారులు ఐఎంఎఫ్‌కు పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో పాటుగా మరో ముడూ ఆర్థిక సంస్థలు, మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు సహా మరో ఏడు ప్రభుత్వ కంపెనీలను ప్రైవేటీకరించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈసారి సంస్థలో వాటాను కొనుగోలు చేసేందుకు మూడు పార్టీలు బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. నష్టాల్లో ఉన్న సంస్థను కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రావట్లేదని.. అందుకోసం తగిన చర్యలు తీసుకుంటున్నామని పాక్ అధికారులు ఐఎంఎఫ్‌కు పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈసారి సంస్థలో వాటాను కొనుగోలు చేసేందుకు మూడు పార్టీలు బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఆర్థిక కష్టాల్లో ఉన్న పీఐఏలోని ఉద్యోగులకు పాకిస్థాన్ సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. అలాగే భద్రతాపరమైన ఆందోళనలు ఉండనే ఉన్నాయి. భద్రతాపరమైన కారణాలతో 2020లో పీఐఏను ఐరోపా యూనియన్ నిషేధించింది. ప్రతి ముగ్గురు పైలెట్లలో ఒకరికి నకిలీ లైసెన్స్ ఉండటం ఆ నిషేధానికి ఓ కారణం. దీంతో నష్టాల్లో ఉన్న ఎయిర్‌లైన్స్ విక్రయించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోంది.

# పొంగిపోయేదేం లేదు!

## ట్రంప్ చర్యలపై క్రెమ్లిన్ వ్యాఖ్య

ఉక్రెయిన్‌పై ట్రంప్ కార్యవర్గం తీసుకొనే చర్యలను మరీ అంత సానుకూలంగా చూడాల్సిన అవసరం లేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ పేర్కొన్నారు. మాస్కోలో జరిగిన హయ్యర్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ సైన్యానికి స్టార్ లింక్ కమ్యూనికేషన్లు నిలిపేస్తానని మస్క్ హెచ్చరించడం, సైనిక సాయం ఆపేయాలని ట్రంప్ ఆదేశించడం వంటి విషయాలను చూసి రష్యన్లు ఉప్పొంగాల్సిందేమీ లేదన్నారు. ఆ చర్యలను గులాబీరంగు కళ్లద్దాల్లో చూసేందుకు ఆత్రపడొద్దని అన్నారు. మనం అత్యున్నతమైన దానిని ఆశిస్తున్నాం. దారుణమైన పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని పెస్కోవ్ హితవు పలికారు. మన ప్రయోజనాలు కాపాడుకోవడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలన్నారు. అమెరికా నిర్ణయాలతో సంబంధం లేకుండా.. ఉక్రెయిన్ యుద్ధరంగంలో రష్యా తన లక్ష్యాలను సాధించిందని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో ఇప్పటికే ఉన్న అమెరికా ఆయుధాలతో కొన్ని నెలలపాటు నిరంతరాయంగా పోరాడొచ్చని చెప్పారు.

మంగళవారం అమెరికా మంత్రులు, అధికారుల బృందం సౌదీలో ఉక్రెయిన్ ప్రతినిధుల బృందంతో భేటీకానున్న నేపథ్యంలో పెస్కోవ్‌నుంచి ఈ హెచ్చరికలు రావడం గమనార్హం. ఉక్రెయిన్ శాంతికి సిద్ధంగా ఉందా..? రష్యాకు కొన్ని రాయితీలిచ్చే విషయంలో అభిప్రాయం ఏమిటనేదీ నేటి చర్చల్లో తేలనుంది. శ్వేతసౌధంలో ట్రంప్, జెలెన్‌స్కీల మధ్య వాగ్వాదం తర్వాత జరుగుతున్న ఈ చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. చర్చల ద్వారా అమెరికా తనకు అందిస్తున్న సాయం కొనసాగుతుందన్న ఆశాభావం ఉక్రెయిన్ అధికారుల్లో ఉంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇప్పటికే సౌదీ రాజధాని జెడ్డాకు చేరుకొన్నారు. ఇక ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కూడా ఇప్పటికే అక్కడున్నారు.

# ఆక్రమిత భూమిపై ఆశలొద్దు

## ఉక్రెయిన్‌కు తెగేసి చెప్పిన అమెరికా

శాంతి ఒప్పందం కోసం 2014 తర్వాత రష్యా ఆక్రమించుకొన్న భూమిపై ఉక్రెయిన్ ఆశలు వదులుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తేల్చిచెప్పారు. అప్పుడే సంధి జరిగి యుద్ధం ఆగుతుందన్నారు. శాంతిచర్చల కోసం ఉక్రెయిన్ అధికారులతో మాట్లాడేందుకు సౌదీ అరేబియా రాజధాని జెడ్డాకు చేరుకున్న సందర్భంగా మార్కో రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. శ్వేతసౌధంలో ట్రంప్- జెలెన్ స్కీల మధ్య వాగ్వాదం చోటుచేసుకొన్న 10 రోజుల తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం ఉక్రెయిన్‌కు సైనిక సాయం, ఇంటెలిజెన్స్ సమాచారం నిలిపివేసింది. రూబియో విలేకర్లతో మాట్లాడుతూ “ఉక్రెయిన్ శాంతిఒప్పందం కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకొంటుందన్న అంచనాలతోనే నేను ఇక్కడికి వచ్చాను. అదే సమయంలో యుద్ధం ముగించాలంటే రష్యా కూడా కొన్ని పనులు చేయాల్సిఉంటుంది. ఇరుపక్షాలు ఓ అవగాహనకు రావాల్సిన అవసరం ఉంది.ప్రస్తుత పరిస్థితికి సైనిక పరిష్కారం లేదు. ఇక ఉక్రెయిన్ మొత్తాన్ని రష్యా ఆక్రమించ లేదు. అదే సమయంలో 2014నాటి స్థితికి రష్యాను ఉక్రెయిన్ చేర్చలేదు” అని పేర్కొన్నారు.

ఛాంపియన్స్ ట్రోఫీలో మాకు అవమానం..

# ఐసీసీపై పాకిస్థాన్ ఆగ్రహం!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్య దేశంగా తమను ఘోరంగా అవమానించారని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆరోపిస్తోంది. మూడు సందర్భాల్లో తమను అవమానించారని ఐసీసీపై ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఐసీసీ తీరును తప్పుబడుతూ వారు తమ నిరసనను తెలిపేందుకు కూడా సిద్ధమైనట్లు పాకిస్థాన్ మీడియా పేర్కొంది.

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆతిథ్యం ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ టోర్నీ కోసం పాకిస్థాన్‌లో పర్యటించేందుకు బీసీసీఐ నిరాకరించడంతో హైబ్రిడ్ మోడల్‌లో ఈ టోర్నీని నిర్వహించారు. భారత్ మ్యాచ్‌లు తటస్థ వేదికైన దుబాయ్ వేదికగా జరిగాయి. పాకిస్థాన్ జట్టు వరుస పరాజయాలతో లీగ్ దశలోనే ఒక్క విజయం నమోదు చేయకుండా టోర్నీ నుంచి నిష్క్రమించగా.. భారత్ మాత్రం ఓటమెరుగని జట్టుగా టైటిల్ కైవసం చేసుకుంది.

అయితే ఈ టోర్నీ నిర్వహణ సందర్భంగా ఐసీసీ తమను ఘోరంగా అవమానించిందని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రజెంటేషన్ వేడుకలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నుంచి ఒక్క అధికారి కూడా వేదికపై లేదని, పీసీబీ ఛైర్మన్ ఒక్కరినే ఆహ్వానించారని పీసీబీకి చెందిన ఓ అధికారి మీడియాకు తెలిపారు. ఒక్కరినే ఆహ్వానించడంతో పీసీబీ ఛైర్మన్ కూడా హాజరు కాలేదన్నారు.

'ట్రోఫీ ప్రజెంటేషన్ కార్యక్రమానికి ఆతిథ్య క్రికెట్ బోర్డును ఆహ్వానించలేదు. పీసీబీ ఛైర్మన్‌కు మాత్రమే ఆహ్వానం అందింది. ఆయన కూడా వెళ్లలేదు. అంతేకాకుండా భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ లోగోలో పాకిస్థాన్ పేరు లేదు. ఆ తర్వాత జరిగిన మ్యాచ్‌లకు పాకిస్థాన్ పేరు చేర్చారు. లాహోర్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా భారత జాతీయ గీతాన్ని ప్లే చేశారు. ఈ మూడు సందర్భాల్లో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఐసీసీ అవమానించింది. ఈ ఘటనలపై ఐసీసీ ముందు మేం నిరసనను తెలియజేస్తాం. ఈ ఘటనల పట్ల వివరణ కూడా కోరుతాం.'అని సదరు అధికారి మీడియాకు తెలిపారు.

ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జాతీయ గీతాలకు బదులు పొరపాటున భారత జాతీయ గీతం ప్లే అయ్యింది. సాంకేతిక లోపంతో ఈ ఘటన జరిగిందని ఐసీసీ వివరణ ఇచ్చింది. ఇక ఫైనల్ మ్యాచ్‌కు పీసీబీ ప్రెసిడెంట్ రాలేదని, దాంతోనే మిగతా వారిని ఆహ్వానించలేదని ఐసీసీ పేర్కొంది.

# ఐపీఎల్ 2025.. కేఎల్ రాహుల్ సంచలన నిర్ణయం..!



ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సారి కెప్టెన్సీ బాధ్యతలకు దూరంగా ఉండాలని ఈ కర్ణాటక బ్యాటర్ భావిస్తున్నట్లు సమాచారం. ఐపీఎల్ 2025 సీజన్‌లో కేఎల్ రాహుల్.. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో రాహుల్‌ను రూ. 14 కోట్ల భారీ ధరకు ఢిల్లీ కొనుగోలు చేసింది.

గత సీజన్ వరకు లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహించిన రాహుల్.. ఆ జట్టు టీమ్ మేనేజ్‌మెంట్‌తో వచ్చిన విభేదాలతో బయటకు వచ్చేసాడు. లక్నో మేనేజ్‌మెంట్ కన్విన్స్ చేసినా జట్టులో కొనసాగేందుకు నిరాకరించాడు. గతంలో అతను పంజాబ్ కింగ్స్‌కు కూడా సారథ్యం వహించాడు. అయితే కెప్టెన్సీ బాధ్యతల కారణంగా తన బ్యాటింగ్ ప్రదర్శన దెబ్బతింటుందని రాహుల్ భావిస్తున్నాడట. ఇప్పటికే టీమిండియా టీ20 జట్టులో రాహుల్‌కు చోటు లేదు.

కెప్టెన్సీకి దూరం..

ఈ క్రమంలోనే ఐపీఎల్ 2025లో సత్తా చాటి భారత జట్టుకు రీఎంట్రీ ఇవ్వాలనే ఆలోచన రాహుల్ ఉన్నట్లు జాతీయ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్‌కు రాహుల్ ప్రత్యేక విజ్ఞప్తి చేశాడంట. తనకు కెప్టెన్సీ బాధ్యతలు ఇవ్వదని కోరాడట. కేవలం ఆటగాడిగా మాత్రమే కొనసాగుతానని స్పష్టం చేశాడట. కెప్టెన్సీ ఆఫర్‌ను రాహుల్ తిరస్కరించడంతో అక్షర్ పటేల్‌ను తమ సారథిగా ప్రకటించేందుకు ఢిల్లీ క్యాపిటల్స్ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

గత సీజన్ వరకు ఢిల్లీని రిషభ్ పంత్ నడిపించాడు. ఆ టీమ్ మేనేజ్‌మెంట్‌తో వచ్చిన విభేదాలతో అతను ఆ జట్టును వీడాడు. పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ రూ. 27 కోట్ల ఆల్‌టైమ్ రికార్డ్‌కు కొనుగోలు చేసింది. అతన్నే తమ జట్టు కెప్టెన్‌గా ప్రకటించింది. రిషభ్ పంత్ గైర్హాజరీలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను అక్షర్ పటేల్ నడిపించాడు. కానీ అతనికి సారథ్య బాధ్యతలు కొత్తే. దేశవాళీ క్రికెట్‌లోనూ అతను ఎక్కువగా కెప్టెన్సీ చేయలేదు. కానీ అక్షర్ పటేల్ ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్నాడు.

ఢిల్లీ కెప్టెన్‌గా అక్షర్ పటేల్..

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో తన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతన్ని ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 16.5 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకుంది. 2019 నుంచి అక్షర్ ఢిల్లీ క్యాపిటల్స్‌కే ఆడుతున్నాడు. ఇప్పటి వరకు అతను 150 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి 1653 పరుగులు, 123 వికెట్ల తీసాడు. అక్షర్ పటేల్ స్ట్రైకరేట్ 130.88గా ఉండగా.. బౌలింగ్ ఎకానమీ 7.28గా ఉంది. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లోనూ అక్షర్ పటేల్ వైస్‌కెప్టెన్‌గా వ్యవహరించాడు.

ఆరంభ మ్యాచ్‌లకు రాహుల్ దూరం..

ఐపీఎల్ 2025 సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు కేఎల్ రాహుల్ దూరంకానున్నాడు. ప్రస్తుతం అతని సతీమణి అతియా శెట్టి గర్భవతి. త్వరలోనే బిడ్డకు జన్మనివ్వనుంది. ప్రసవ సమయంలో ఆమె పక్కన ఉండాలని రాహుల్ నిర్ణయించుకున్నాడట. దాంతోనే అతను ఐపీఎల్ 2025 సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. ఇప్పటికే ఈ విషయమై ఢిల్లీ మేనేజ్‌మెంట్ నుంచి అనుమతి తీసుకున్నాడట. ఢిల్లీ క్యాపిటల్స్ తమ తొలి మ్యాచ్‌ను మార్చి 24న ఆడనుంది. వైజాగ్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది.

ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్:

కేఎల్ రాహుల్, హ్యారీ బ్రూక్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, కరుణ్ నాయర్, ఫాఫ్ డుప్లెసిస్, డోనోవన్ ఫెరీరా, అక్షర్ పటేల్, సమీర్ రిజ్వీ, అశుతోష్ శర్మ, దర్శన్ నల్కండే, విప్రాజ్ నిగమ్, అజయ్ మండల్, మిచెల్ స్టార్క్, టీ నటరాజన్, కుల్‌దీప్ యాదవ్, మోహిత్ శర్మ, ముఖేష్ కుమార్, త్రిపురాన విజయ్, మాధవ్ తివారీ, మన్వంత్ కుమార్, దుష్మంత చమీరా ఉన్నారు.

150 ఏళ్ల టెస్టు క్రికెట్..

# స్పెషల్ మ్యాచ్‌ను ప్లాన్ చేసిన క్రికెట్ ఆస్ట్రేలియా



పురుషుల టెస్టు క్రికెట్ 2027తో 150 ఏళ్లను పూర్తి చేసుకోనుంది. 1877లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య తొలి టెస్టు జరిగింది. 150 ఏళ్ల టెస్టు క్రికెట్ను పురస్కరించుకుని క్రికెట్ ఆస్ట్రేలియా స్పెషల్ మ్యాచ్ను ప్లాన్ చేసింది. టెస్టు క్రికెట్ మొదలైన మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో పింక్ బాల్ టెస్టు నిర్వహించనుంది. ఇంగ్లాండ్‌తో ఆసిస్ డే అండ్ నైట్ మ్యాచ్ ఆడుతుందని క్రికెట్ ఆస్ట్రేలియా మంగళవారం ప్రకటించింది. ఈ మ్యాచ్ 2027లో మార్చి 11 నుంచి 15 వరకు జరగనుంది. ఎంసీజీలో జరగబోయే మొట్టమొదట పురుషుల పింక్ బాల్ టెస్టు ఇదే కానుంది. 'ఎంసీజీలో జరిగే 150వ వార్షికోత్సవ మ్యాచ్ గొప్ప క్రికెట్ ఈవెంట్లలో ఒక్కటిగా నిలువనుంది. ఆట వారసత్వం, ఆధునిక పరిణామాన్ని జరుపుకోవడానికి ఇది గొప్ప మార్గం.' అని క్రికెట్ ఆస్ట్రేలియా సీఈవో టాడ్ గ్రీన్‌బర్గ్ తెలిపారు. 1977లో ఎంసీజీలోనే జరిగిన 100వ వార్షికోత్సవ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై ఆస్ట్రేలియా 45 పరుగుల తేడాతో విజయం సాధించింది.

# రెజ్లర్లకు గుడ్ న్యూస్.. భారత రెజ్లింగ్ సమాఖ్యపై నిషేధం ఎత్తివేత



భారత రెజ్లర్లకు గుడ్ న్యూస్. భారత రెజ్లింగ్ సమాఖ్య(WFI)పై విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తూ క్రీడా మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సన్నిహితుడైన సంజయ్ సింగ్‌కు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బాధ్యత అప్పగించబడింది. కొత్త అధ్యక్షుడి కోసం జరిగిన ఎన్నికల్లో బ్రిజ్ భూషణ్ కు నమ్మిన బంటు అయిన సంజయ్ సింగ్ గెలిచాడు. గతంలో మహిళా రెజ్లర్లను వేధించాడని బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. మార్చి 25-30 వరకు జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరగనున్న ఆసియా ఛాంపియన్ షిప్‌కు ముందు ఈ కీలక నిర్ణయం వెలువడింది. ఈ టోర్నమెంట్‌లో భారత రెజ్లర్లు పాల్గొనకపోతే సెప్టెంబర్ 13 నుంచి 21 వరకు క్రొయేషియా రాజధాని జాగ్రెబ్ లో జరిగే ప్రపంచ ఛాంపియన్ షిప్ లలో పాల్గొనకుండా నిషేధించబడి ఉండేది.

**నిషేధం ఎత్తివేశారు.. ఇప్పుడు ఏం జరుగుతుంది?**

భారత రెజ్లింగ్ సమాఖ్యపై నిషేధం ఎత్తివేస్తూ క్రీడా మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దేశీయ టోర్నమెంట్ల నిర్వహణతో పాటు జాతీయ జట్ల ఎంపిక కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. భారతీయ అథ్లెట్ల ప్రయోజనాల దృష్ట్యా డిసెంబర్ 24, 2023 నాటి ఉత్తర్వు ద్వారా భారతీయ రెజ్లింగ్ సమాఖ్యపై విధించిన సస్పెన్షన్ ను క్రీడా మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. ఈ క్రమంలో భారత రెజ్లింగ్ సమాఖ్య నిధులను పొందుతుంది. అదే సమయంలో దాని సొంత నిర్ణయాలు కూడా తీసుకోవచ్చు. ఇప్పుడు భారత రెజ్లింగ్ సమాఖ్య జాతీయ టోర్నమెంట్ ను కూడా నిర్వహించగలదు.

డిసెంబర్ 2023లో ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో అండర్-15, అండర్-20 జాతీయ ఛాంపియన్‌షిప్‌లను నిర్వహిస్తామని ప్రకటించడం.. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు సంజయ్ సింగ్ ప్రకటించిన తర్వాత భారత రెజ్లింగ్ సమాఖ్య సస్పెండ్ చేయబడింది. అంటే పాత కార్యవర్గం నియంత్రణలోనే భారత రెజ్లింగ్ సమాఖ్య ఉండడం లాంటి కారణాలతో భారత రెజ్లింగ్ సమాఖ్యపై సస్పెన్షన్ విధించబడింది. వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్, బజరంగ్ పునియాతో సహా అనేక మంది రెజ్లర్ల నిరసనల మధ్య ఈ చర్య వచ్చింది. దీని తర్వాత భారత రెజ్లింగ్ సమాఖ్య రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడానికి ముగ్గురు సభ్యుల తాత్కాలిక కమిటీని భారత ఒలింపిక్ సంఘం ఏర్పాటు చేసింది. తర్వాత ఈ కమిటీ రద్దు చేయబడింది. వినేష్ ఫోగట్ ప్రస్తుతం గర్భవతి కాగా.. బజరంగ్ పునియా కూడా క్రీడకు దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం బజరంగ్ పునియా ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నాడు.

**క్రీడా మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు జారీ.**

భారత రెజ్లింగ్ సమాఖ్య సజావుగా పని చేయడానికి మంత్రిత్వ శాఖ తన ఉత్తర్వుల్లో సూచనలు ఇచ్చింది. సస్పెన్షన్ కాలం చేసిన సవరణలను భారత రెజ్లింగ్ సమాఖ్య ఉపసంహరించుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. ఈ నిర్ణయం భారత రెజ్లర్లకు ఉపశమనం కలిగించింది. వారు ఇప్పుడు అంతర్జాతీయ పోటీలలో పాల్గొనగలుగుతారు. అన్ని అంతర్జాతీయ ఈవెంట్లకు ఎంపిక స్వేచ్ఛగా, న్యాయంగా, పారదర్శకంగా జరిగేలా భారత రెజ్లింగ్ సమాఖ్య నిర్ధారించుకోవాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

# రచిన్ కాదు.. అసలైన ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ రోహిత్: అశ్విన్



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగా టైటిల్‌ను ముద్దాడింది. ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే 3 టైటిళ్లు గెలిచిన జట్టుగా చరిత్ర సృష్టించింది. తుది పోరులో కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'అవార్డు దక్కగా.. అత్యధిక పరుగులు చేసిన న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్రకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది.

అయితే ఈ రెండు అవార్డుల ఎంపికపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయాలని, ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డును వరుణ్ చక్రవర్తికి ఇవ్వాల్సిందని అభిప్రాయపడుతున్నారు. టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సైతం వరుణ్ చక్రవర్తికి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డ్ ఇవ్వాల్సిందన్నాడు.

'నా దృష్టిలో ఛాంపియన్స్ ట్రోఫీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ వరుణ్ చక్రవర్తే. అతను టోర్నీ మొత్తం ఆడకపోయినా..ఆడిన మ్యాచ్‌ల్లో తీవ్ర ప్రభావం చూపాడు. వరుణ్ లేకపోతే టీమిండియా పరిస్థితి మరోలా ఉండేది. అతనో ఎక్స్ ఫ్యాక్టర్. ఫైనల్లో గ్లెన్ ఫిలిప్స్ ఔట్ చేసిన విధానం అద్భుతం. నేను జడ్జీనైతే ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు వరుణ్ చక్రవర్తికి ఇచ్చేవాడిని. అందుకు అతను పూర్తి అర్హుడు.'అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా అభిప్రాయపడ్డాడు.

ఈ టోర్నీలో మూడు మ్యాచ్‌లు ఆడిన వరుణ్ చక్రవర్తి 9 వికెట్లు పడగొట్టాడు. ఫైనల్లో రెండు కీలక వికెట్లు తీసాడు. అయితే ఫైనల్ మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తిని ముందుగా బౌలింగ్ తీసుకురావాడాన్ని తప్పుబడుతూ అశ్విన్ ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్‌పై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో తన ట్వీట్‌కు అశ్విన్ వివరణ ఇచ్చుకున్నాడు. 'నేను పెట్టిన ట్వీట్ రోహిత్ కెప్టెన్సీ గురించి భావించడం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. అభిమానుల మూర్ఖత్వం ఇది. వరుణ్‌ను ముందుగానే బౌలింగ్ అటాక్‌లోకి తేవాలని న్యూజిలాండ్ ఆటతీరు మనపై ఎలా ఒత్తిడి తెచ్చిందో చెప్పడానికే ఆ ట్వీట్ చేశాను'అని వివరణ ఇచ్చాడు.

## నా కెరీర్‌లో
# బెస్ట్ మూవీ

హీరో నితిన్ నటించిన లేటెస్ట్ మూవీ 'రాబిన్‌హుడ్' ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుని గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈ సినిమాను మార్చి 28న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేశారు. దర్శకుడు వెంకీ కుడుముల డైరెక్షన్‌లో సినిమా వస్తుండటంతో ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ అయ్యింది. ఇక ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఎంటర్‌టైనింగ్‌గా ఉండటంతో చిత్ర యూనిట్ కూడా ఈ మూవీపై మంచి అంచనాలు పెట్టుకుంది. తాజాగా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో హీరో నితిన్ కూడా ఇదే విషయాన్ని రివీల్ చేశాడు. ఇప్పటికే సినిమాను చూశానని.. దర్శకుడు వెంకీ కుడుములతోపాటు తన కెరీర్‌లోనూ ఇది బెస్ట్ మూవీగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గానటిస్తుండగా రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.






# ఆ సీన్‌ను రీక్రియేట్ చేసిన జోడీ



ప్రేమకథ చిత్రాల్లో కొన్ని మాత్రమే క్లాసిక్ సినిమాలుగా నిలిచిపోతాయి. ఏళ్లు గడిచినా కొన్ని సినిమాలకు క్రేజ్ మాత్రం తగ్గదు. అలాంటి వాటిలో కల్ట్ లవ్ స్టోరీ చిత్రంగా '7/జి బృందావన కాలని' కూడా ఒకటి. 2004లో దర్శకుడు సెల్వరాఘవన్ తెరకెక్కించిన ఈ చిత్రం ప్యూర్ రొమాంటిక్ అండ్ యూత్‌ఫుల్ చిత్రంగా కల్ట్ ఫాలోయింగ్ క్రియేట్ చేసుకుంది. ఈ సినిమాలో రవి కృష్ణ, సోనియా అగర్వాల్ హీరో హీరోయిన్లుగా నటించారు. ఇక ఈ సినిమాకు యువన్ శంకర్ రాజా అందించిన సంగీతం ప్రత్యేక ఆకర్షణగా యూత్‌ను ఉర్రూతలూగించింది. ఇప్పటికీ ఈ చిత్రం టీవీలో వస్తే, మంచి టీఆర్పీ రేటింగ్ నమోదవుతుంది. ఇక ఈ సినిమాను గతంలో రీ-రిలీజ్ చేయగా, ప్రేక్షకులనుంచి మంచి రెస్పాన్స్ లభించింది. కాగా, ఈ సినిమాలోని కొన్ని ఐకానిక్ సీన్స్‌ను పలు టీవీ షోలలో రీక్రియేట్ చేస్తూ ఈ సినిమాను ఎవర్‌గ్రీన్ క్లాసిక్‌గా అభివర్ణిస్తుంటారు. అయితే, తాజాగా ఈ సినిమాలోని ఐకానిక్ బస్ స్టాప్ సీన్‌ను ఈ చిత్ర హీరో హీరోయిన్ ఓ టీవీ షోలో తాజాగా రీ క్రియేట్ చేశారు. హీరోయిన్ తన గురించి ఏమనుకుంటుందో వివరించే హీరో ఈ సీన్‌లో అద్భుతంగా నటిస్తాడు. ఇప్పుడు ఇదే సీన్‌ను మరోసారి ఈ జోడీ రీక్రియేట్ చేయడంతో అభిమానులు థ్రిల్ అవుతున్నారు. ఓ టీవీ షోలో జరిగే ఈవెంట్‌లో ఈ ఐకానిక్ సీన్ రీక్రియేట్ చేశారు. దీనికి సంబంధించిన ప్రోమో నెట్టింట వైరల్ అవుతోంది. ఇక ఈ ఎవర్‌గ్రీన్ చిత్రానికి సీక్వెల్‌ను చిత్ర యూనిట్ ఇటీవల అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే.

## భద్రకాళిగా
# విజయ్ ఆంటోనీ



విజయ్ ఆంటోని నటిస్తున్న ల్యాండ్ మార్క్ 25వ చిత్రాన్ని ఇప్పటికే శరవేగంగా పూర్తిచేసే పనిలో ఉన్నాడు. సినిమాకు సంబంధించిన పోస్టర్స్‌ను గతంలో రిలీజ్ చేశాడు. ఈ చిత్రాన్ని తెలుగులో 'పరాశక్తి' టైటిల్‌తో రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించాడు.కానీ, అదే టైటిల్‌తో శివకార్తికేయన్ నెక్ట్స్ మూవీ వస్తుండ టంతో, ఇప్పుడు విజయ్ ఆంటోని తన సినిమాకు 'భద్రకాళి' టైటిల్‌ను ఫిక్స్ చేశాడట. ఇక ఈ సినిమా నుంచి తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ కూడా ఇచ్చాడు. చిత్రానికి సంబంధించిన టీజర్‌ను 12న సాయంత్రం 5.01 గంటలకు రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించాడు.ఈ సినిమా ను దర్శకుడు అరుణ్ ప్రభు డైరెక్ట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాను తమిళ్‌తోపాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళంలో గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.



## నందినితో
# మళ్లీ సామ్

స్టార్ బ్యూటీ సమంత ప్రస్తుతం సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తోంది. సౌత్‌తోపాటు నార్త్‌లోనూ బిజీగా ఉంది సమంత. అయితే, ఇప్పుడు టాలీవుడ్‌లో మరోసారి సమంత ఓ సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నట్టు సినీవర్గాల్లో టాక్ వినిపిస్తోంది.గతంలో జబర్దస్త్, ఓ బేబీవంటి చిత్రాలను డైరెక్ట్ చేసిన లేడీ డైరెక్టర్ నందినిరెడ్డి దర్శకత్వంలో సమంత ఇప్పుడు మరో సినిమా చేయబోతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఆమె సమంతకు ఓ కథను వినిపించగా, దానికి సామ్ గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే, ఈసారి సమంత కోసం నందినిరెడ్డి ఎలాంటి కథను తీసుకొస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఇక తమ అభి మాన హీరోయిన్ చాలా రోజుల తర్వాత తెలుగు సినిమాలో నటించనుందని తెలిసి సమంత అభిమాను లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# 'రాక్'.. తారక్!

జూ.ఎన్టీఆర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. బాలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్ సీక్వెల్ 'వార్-2' షూటింగ్ చివరిదశలో ఉన్న ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో భారీ పాన్ ఇండియా చిత్రాన్నీ స్టార్ట్ చేశాడు. రెండు ప్రాజెక్టులతో ఫ్యాన్స్‌కు మాస్ ఫీస్ట్ ఇచ్చేందుకు ఎన్టీఆర్ సిద్ధమవుతున్నాడు. ప్రశాంత్ నీల్ ప్రాజెక్టును ఏడాది చివరికి ముగించాలన్నది తారక్ ప్లాన్‌లా కనిపిస్తోంది. ఈ రెండు ప్రాజెక్టుల తర్వాత ఎన్టీఆర్‌తో తమిళ దర్శకుడు నెల్సన్ ఓ సినిమా చేయనున్నట్లు సమాచారం. నిర్మాత నాగవంశీ సైతం కొన్ని సందర్భాల్లో ఈ విషయాన్ని రివీల్ చేశారు. అయితే, ప్రస్తుతం 'జైలర్-2' సినిమాను తెరకెక్కిస్తున్న నెల్సన్, ఆ ప్రాజెక్టు ముగిసిన తర్వాత ఎన్టీఆర్‌తో మాస్ మసాలా యాక్షన్ ఎంటర్‌టైనర్ తెరకెక్కిస్తాడని అంటున్నారు. పాన్ ఇండియా చిత్రంగా వచ్చే ఆ ప్రాజెక్టుకు 'రాక్' టైటిల్‌ను అనుకుంటున్నాడట. పాన్ ఇండియా మూవీగా రానున్న చిత్రాన్ని ఇలాంటి యూనివర్సల్ టైటిల్ పర్ఫెక్ట్‌గా సరిపోతుందని భావిస్తున్నాడు. ఆ ప్రాజెక్టును సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ ప్రొడ్యూస్ చేయనుంది. ఎన్టీఆర్ కోసం 'రాక్' టైటిల్‌ను ఫిక్స్ చేశారా అన్నది అఫీషియల్ అనౌన్స్‌మెంట్‌తోనే కన్ఫర్మ్ చేసుకోవాలి.



# 14న దిల్ రూబా

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన లేటెస్ట్ మూవీ 'దిల్ రూబా' మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు విశ్వ కరుణ్ డైరెక్ట్ చేసిన ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మూవీలో అందాల భామ రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే రిలీజ్ అయిన ఈ చిత్ర ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా తాజాగా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది.

ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని.. ముఖ్యంగా యూత్‌కు ఈ మూవీ బాగా కనెక్ట్ అవుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తుంది. ఈ సినిమాలో ప్రేమికులను చూపించే విధానం ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకు సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తుండగా రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.